పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 163 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) సోమవారం 14-9-2026 పేజీలు 12 వేల 5/-

### టెక్నాలజీపై గుత్తాధిపత్యం

# ప్రమాదకరం

**బ్రిక్స్ వార్షిక శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

**సాంకేతికతను, క్రిటికల్ మినరల్స్‌ను**

**ఆయుధాలుగా వాడటం ప్రపంచానికే ముప్పు**

**బ్రిక్స్ సదస్సు ముగింపు కార్యక్రమంలో మోదీ**

**క్రిటికల్ మినరల్స్ సరఫరాపై చైనా నియంత్రణ**

**ఆ దేశాధ్యక్షుడి సమక్షంలోనే ప్రధాని వ్యాఖ్యలు**

**గ్లోబల్ సౌత్‌కు బ్రిక్స్ కూటమే బలమని వెల్లడి**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: మీడియా టుడే**
ఆధునిక సాంకేతికతలను, వాటికి అవసరమైన క్రిటికల్ మినరల్స్‌ను ఏదో ఒక్కదేశం లేదా కొన్ని దేశాలు నియంత్రణ లో పెట్టుకోవటం ప్రపంచానికి మంచిది కాదని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఇతర దేశాలపై ఆధిపత్యం సాధించేందుకు వీటిని ఆయుధాలుగా ఉపయోగించుకోవటం చాలా ప్రమాదక రమని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిటికల్ మినరల్స్‌ను చైనా నియంత్రిస్తున్న సంగతి తెలిసిందే. ఈ



నేపథ్యంలో ఆ దేశాధ్యక్షుడు షీజిన్‌పింగ్ సమక్షంలోనే మోదీ ఈ వ్యాఖ్యలు చేయటం విశేషం.

# కాంగ్రెస్‌ను వీడేది లేదు

**మంత్రి పదవి పోయినందుకు బాధ లేదు**

**అకారణంగా తొలగించారన్న బాధ మాత్రమే ఉంది**

**వచ్చే ఎన్నికల్లోనూ వరంగల్ తూర్పు నుంచే గెలుస్తా**

**కొండా మురళికి త్వరలోనే రాష్ట్రస్థాయి చైర్మన్ పదవి**

**అధిష్ఠానం నుంచి సంకేతాలు వస్తున్నాయి: కొండా సురేఖ**

**అధిష్ఠానం సురేఖకు పదవి ఇస్తానంటోంది: కొండా మురళి**

**వరంగల్‌లో కార్యకర్తలతో కొండా దంపతుల సమావేశం**



**వరంగల్ సిటీ, సెప్టెంబరు 13 మీడియా టుడే**
తాము పార్టీ మారతామంటూ మీడియాలో వస్తున్న కథనాల్లో వాస్తవం లేదని మాజీ మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేశారు. కొన్ని అనుకోని పరిస్థితుల్లో మంత్రి పదవి పోయిందని, అయినా బాధ లేదని తెలిపారు. అకారణంగా తొలగించారన్న బాధ మాత్రమే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వరంగల్ తూర్పు నుంచే పోటీ చేసి గెలుస్తానని, మళ్లీ మంత్రినవుతానని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో 24 మంది కార్పొరేటర్లను గెలిపించుకుంటామని చెప్పారు. ఆదివారం వరంగల్‌లోని ఓ హోటల్‌లో పరకాల, వరంగల్ తూర్పు నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కొండా సురేఖ, కొండా మురళీధర్‌రావు సమావేశమయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో, "కొండా దంపతులతోనే మా పయనం, మీ వెంటే మేముంటాం' అని మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్పష్టం చేశారు.

## నా స్థలం ఆక్రమించారు..

**న్యాయం చేయండి**

**ప్రధాని మోదీకి చిన్ననాటి స్కూల్‌మేట్ వినతి**



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: మీడియా టుడే**
ముంబైలోని తూర్పు భయందర్ ప్రాంతంలో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూ వివాదంలో జోక్యం చేసుకోవాలని ప్రధాని మోదీని ఆయన చిన్ననాటి స్కూల్‌మేట్ అస్గర్ అలీ వోహ్రా(81) కోరారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. గుజరాత్‌లోని వద్నగర్‌లో ఉన్న బీఎన్ స్కూల్‌లో వోహ్రా, మోదీ ఒకే సమయంలో విద్యను అభ్యసిం చారు. ఈ నెల 8న ఆయన ప్రధానితో భేటీ అయి తన సమస్యను విన్నవిం చుకున్నారు. 1989లో ఈస్ట్ భయందర్‌లోని నవఘర్‌లో తాను 2,810 చదరపు గజాల భూమిని కొనుగోలు చేసినట్లు వోహ్రా తెలిపారు. ఆ స్థలానికి నకిలీ దస్తావేజులు సృష్టించిన స్వయం బిల్డర్, సెవెన్ ఎలెవన్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థలు 2011లో దాన్ని చెరి సగం చొప్పున ఆక్రమించు కున్నాయని ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యే నరేంద్ర మోహతాకు సెవెన్ ఎలెవన్ కన్‌స్ట్రక్షన్స్‌కు మధ్య సంబంధం ఉందని వోహ్రా పేర్కొ న్నారు. ఈ వివాదంపై 2015లో పోలీసులు కేసు నమోదు చేశారని, అయినప్పటికీ న్యా యం కోసం ఏళ్ల తరబడి రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, పోలీసుల చుట్టూ తిరుగుతునే ఉన్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# ఐక్యంగా ఉంటేనే

# మీకు కోటా..వాటా..

**ఆత్మాభిమానానికి ప్రతీక ఆర్యవైశ్యులు**

**సీఎంలలంతా గల్లాపెట్టె రోశయ్యకే**

**ఇచ్చారు.. గాంధీజీ మీ వాడే: రేవంత్**

**ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య**

**భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**సీఎం మాటల్లోనే కఠినత్వం..**

**చేతల్లోనూ ఉంటే ఎంతో మంది జైలుకెళ్లేవారు: టీజీ వెంకటేశ్**



**హైదరాబాద్ సిటీ/ఉప్పల్, సెప్టెంబరు 13 మీడియా టుడే**
ఆర్యవైశ్యులంతా సమైక్యంగా ఉండాలని, పోటీ ప్రపంచంలో సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధం కావాలని సీఎం రేవంత్ అన్నారు. సమయస్ఫూర్తితో రాజకీయాల్లో కోటా, వాటా దక్కించుకోవాలని సూచించారు. అందరూ ఒక్కతాటిపై నడిస్తే వారిని గౌరవించనివారు ఉండరని పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, 'ఆర్యవైశ్యుల్లో చాలా మంది పేదలు ఉంటారు. కానీ, వారు తమ పేదరికాన్ని కడుపులో దాచుకొని.. సమాజంలో గౌరవం, ఆత్మాభిమానంతో బతుకుతారు. సౌమ్యంగా ఉంటారు' అని అన్నారు. బ్యాంకులు, ఇతర సంస్థలు ఏదైనా ఆస్తిని తనఖా పెట్టనిదే రుణం ఇవ్వవని, కానీ.. ఊరిలో ఉన్న ఏ పేదవాడు వచ్చినా తినడానికి అవసరమైన వస్తువులను ఆర్యవైశ్యులు ఉదారంగా ఇస్తారని తెలిపారు. ఏ గ్రామమైనా, బస్తీ అయినా ప్రశాంతంగా ఉంద న్నా, పేదవాడి ఆకలి తీరుతుందన్నా.. ఎలాంటి తనఖా లేకుం డా ఆర్యవైశ్యులు అప్పులు ఇవ్వడం వల్లేనన్నారు. "పేదవాడి ఆకలి తీర్చడాన్ని మీరు బాధ్యతగా భావిస్తారు. పేదలతో మీకు ప్రత్యేక అనుబంధం ఉంటుంది. ఊరిలో అందరూ మీ వద్దకు వచ్చి సాధక బాధకాలు చెబుతారు. మీ సలహా కూడా అడుగుతారు. వ్యాపారంలో ఎన్ని ఒడిదొడు కులు, ఆటుపోట్లు ఎదురైనా ఎలా అధిగమించాలో ఆర్యవైశ్యులకు తెలుసు. నేనెప్పుడూ మీ శ్రేయోభిలాషినే" అని రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆర్యవైశ్యులకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చిందని, మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు గల్లాపెట్టె పెత్తనం వారికే ఇచ్చారని చెప్పారు. తమ సొమ్ము కంటే జాగ్రత్త గా, పొదుపుగా వ్యవహరించడం తోపాటు.. ఆర్థిక వ్యవస్థను అదుపులో పెట్టి అద్భుతంగా పదవులు నిర్వర్తించారని తెలిపారు.
2014 జూన్ 2న రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఆవిర్భవించిందంటే.. 16 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రోశయ్య ఆర్థిక మంత్రిగా ఉండడమూ ఒక కారణమని సీఎం రేవంత్ అన్నారు. సీఎంలు మారినా.. ఆర్థిక మంత్రిగా రోశయ్యను కొనసాగించడం చూస్తేనే ఆర్థిక వ్యవహారాల్లో ఆర్యవైశ్యులు ఎంత నిక్కచ్చిగా ఉంటారో తెలుస్తోందన్నారు. రోశయ్యను మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా చేసి కాంగ్రెస్ పార్టీ గౌరవించిందని తెలిపారు. "2007లో నేను మొదటిసారి శాసనమండలికి వెళ్లినప్పుడు కొన్ని విషయాలపై దూకుడుగా మాట్లాడితే.. సభ ముగిసిన అనంతరం రోశయ్య పిలిపించుకొని ఆవేశం తగ్గించుకొని.. అనుభవం తోడు చేసుకొని మాట్లాడితే రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. దీర్ఘకాలిక రాజకీయాలు ఎలా చేయాలో అలవరుచుకుంటే.. తిరుగులేని నాయకుడిగా ఎదుగుతావు అని నన్ను మొదట గుర్తించింది రోశయ్యే' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

## 77 వేల కోట్లు మూలుగుతున్నాయ్!

**కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయండి**

**రాష్ట్రాలకు కేంద్రమంత్రి మన్సుఖ్ పిలుపు**




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13: మీడియా టుడే**
భవన, ఇతర నిర్మాణ రంగాల్లోని కార్మికుల (బీవోసీడబ్ల్యు) సెస్ కార్పస్‌లో రూ.77 వేల కోట్ల మేరకు నిధులు మూలుగుతున్నాయని వాటిని ఖర్చు చేయాలని రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఈ నిధులను కార్మికులకు పింఛను, వారి కుటుం బాల దీర్ఘకాలిక సంక్షేమం సహా.. సామాజిక భద్రతకు ఊతమిచ్చే ఇతర కార్యక్రమాలకు వినియోగించుకోవాలని కోరింది. ఈ మేరకు ముంబైలో జరిగిన బీవోసీడబ్ల్యు జాతీయ సదస్సులో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ విజ్ఞప్తి చేశారు. నిర్మాణ రంగ కార్మికులకు పింఛన్లతోపాటు గుర్తించిన ఇతర సంక్షేమ కార్యక్రమాలకు కూడా ఈ నిధులను వినియోగించుకోవాలని కోరారు. "నిధుల వినియోగంలో లోపాలను గుర్తించి సరిచేయాలి. కార్మికుల దీర్ఘకాలిక ఆర్థిక భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి." అని మాండవీయ అన్నారు. నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాలలో కార్మికుల భద్రతకు కూడా ఈ నిధులు వినియోగించుకో వాలన్నారు. కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే సైతం ఇదే పిలుపునిచ్చారు. "వయో వృద్ధులైన కార్మికులకు పింఛన్లు, వారి పిల్లల చదువులకు, ఆరోగ్య సంరక్షణకు, పని ప్రదేశాల్లో కార్మికుల భద్రతకు, మహిళా కార్మికుల శానిటేషన్ సౌకర్యాలు, ఇళ్లు కట్టుకునేందుకు కూడా ఈ నిధులు వినియోగించవచ్చు." అని ఆమె తెలిపారు.

### ఎన్‌డీఏ పాలిత 21 రాష్ట్రాల్లో

# ఉమ్మడి పౌర స్మృతి

**వచ్చే ఎన్నికలకు ముందే అమల్లోకి**

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెల్లడి**



**ముంబయి, సెప్టెంబరు 13: మీడియా టుడే**
బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వాలు ఉన్న 21 రాష్ట్రాల్లో ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫాం సివిల్ కోడ్-యూసీసీ)ను అమల్లోకి తీసుకొస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలు జరిగే 2029కి ముందే దీన్ని అమలు చేస్తామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం, 25 ఏళ్ల కాలంలో బీజేపీ సాధిం చిన విజయాలను ఆదివారం ఆయన ఇక్కడ విలేకరుల సమావేశంలో వివరించారు. ముమ్మారు తలాక్‌ను నిషేధించి ముస్లిం మహిళలకు సమాన హక్కులు కలిగించామని, కొన్ని రాష్ట్రాల్లో యూసీసీ అమలు చేస్తున్నామని చెప్పారు. అన్ని ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాల్లోనూ దీన్ని అమలు చేస్తామని చెప్పారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎ?స) ద్వారా దేశంలో క్రిమినల్ న్యాయ వ్యవస్థ బలోపేతమయిందని తెలిపారు. చాలా రాష్ట్రాల్లో ఏడాది కాలంలో పరిష్కరించిన కేసుల సంఖ్య 30 శాతం మేర పెరిగిందని చెప్పారు. మూడేళ్ల కాల వ్యవధిలో న్యాయం లభించే పరిస్థితి ఉందని తెలిపారు. దేశ భద్రతపై అమిత్ షా మాట్లాడుతూ బొట్టు రక్తం కారకుండా, ఒక్క తూటా కూడా పేలకుండా కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కలిగించిన 370, 35ఏ అధికరణాలు రద్ద య్యాయని చెప్పారు. కశ్మీర్ ఇప్పుడు దేశంలో సంపూర్ణంగా భాగమయిందని అన్నారు. 50 దశాబ్దాల చరిత్ర ఉన్న నక్సలిజం అంతమ యిందని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి 14 శాంతి ఒప్పందాలు కుదిరా యని చెప్పారు. ఈశాన్య రాష్ట్రాల్లో 9,000 మంది లొంగిపోయారని, ఆ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తోందని వివరించా రు. మణిపూర్‌లో నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటి జన్స్ (ఎన్ఆర్‌సీ) అమలుకు 1951వ సంవత్స రాన్ని ప్రాతిపదికగా తీసుకుంటారా అని ప్రశ్నించగా దీనిపై పార్టీలతో చర్చిస్తున్నా మని తెలిపారు. ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయి క్‌ల ద్వారా ఉగ్రవాదాన్ని సహించేది లేదన్న గట్టి సందేశాన్ని పంపించామని హోం మంత్రి అమిత్ షా అన్నారు. బంగ్లాదేశ్ చొరబాటు దార్లపై అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ వారిని పట్టుకున్న విధానాన్ని బహిర్గతపరచ మంటారా అని ఎదురు ప్రశ్న వేశారు. ఆ వివరాలు తెలిస్తే వారు జాగ్రత్త పడుతారు కదా అని చమత్కరించారు. ప్రతి ఒక్క చొరబాటు దురుడ్ని కూడా గుర్తించి తిప్పి పంపిస్తామని స్పష్టం చేశారు. మాదక ద్రవ్యాల నివారణకు నిషా ముక్త్ భారత్ కార్యక్రమం కింద అన్ని రాష్ట్రాల్లో ప్రచారం చేస్తామని తెలిపారు.

# చరిత్రను తొక్కిపెడుతున్నారు

**తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహణలో రాజకీయాలు**

**ప్రస్తుత ప్రభుత్వానిదీ అదే తీరు**

**పాఠ్యపుస్తకాల్లో విమోచన చరిత్రను చేర్చాలి**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు**

**ఆపరేషన్ పోలో అమరవీరులకు ఘన నివాళి**



**కవాడిగూడ, సెప్టెంబరు 13 మీడియా టుడే**
తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సెప్టెంబర్ 17వ తేదీ అసలు చరిత్రను.. పాలకులు ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం తొక్కిపెడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. మజ్లిస్ పార్టీకి భయపడి వెనకడుగు వేయగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తీరు ప్రవరిస్తోందన్నారు. గాంధీ భవన్‌లో కేవలం పార్టీ కార్యక్రమంగా జరుపుకుంటూ.. 'ప్రజాపాలన' పేరిట అసలు చరిత్రను మరుగున పరుస్తోందని విమర్శించారు. ఆపరేషన్ పోలో ప్రారంభదినం (భారత్‌లో హైదరాబాద్ సంస్థానం విలీనానికి 1948 సెప్టెంబర్ 13న చేపట్టిన ఆపరేషన్) సందర్భంగా.. తెలంగాణ రాష్ట్ర విమోచన ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ట్యాంక్ బండ్‌పై చారిత్రక యుద్ధ ట్యాంక్ వద్ద అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ.. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన వీరోచిత పోరాటం ఫలితంగానే హైదరాబాద్ సంస్థానానికి విముక్తి లభించదన్నారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ దృఢ నిర్ణయం, కేఎం మున్షీ చొరవ, భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ పోలో' లేకపోతే నేడు హైదరాబాద్ పరిస్థితి ఎలా ఉండేదో ఊహించడానికే భయం వేస్తోందన్నారు. పాఠ్యపుస్తకాల్లో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన పోరాట చరిత్రను సమగ్రంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ వీర బైరాన్‌పల్లి, అప్పంపల్లి వంటి ప్రాంతాలలో నేలకొరిగిన వీరుల త్యాగాలు తెలంగాణ విమోచన చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయ న్నారు. విమోచన చరిత్రను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ విమోచనం కోసం పోరాడిన సైనికుల త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, కెప్టెన్ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి, భరత్‌గౌడ్, విమోచన కమిటి సభ్యులు కిరణ్, సంజయ్, రవీందర్‌రావు, డాక్టర్ వెంకట్‌రెడ్డి, శ్రీధర్, సలంద్రి శ్రీనివ్ష?సయాదవ్, సురేష్ ముదిరాజ్, రమ్ష?షగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేను లేనప్పుడే నా భర్తను చంపు

**మరిదితో వివాహేతర సంబంధానికి**

**అడ్డొస్తున్నాడని అతడితో భర్తను చంపించిన భార్య**

**నాగర్‌కర్నూల్‌లో ఘటన.. నిందితుల రిమాండ్**

**నాగర్‌కర్నూల్ క్రైం, సెప్టెంబరు 13: మీడియా టుడే**
వరుసకు మరిది అయిన వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ మహిళ.. అందుకు అడ్డొస్తున్న తన భర్తను అతడితో కలిసి చంపించింది. భర్తను హత్య చేసేందుకు ముందుగానే పథకం వేసిన ఆమె.. తాను లేనప్పుడే తన భర్తను చంపాలని ప్రియుడికి సూచించింది. నాగర్‌కర్నూల్‌లో ఈ నెల 9న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివరాలను డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం విలేకరులకు వెల్లడించారు. నాగర్‌కర్నూల్ మండలంలోని గగ్గలపల్లికి చెందిన మహమ్మద్ కరీమ్(43) జిల్లా కేంద్రంలో హోటల్ నిర్వహిస్తున్నాడు.

## కవిత పార్టీలో చేరిన 'నాగోబా' పూజారి

**అక్టోబరులో కోస్గి, ఆ తర్వాత ఇంద్రవెల్లిలో భారీ సభలు : కవిత**




**హైదరాబాద్, సెప్టెంబరు 13 మీడియా టుడే**
ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్‌లోని నాగోబా దేవాలయ ప్రధాన పూజారి మేస్రం ఆనందరావు తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో పలువురు సర్పంచులు, ముఖ్య నాయకులతో కలిసి ఆయన పార్టీలో చేరగా.. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను నాగోబా భక్తురాలినని, ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్లిన ప్రతిసారి నాగోబా ఆలయాన్ని దర్శించుకొని పూజలు చేస్తానన్నారు. ఆలయ ప్రధాన పూజారి మేస్రం ఆనందరావు చేరికతో తమ బలం రెట్టింపయిందని చెప్పారు. ఈ నెల 20న కోస్గిలో బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. ఆ తర్వాత ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో పాంచ జన్య సంకల్ప సభ నిర్వహిస్తామని తెలిపారు.

# హబ్సిగూడ ‘యోధ’ అపార్ట్‌మెంట్‌పై ప్రశ్నల వర్షం!

- ఓసీ జారీ అయిందా? లేకుండానే ఫ్లాట్లలో నివాసం ఎలా?
- దాదాపు 20 ఫ్లాట్లు.. ఒకే విద్యుత్ మీటర్‌పై రూ.20--30 వేల బిల్లు ఎలా?
- నీటి కనెక్షన్‌కు ఏ పత్రాలు ఆధారం?.. లిఫ్ట్ విద్యుత్ సరఫరాపైనా సందేహాలు
- జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖ, ఫైర్ సేఫ్టీ రికార్డుల్లో అసలు వివరాలేమిటి?





**మేడ్చల్ బ్యూరో సురేష్ ఇడపాక, హబ్సిగూడ, సెప్టెంబర్ 13(మీడియా టుడే):**
హబ్సిగూడ జేఎస్ఎన్ కాలనీలోని ‘యోధ’ అపార్ట్‌మెంట్ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దాదాపు 20 ఫ్లాట్లు ఉన్న ఈ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) జారీ అయిందా? లేదా? అన్న అంశంపై స్పష్టత లేకుండానే కొన్ని ఫ్లాట్లలో కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు స్థానికుల నుంచి సమాచారం అందుతోంది. దీంతో భవన నిర్మాణ అనుమతులు, ఓసీ, నీటి, ఫైర్ సేఫ్టీ,విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన అంశాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఓసీ జారీ అయిందా**
భవన నిర్మాణానికి ఏ అనుమతులు మంజూరయ్యాయి? ఆమోదిత ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరిగిందా? ఓసీ కోసం దరఖాస్తు చేశారా? చేసి ఉంటే దాని ప్రస్తుత స్థితి ఏమిటి? ఓసీ జారీ కాకముందే భవనంలో నివాసం కొనసాగుతున్నట్లయితే అందుకు సంబంధించిన నిబంధనలు ఏమిటి? అన్న విషయాలపై జీహెచ్ఎంసీ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.భవనాన్ని అధికారులు ఎప్పుడైనా తనిఖీ చేశారా? నిర్మాణంలో ఏవైనా తేడాలు లేదా ఉల్లంఘనలు గుర్తించారా? నోటీసులు జారీ చేశారా? అన్న వివరాలను అధికారిక రికార్డుల ఆధారంగా వెల్లడించాల్సి ఉంది.

**నీటి కనెక్షన్ ఎలా వచ్చింది**
భవనంలో కుటుంబాలు నివాసం ఉంటున్న నేపథ్యంలో నీటి కనెక్షన్ అంశం కూడా ప్రశ్నార్థకంగా మారింది. దాదాపు 20 ఫ్లాట్లకు నీటి సరఫరా కోసం కనెక్షన్ ఎప్పుడు మంజూరైంది? ఏ కేటగిరీలో ఇచ్చారు? కనెక్షన్ మంజూరు సమయంలో భవన నిర్మాణ అనుమతులు, ఓసీ లేదా ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించారా? అన్న ప్రశ్నలకు వాటర్ వర్క్స్ అధికారులు సమాధానం ఇవ్వాల్సి ఉంది.నీటి కనెక్షన్‌కు సంబంధించిన దరఖాస్తు, మంజూరు పత్రాలు, కనెక్షన్ నంబర్, కేటగిరీ తదితర వివరాలను అధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**దాదాపు 20 ఫ్లాట్లు.. మీటర్ ఒక్కటేనా**
అపార్ట్‌మెంట్‌లో ప్రస్తుతం సుమారు ఐదు ఫ్లాట్లలో కుటుంబాలు నివసిస్తున్నట్లు సమాచారం. అయితే భవనానికి ఒకే విద్యుత్ మీటర్ ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఆ మీటర్‌కు నెలకు సుమారు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు విద్యుత్ బిల్లు వస్తున్నట్లు సమాచారం. అదే విద్యుత్ సరఫరా నుంచి లిఫ్ట్ కూడా పనిచేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు .ఇది వాస్తవమైతే.. దాదాపు 20 ఫ్లాట్లకు ఎన్ని విద్యుత్ కనెక్షన్లు మంజూరయ్యాయి? ప్రస్తుతం ఉన్న మీటర్ ఏ కేటగిరీకి చెందినది? ఒకే మీటర్ ద్వారా పలు ఫ్లాట్లకు విద్యుత్ సరఫరా జరుగుతోందా? లిఫ్ట్‌కు కూడా అదే కనెక్షన్ నుంచి విద్యుత్ వినియోగిస్తున్నారా? అన్న అంశాలపై విద్యుత్ అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.నెలకు రూ.20--30 వేల వరకు బిల్లు నమోదవుతున్నట్లయితే ఆ మీటర్ వినియోగ వివరాలు, కనెక్షన్ కేటగిరీ, మీటర్ సామర్థ్యం, గత బిల్లింగ్ చరిత్ర తదితర అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**లిఫ్ట్ భద్రతపై తనిఖీలు జరిగాయా**
అపార్ట్‌మెంట్‌లో లిఫ్ట్ వినియోగంలో ఉంటే దానికి సంబంధించిన అనుమతులు, నిర్వహణ, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లిఫ్ట్‌కు విద్యుత్ సరఫరా ఏ కనెక్షన్ నుంచి జరుగుతోంది? సంబంధిత భద్రతా తనిఖీలు, అనుమతులు ఉన్నాయా? అన్న అంశాలపైనా సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

**బిల్డర్ ఫైర్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకున్నారా**
ఫైర్ ఎక్స్‌టింగిషర్లు (ఖీఙతీవ జుఞఅఅస్త్రబఅంష్త్రవతీం): ప్రతి ఫ్లోర్‌లో, కారిడార్లలో సులభంగా అందుబాటులో ఉండేలా ఫైర్ ఎక్స్‌టింగిషర్లను ఏర్పాటు చేశారా??.

**సంబంధిత శాఖలు.. సమాధానాలు ఎక్కడ**
ఈ వ్యవహారంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. భవన నిర్మాణ అనుమతులు, ఆమోదిత ప్లాన్, ఓసీ విషయంలో జీహెచ్ఎంసీ.. నీటి కనెక్షన్ విషయంలో వాటర్ వర్క్స్.. విద్యుత్ మీటర్, కనెక్షన్ కేటగిరీ, బిల్లింగ్ విషయంలో విద్యుత్ శాఖ తమ రికార్డుల ఆధారంగా వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.ఫైర్ సేఫ్టీ అధికారులు చీూజ ఇచ్చారా భవన నిర్మాణం నుంచి నివాసం ప్రారంభమయ్యే వరకు ఆయా శాఖల అధికారులు ఎప్పుడు తనిఖీలు నిర్వహించారు? ఏ పత్రాలను పరిశీలించారు? ఎలాంటి అనుమతులు మంజూరు చేశారు? ఏవైనా అభ్యంతరాలు లేదా ఉల్లంఘనలు గుర్తించారా? అన్న ప్రశ్నలకు అధికారిక సమాధానాలు అవసరమవుతున్నాయి.

**ఫ్లాట్ కొనుగోలుదారులకు సమాచారం ఇచ్చారా**
జీవితకాల పొదుపుతో ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవనానికి సంబంధించిన నిర్మాణ అనుమతులు, ఓసీ పరిస్థితి, నీటి, విద్యుత్ కనెక్షన్ల వివరాలు ముందుగానే తెలియజేశారా? ఓసీ ప్రక్రియ పెండింగ్‌లో ఉంటే ఆ విషయం కొనుగోలుదారులకు వెల్లడించారా? స్వాధీనం ఇచ్చే సమయంలో అవసరమైన పత్రాలను పరిశీలిం చారా? అన్న అంశాలపై కూడా స్పష్టత అవసరం.భవనానికి సంబంధించిన అనుమతులు, సర్టిఫికెట్లు, కనెక్షన్ల వివరాలపై భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు వాస్తవాలను స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**అధికారిక రికార్డులు వెల్లడించాలి**
భవన నిర్మాణ అనుమతి, ఆమోదిత ప్లాన్, ఓసీ దరఖాస్తు మరియు ప్రస్తుత స్థితి, జారీ చేసిన నోటీసులు, నీటి కనెక్షన్ వివరాలు, విద్యుత్ మీటర్ల సంఖ్య, కనెక్షన్ కేటగిరీ,ఫైర్ సేఫ్టీ అధికారులు చీూజ ఇచ్చారా??బిల్లింగ్ వివరాలు తదితర అంశాలను సంబంధిత శాఖలు రికార్డుల ఆధారంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**స్పష్టత కావాల్సిన ప్రధాన అంశాలు.**
ఓసీ జారీ అయిందా?నీటి కనెక్షన్ ఏ పత్రాల ఆధారంగా మంజూరైంది?దాదాపు 20 ఫ్లాట్లకు ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి?ఒకే మీటర్‌పై నెలకు రూ.20--30 వేల బిల్లు ఎలా నమోదవుతోంది?అదే మీటర్ నుంచి లిఫ్ట్‌కు కూడా విద్యుత్ ౕరఫరా జరుగుతోందా? ఫైర్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి చీూజ ఇచ్చారా మూడు ౣఖల అధికారులు ఇప్పటివరకు ఏ తనిఖీలు నిర్వహించారు?ఫ్లాట్ కొనుగోలుదారులకు అన్ని అనుమతుల వివరాలు ముందుగానే తెలియజేశారా?ఈ అంశాలపై జీహెచ్ ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల అధికారులు అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత ఇవ్వడంతో పాటు వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

# వైద్య శిబిరంలో వైద్య సేవలను ప్రజలుసద్వినియోగంచేసుకోవాలి

## కె. వి. రామిరెడ్డి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 13 మీడియాటుడే ప్రతినిధి** ఆదివారం నేలకొండపల్లి సిపిఎం కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన45వ వైద్య శిబిరంలో 127మందికి షుగర్,బీపీ పేషెంట్లకు,60 మందికి కంటి వైద్య పరీక్షలు, 22మందికి దంత వైద్య సేవలు మొత్తం256 మందికి వైద్య సేవలు అందించిన ఎలమద్ది హాస్పిటల్ డాక్టర్ రాజేష్ ఎండి జనరల్ ,సాయి కేర్ దంత వైద్యశాలడాక్టర్ రాజశేఖర్ కి డాక్టర్ హస్నాద్ బాబా.శరత్ మాక్సి విజన్ వారుకంప్యూటర్ టెక్నాలజీ తోకంటివైద్యసేవలు అందించినారు .అందరికీ ఎన్జీఆర్ .ఫౌండేషన్. తరపునగుడవర్తి నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.,ఈ వైద్య శిబిరంలో గ్రామీణ వైద్యులు బండి పుష్పలత. బండారుపల్లి నాగేశ్వరరావు షేక్ తానేషా. బీపీ చెక్ అప్ సేవలు అందించారు. వసుంధర ఒకేషనల్. కాలేజీవిద్యార్థినులు,ల్యాబ్ టెక్నీషియన్ ఈగఅనిల్ కుమార్ కి,వైద్య సేవలు అందించిన వాలంటీర్ల బృందానికి ధన్యవాదాలు.ప్రతి నెల రెండవ ఆదివారం జరుగుతున్న వైద్య శిబిరంలో బిపి షుగర్ గ్యాస్ ట్రిక్ ప్రాబ్లం ఇతర జనరల్ వైద్య సేవలకు ప్రజలు వైద్య సహాయం పొందవచ్చునని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ప్రసాద్, షేక్ జమాల్, కొంగర నారాయణరావు,షేక్ రహీమ్, షేక్ అబ్దుల్లా,పి మల్లేశ్వరరావు, డిసైదారావు, ఎంనరసింహారావుఏ.కోదండరామారావు, కొత్తరాణి, కొత్త చంద్రశేఖర్,సామల మల్లికార్జున రావు,బొడ్డు మహేష్,తదితరులుపాల్గొన్నారు..

# తెలంగాణ సాయుధ పోరాట ఆశయ సాధనకు పునరంకితమవుదాం

**గన్నా చంద్రశేఖర్ -రంగాపురంలో పోటు ఎర్రమ్మ, రాఘవయ్యల స్థూపం వద్ద నివాళులు**

**రజాకార్లు, దొరలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర సిపిఐది-ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించిన పార్టీ శ్రేణులు**



**గరిడేపల్లి:సెప్టెంబరు 13: మీడియా టుడే:**
తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతోపాటు వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండలంలోని రంగాపురం గ్రామంలో సాయుధ పోరాట యోధులు పోటు ఎర్రమ్మ, పోటు రాఘవయ్యల స్థూపం వద్ద ఆయన ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ--- నిజాం రజాకార్లు, భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, దొరల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తుపాకులు చేతబట్టి పోరాడిన వీర చరిత్ర సిపిఐ పార్టీదని స్పష్టం చేశారు. వేలాది గ్రామాలను విముక్తి చేసి, ప్రజలను వెట్టిచాకిరీ నుండి కాపాడి, లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టడంలో వేలాది మంది వీరులు ప్రాణాలర్పి ంచారని గుర్తుచేశారు. అమరుల వారసులుగా నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే వారికిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమానికి ముందు మండల వ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ?కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లవుల రాములు, పోటు సక్కుబయమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి త్రిపురం సుధాకర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బిల్లా కనకయ్య పాల్గొనగా... మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, రంగాపురం సర్పంచ్ కట్ట కళ్యాణి, కుంభం వెంకటి, పగడాల శ్రీనివాస్, బాలశౌరి, నవీన్ చారి, చెవ్వ ఎంకన్న, సాగి వెంకటేశ్వరరావు, జానపతి సైదులు, ప్రధాని సైదులు, ఈశ్వర చారి, పంగ గోవిందు, సైదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు24గంటలనాణ్యమైనవిద్యుత్తు కోసం నిబంధనలులేనిమందుకట్టల కోసంపోరాడాలి

**గుడవర్తి నాగేశ్వరరావు**



వ్యవసాయకూలీలకుఉపాధి పని కూలీలకు12 వేల ఆర్థిక సహాయం వెంటనే అందించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావుడిమాండ్ చేశారు. ఆదివారం నేలకొండపల్లి సిపిఎం కార్యాలయంలో దండ సైదారావు అధ్యక్షతన జరిగిన అమరజీవులు సీతారాం ఏచూరి,సారంపల్లి మల్లారెడ్డి గార్ల సంస్మరణ సభలో రైతు సంఘం నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు.సిపిఎం మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి మాట్లాడుతూ ఎలినినో ప్రభావం వలన వర్షాలు లేని కారణంగా రైతులు పంటలు పండించుకోవడానికి రోజుకి 24 గంటల నాణ్యమైన విద్యుత్తు ఇవ్వాలని డిమాండ్ చేశారు అక్కడక్కడ వేసిన పంట పొలాలకు ఎరువులు కొందామంటే ఆన్లైన్లో నమోదు చేసుకోవాల్సి వస్తున్నదని అందరికీ పాసుబుక్కుల ఆధారంగా మందు కట్టలు విక్రయించాలని డిమాండ్ చేశారు.ఒకపక్కవ్యవసాయంలో పనులు దొరకక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అదే సందర్భంలో ఉపాధి హామీ పనిని కల్పించకపోవడం వలన కూలీలు ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారని దీనివలన ప్రభుత్వం ఇస్తానన్నా వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం పొందలేక పోతున్నారని వెంటనే కూలీలకు ఉపాధి హామీ పని కల్పించి ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 12 వేల ఆర్థిక ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కె.రాణి, పుష్పలత, చెరువు నరసింహారావు, బి నాగేశ్వరరావు, పూర్ణచంద్రప్రసాద్, జమాల్, మైకు బాబు,రహీమ్, రంజిత్ కుమార్,తానీషా, పెదపాక మల్లేశ్వరరావు సామల మల్లికార్జున్, తిరపమ్మ, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, తదితరులు పాల్గొన్నారు

# గరిడేపల్లిలో ఘనంగా సీతారాం ఏచూరి వర్ధంతి

**సభవిద్యార్థి దశ నుంచే ప్రజా పోరాటాలు చేసిన**

**మహోన్నత నాయకుడు సీపీఐ(ఎం) నాయకులు**



**గరిడేపల్లి: సెప్టెంబర్ 13: మీడియా టుడే:**
గరిడేపల్లి లోని ఎంఎస్ భవన్‌లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) ఆల్ ఇండియా మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి 2వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. యానాల సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.?ఈ సందర్భంగా సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య.. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్.కే. యాకూబ్ మాట్లాడుతూ.. ఏచూరి విద్యార్థి దశ నుంచే ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని, తన పోరాట పటిమతో ఆల్ ఇండియా స్థాయికి ఎదిగిన మహోన్నతమైన వ్యక్తని కొనియాడారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను లేవనెత్తుతూ, వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. జీవితాంతం ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేసిన నిజాయితీపరుడని ఆయన సేవలను స్మరించుకున్నారు.?ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, యానాల సోమయ్య, మీసాల మట్టయ్య, రాయిరాల శ్రీనివాస్, మండవ సైదులు, బి. శ్రీనివాస్, ఆకుల అరవింద్, జిలకర పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ చేసిన సర్పంచ్ సుమతి మైపాల్ రెడ్డి



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 13):**
అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం మానాజీపేట్ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రంగనేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సుమతి మైపాల్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు స్ప్రింక్లర్ పైపులను అందజేశారు. ఈ సందర్భంగా.మండల పార్టీ అధ్యక్షులు నారాయణ గౌడ్ మాట్లాడుతూ.నేటి రోజుల్లో నీటి నిర్వహణ అనేది రైతులకు చాలా కీలకం తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సమర్థవంతంగా సాగు చేయవచ్చు,నీరు వృథా కాకుండా మొక్కలకు నేరుగాఅందుతుంది అని.విద్యుత్ మరియు శ్రమ ఆదా అవుతాయి, పంట దిగుబడి కూడా పెరుగుతుందనీఈ రోజు అందజేసిన స్ప్రింక్లర్ పైపులను రైతులందరూ సద్వినియోగం చేసుకుని, మంచి దిగుబడులు సాధించాలని కోరుకుంటున్నాని మన ఊరి రైతాంగం ఎప్పుడూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాననీ అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ స్వామి, లింగస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాడుభూస్వాములపెత్తనం నేడు కార్పొరేట్ల ఆధిపత్యం

## కర్నాటికృష్ణయ్యపోరాటస్ఫూర్తితోప్రజాపోరాటాలకుసిద్ధంకావాలి



**నేలకొండపల్లి సెప్టెంబర్ 13**
**మీడియా టు డే ప్రతినిధి**

నాడునైజాంపాలనలోభూస్వాములు, జమిందార్లు, దేశ్‌ముఖ్‌ల పెత్తనం కొనసాగితే .నేడు కార్పొరేట్ సంస్థలు భూములు,సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలపై ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తు న్నాయని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు అన్నారు. దోపిడీ రూపాలు మారినా దోపిడీ స్వభావం మాత్రంకొన సాగుతోందని, కర్నాటి కృష్ణయ్య పోరాట స్ఫూర్తితో నేటి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటవారోత్సవాల సందర్భంగా ఆదివారం, నేలకొండపల్లిలోని కర్నాటి కృష్ణయ్య స్తూపం వద్ద ఆయనచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ.భూమి కోసం.. భుక్తి కోసం.వెట్టిచాకిరీ విముక్తి కోసం వేలాది మంది రైతులు, కూలీలు, పేదలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో వీరోచితంగా పోరాడారని గుర్తుచేశారు.నైజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీ, వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా కర్నాటికృష్ణయ్య వంటియోధులుప్రజలను చైతన్యపరిచి ఉద్యమంలోకి తీసుకువచ్చారని తెలిపారు.నేలకొండపల్లి మండలానికి చెందిన కర్నాటి కృష్ణయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు, అనంతరం ఖమ్మంతొలి శాసనసభ్యుడిగా ప్రజల సమస్యలను శాసనసభలో బలంగావినిపించారని హేమంతరావు ఎర్కొన్నారు. పేదలు,రైతులు,కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఆయన ప్రజా సేవ, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు.నాడు భూస్వాములు రైతుల భూములు,శ్రమను దోచుకుంటే.నేడు కార్పొరేట్ శక్తులు వ్యవసాయ భూములు, సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను తమ ఆధీనంలోకి తీసుకునేందుకు ప్రయత్నిస్తు న్నాయని హేమంతరావు విమర్శించారు. ప్రజల సంపదను కొద్దిమంది చేతుల్లో కేంద్రీకరించే విధానాలనుప్రతిఘటించాల్సిన అవసరంఉందన్నారు .తెలంగాణ రైతాంగ సాయుధపోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాలని, కర్నాటి కృష్ణయ్య వంటి పోరాట యోధుల ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. రైతులు, కార్మికులు, కూలీలు,యువత, పేదల హక్కులపరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు.నాడు నైజాం నిరంకుశత్వంపై సాగినపోరాట స్ఫూర్తితో. నేడుకార్పొరేట్ ఆధిపత్యం, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలను బలోపేతం చేయడమే కర్నాటి కృష్ణయ్యకు నిజమైన నివాళి అని బాగం హేమంతరావు అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, యర్ర బాబు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్తియ శ్రీనివాసరావు, మండల కౌన్సిల్ సభ్యులు కాశబోయిన అయోధ్య, పాలపాటి అశోక్, చావ గణపతి, బాలిన కృష్ణంరాజు, ఎస్.కె. సలాం, కనకబండి రామయ్య, చిర్ర ప్రసాద్, తేజావత్ రూప్లా, పొలంపల్లి నారయణ, పాలకూర్తి తిరుపతిరావు, బాలేబోయిన వెంకటేశ్వర్లు, ఆలేటి ఉమామహేష్, రావెళ్ల కృష్ణ, మూడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టీబీ బాధితులకు పౌష్టికాహార కిట్ల పంపిణీ




**మీడియా టుడే న్యూస్**
**మానకొండూర్ సెప్టెంబర్ 13.**

కరీంనగర్ జిల్లా మానకొండూరు మండల కేంద్రంలోని క్షయ వ్యాధి (టీబీ)తో బాధపడుతున్న వారికి పౌష్టికాహారం అందించడం అభినందనీయమని అంకిత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ అన్నారు. ఇటీవల మానకొండూరు పీ.హెచ్.సీలో క్షయ వ్యాధి పీడితులుగా నమోదైన వారికి మాధవి సీడ్స్ అధినేతలు రేమిడి శ్రీనివాసరెడ్డి--సత్యవతి దంపతులు పౌష్టికాహార కిట్లను అందించారు. మానకొండూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ అనురాధ రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి సోకిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీకి సంబంధించిన మందులు అందుబాటులో ఉన్నాయని, వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా మందులు వినియోగించుకోవాలని సూచించారు.టీబీ బాధితులు మందులతో పాటు బలవర్ధకమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. టీబీ బాధితులకు నిత్యావసర సరుకులతో కూడిన పౌష్టికాహార కిట్లను అందించిన రేమిడి శ్రీనివాసరెడ్డి--సత్యవతి దంపతులను డాక్టర్ అనురాధ అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, ప్యాక్స్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, గంగుల రామిరెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, తిరుమలరెడ్డి, బుర్ర శ్రీధర్ గౌడ్, మడుపు ప్రేమ్‌కుమార్, కోంద్ర సురేష్, రేవెల్లి రాజలింగం, కనకం అశోక్, గొల్లెన కొమురయ్య, ఎన్. బాపురావు, బాకారపు సమ్మయ్య, ఎడ్ల శ్రీధర్, బుర్ర శ్రీకాంత్, బక్కారెడ్డి,దూలం దేవేంద్ర, దూలం వీరస్వామి, ఎర్రోళ్ల కవిత, రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ యాక్టివిటీస్ ఫోరం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడిగా బొజ్జ మహేష్

**త్రిపురారం సెప్టెంబర్ 13**
**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో )**



త్రిపురారం: మండలంలోని బాబూసాయిపేటకు చెందిన బొజ్జ మహేష్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్టివిటీస్ ఫోరం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ప్రజాయుధం లాంటిదని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు సమాచార హక్కు చట్టంపై మరింత అవగాహన కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని మహేష్ తెలిపారు.

# 22వ రోస్టర్ ఎందుకు?ఎలాలి?

## హైకోర్టుఅడ్వకేట్.పల్లారాజశేఖర్



**నేలకొండపల్లి సెప్టెంబర్ 13**
**మీడియా టుడే ప్రతినిధి**

ఎస్సీ గ్రూప్-3కు 22వ రోస్టర్ పాయింట్ నుంచే అవకాశం ప్రారంభమైతే,చిన్న సంఖ్యలో ఉన్న పోస్టుల్లో వారికి అవకాశం ఎలా వస్తుంది? రిజర్వేషన్ శాతం కాగితంపై ఉండటం సరిపోదు.ఆ రిజర్వేషన్ వాస్తవంగా అందేలా రోస్టర్ ఉండాలి. ఇదేసామాజిక న్యాయం !రిజర్వేషన్ ఉందిఅవకాశంఎక్కడ?గ్రూప్-3కు5శాతం రిజర్వేషన్ ఉందని చెప్పడంమాత్రమే న్యాయంకాదు.100పోస్టులు వచ్చినప్పుడే ఆ5శాతం కనిపిస్తుంది.10,20పోస్టుల భర్తీలో గ్రూప్-3కు అవకాశం రాకపోతే ఆ రిజర్వేషన్ ఎవరి కోసం?10 పోస్టుల్లో గ్రూప్-3కు సున్నా!ఒక శాఖలో 10 పోస్టులు మాత్రమేఉంటే గ్రూప్-3కుఒక్కపోస్టుకూడా దక్కదు.కారణం వారి మొదటి రోస్టర్ పాయింట్ 22. ఇది గణితపరంగాసరైనదిగా కనిపించినా, సామాజికంగా న్యాయమా ?20పోస్టుల్లోనూ అదే పరిస్థితి!20 పోస్టులు వచ్చినా గ్రూప్-3కుఅవకాశం లేకపోవచ్చు. అంటే 5 శాతం రిజర్వేషన్ ఉన్న సమూహం 20 పోస్టుల నియామకంలో సున్నా పొందుతుంది. ఇదిరిజర్వేషన్ అమలేనా? లేక రిజర్వేషన్‌ను వాయిదా వేయడమా?శాతం కాదుఅవకాశాల సమయం ముఖ్యంరిజర్వేషన్ ఎంత శాతం అన్నదే కాదు; ఆ అవకాశంఎప్పుడువస్తుందన్నది కూడా ముఖ్యం. గ్రూప్-3కు మొదటి అవకాశం 22వ పాయింట్‌లో ఉంటే, చిన్న నియామకాల్లో వారి రిజర్వేషన్ వాస్తవ ప్రయోజనంగా మారదు.మాలల ప్రశ్నను వినాలి! మాలలు, గ్రూప్-3లోని ఇతర సమూహాలు అడుగుతున్న ప్రశ్న ఒక్కటేమాకు రిజర్వేషన్ శాతం కేటాయించారు. కానీ ఆ రిజర్వేషన్ అందేలా రోస్టర్ ఎందుకు లేదు? ఈ ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి.రాజ్యాంగం అవకాశాన్ని ఇచ్చిందిరాజ్యాంగం రిజర్వేషన్ ద్వారా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించాలనుకుంది. కానీ రోస్టర్ నిర్మాణమే చిన్న నియామకాల్లో ఆ అవకాశాన్ని దూరం చేస్తే, రాజ్యాంగ లక్ష్యం ఎలా నెరవేరుతుంది గ్రూప్-3కు ఆలస్యమైన న్యాయం22వ పాయింట్‌లో మొదలయ్యే అవకాశం అంటే గ్రూప్-3కు న్యాయం ఆలస్యంగా రావడం.సామాజిక న్యాయం అంటే అవకాశం ఎప్పుడో రావడం కాదు; అవసరమైన సమయంలో అందుబాటులో ఉండడం.100 పాయింట్ల రోస్టర్‌కు 100 పోస్టులే కావాలా?ఒక రోస్టర్ వ్యవస్థ నిజంగాసమానత్వాన్ని అందించాలంటే చిన్న నియామకాల్లో కూడా ప్రతి రిజర్వుడ్ సమూహానికి న్యాయమైన అవకాశం ఉండాలి. 100 పోస్టులు వచ్చినప్పుడే రిజర్వేషన్ కనిపిస్తే అది ఆచరణాత్మక న్యాయం కాదు.కాగితంపై 5 శాతం.నియామకంలో సున్నా!గ్రూప్-3కు 5 శాతం రిజర్వేషన్ అంటున్నారు. కానీ10లేదా20 పోస్టుల నియామకంలో ఒక్క పోస్టు కూడా రాకపోవచ్చు. కాగితంపై ఉన్న శాతం కంటే నియామకంలో కనిపించే అవకాశం ముఖ్యం.ఇది ఎవరి తప్పు? గ్రూప్-3 ప్రజలు అవకాశాలు అడుగుతున్నారు. వారు ఇతరుల అవకాశాలను లాక్కోవాలని అడగడం లేదు. తమకు రాజ్యాంగ బద్ధంగా కేటాయించిన వాటా చిన్న నియామకాల్లో కూడా అందాలని మాత్రమే కోరుతున్నారు. ఉపవర్గీకరణ సరే.రోస్టర్ న్యాయం ఎక్కడ?ఎస్సీ ఉపవర్గీకరణ లక్ష్యం అంతర్గత అసమాన తలను తగ్గించడం. కానీ ఉపవర్గీకరణ తర్వాత రోస్టర్‌లోనే కొత్త అసమానత ఏర్పడితే అసలు లక్ష్యం నెరవేరుతుందా ?సంఖ్యల వెనుక మనుషులు ఉన్నారు22, 41,62,77,91 ఇవి కేవలం రోస్టర్ నంబర్లు కావు. ప్రతి పాయింట్ వెనుక ఒక నిరుద్యోగ యువకుడి ఆశ, ఒక కుటుంబం భవిష్యత్తు, ఒక తరానికి చెందిన సామాజిక పురోగతి ఉంది.ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న తరానికి సమాధానం కావాలిఏళ్ల తరబడి చదువుకుని అర్హతలు సంపాది ంచిన యువతకు "మీ రిజర్వేషన్ ఉంది"అని చెప్పడం సరిపోదు. ఆ రిజర్వేషన్ ఉద్యోగ నియామకంలో ఎప్పుడు కనిపిస్తుంది? ఇదే అసలు ప్రశ్న.సమానత్వం అంటే అందరికీ ఒకే నియమం కాదుసామాజికంగా అసమాన పరిస్థితుల్లో ఉన్నవారికి ఒకే నియమం పెట్టడం మాత్రమే సమానత్వం కాదు. వెనుకబడిన వారికి వాస్తవంగా అవకాశం అందేలా వ్యవస్థను రూపొం దించడమే సార్థకమైన సమానత్వం. 22వ పాయింట్ ఒక హెచ్చరికగ్రూప్-3కు 22వ పాయింట్ ప్రారంభం కావడం చిన్న నియామకాలలో అవకా శాలు ఎలా మాయమవు తున్నాయో చూపించే ఉదాహరణ. రోస్టర్‌ను కేవలం గణితంగా కాకుండా సామాజిక న్యాయ కోణంలో చూడాల్సిన అవసరం ఉంది.మాల సమాజం అడుగుతున్న ప్రశ్న"మాకు రిజర్వేషన్ ఉంది" అని చెప్పే ప్రభుత్వం, "ఆ రిజర్వేషన్ ఎన్ని పోస్టుల నియామకంలో మాకు వాస్తవంగా దక్కింది?" అనే ప్రశ్నకు కూడా సమాధానం చెప్పాలి. శాతం కంటే ఫలితం ముఖ్యం.చిన్న శాఖలు... పెద్ద అన్యాయం10 పోస్టులు, 15 పోస్టులు, 20 పోస్టులు---ఇలాంటి చిన్న నియామకాలే ప్రభుత్వ వ్యవస్థలో అనేకం. ఇలాంటి చోట్ల గ్రూప్-3కు అవకాశం రాకపోతే వారి రిజర్వేషన్ పెద్ద సంఖ్యలో పోస్టులు వచ్చే వరకు ఎదురుచూడాల్సిందే. రోస్టర్ ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలిరోస్టర్ అనేది అధికారుల ఫైళ్లలో ఉండే గణితం కాదు. అది నిరుద్యోగ యువత భవిష్యత్తును నిర్ణయించే సామాజిక న్యాయ సాధనం. అందుకే రోస్టర్‌పై పూర్తి పారదర్శకత, ప్రజా చర్చ అవసరం.సామాజిక న్యాయానికి కొత్త ఆలోచన కావాలిరిజర్వేషన్ శాతాలను నిర్ణయించడం మాత్రమే కాదు; ఆ అవకాశాలు వాస్తవంగా ప్రతి ఉపవర్గానికి చేరేలా రోస్టర్‌ను రూపొందించాలి. ఇదే ఫార్మల్ ఈక్వాలిటీ నుంచి సబ్‌స్టాంటివ్ ఈక్వాలిటీ వైపు అడుగు.గ్రూప్-3ను మౌనం చేయవద్దుగ్రూప్-3 ప్రజలు న్యాయం కోరితే అది ఎవరికీ వ్యతిరేకమైన పోరాటం కాదు. అది తమ రాజ్యాంగ హక్కులు వాస్తవంగా అమలుకావాలని కోరుతున్న ప్రజాస్వామ్య స్వరం.ఒక ప్రశ్న---ప్రభుత్వం సమాధానం చెప్పాలి గ్రూప్-3కు 5 శాతం రిజర్వేషన్ ఉన్నప్పుడు, 10 లేదా 20 పోస్టుల నియామకంలో వారి వాటా ఎందుకు కనిపించదు? రోస్టర్ రూపకల్పనను ప్రభుత్వం మరోసారి సామాజిక న్యాయ దృష్టితో పరిశీలించాలి. రిజర్వేషన్‌ను వాయిదా వేయడం న్యాయం కాదుఒక వర్గానికి కేటాయించిన అవకాశాన్ని 22వ, 41వ, 62వ పాయింట్ల వరకు వాయిదా వేస్తూ పోతే చిన్న నియామకాలలో ఆ వర్గానికి అవకాశం దక్కదు. హక్కు ఉండి ప్రయోజనం లేకపోవడం కూడా ఒక రకమైన అన్యాయమే.అవకాశాల పంపిణీకి ఈక్విటీ కావాలిఅందరికీ ఒకే రోస్టర్ పద్ధతి పెట్టడం కంటే, చారిత్రకంగా ఎవరు ఎంత వెనుకబడ్డారు? ఎవరికెంత ప్రాతినిధ్యం వచ్చింది? ఎవరు ఇంకా అవకాశాలకు దూరంగా ఉన్నారు? అనే డేటాను పరిగణనలోకి తీసుకోవాలి.గ్రూప్-3 పోరాటంఎవరి మీద కాదుగ్రూప్-3కు న్యాయం కావాలని కోరడం గ్రూప్-1లేదా గ్రూప్-2కు వ్యతిరేకత కాదు. ఇది ఎస్సీ సమాజంలోని ప్రతి ఉపవర్గానికి సముచితమైన, వాస్తవమైన అవకాశాలు రావాలనేడిమాండ్.సంఖ్యలతో సమానత్వంరాదు 5శాతం అనిసంఖ్య రాసినంత మాత్రాన సామాజిక న్యాయం రాదు. ఆ 5 శాతం ఎన్నిని యామకాలలో, ఎప్పుడు, ఎలా అందిందో చూడాలి. ఫలితంలో సమానత్వం కనిపించినప్పుడే రిజర్వేషన్ సార్థకం.యువత ప్రశ్నకు సమాధానం కావాలి"చదువు.అర్హతసాధించుఉద్యోగంవస్తుంది"అని యువతకు చెబుతాం.కానీ ఉద్యోగ నియామక రోస్టర్‌లో వారి అవకాశం 22వపాయింట్ నుంచి మొదలైతే, వారిశ్రమకు వ్యవస్థలో సమానమైన అవకాశం ఎక్కడ?రోస్టర్ మార్చడం అంటే హక్కు మార్చడం కాదుగ్రూప్-3 రోస్టర్‌ను న్యాయంగా పునర్వ్యవస్థీ కరించాలని కోరడం ఇతరుల హక్కులను తొలగించడం కాదు.చిన్న నియామకాల్లో కూడా అందరికీ వాస్తవ అవకాశం కల్పించాలనే సామాజిక న్యాయ డిమాండ్.ప్రభుత్వం ఆలోచించాల్సిన సమయంఉపవర్గీకరణ జరిగిపోయింది. ఇప్పుడు తదుపరి ప్రశ్న రోస్టర్. ఉపవర్గీకరణ వల్ల కేటాయించిన హక్కులు వాస్తవ నియామకాలలో ప్రతిఫలించేలా రోస్టర్‌ను ప్రభుత్వం సమీక్షించాలి .చివరి మాటరిజర్వేషన్ కనిపించాలి!రిజర్వేషన్ పుస్తకాల్లో ఉండకూడదు. ప్రభుత్వ ఉద్యోగని యామకాల్లో కనిపించాలి. గ్రూప్-3కు 5 శాతం రిజర్వేషన్ ఉంటే, ఆ హక్కు చిన్న నియామకాల్లో కూడా వాస్తవంగా అందాలి. అదే రాజ్యాంగ న్యాయం. అదే సామాజిక న్యాయం. అదే నిజమైన ఈక్విటీ.చిన్న వీడియోల కోసం ప్రత్యేకంగా గుర్తుంచుకోవాల్సిన ప్రధాన నినాదాలు:శాతం కాగితంపై కాదు అవకాశంనియామకంలో కనిపి ంచాలి!" 22వ పాయింట్ నుంచి ప్రారంభమయ్యే రిజర్వే షన్చిన్న నియామకాల్లో ఎలా అందుతుంది? ""ఉపవర్గీకరణ జరిగింది---ఇప్పుడు రోస్టర్‌లోనూ న్యాయం కావాలి!"గ్రూప్-3కు న్యాయం అంటే ఎవరి హక్కును లాక్కోవడం కాదు-తమ హక్కును వాస్తవంగా పొందడం!' 'ఫార్మల్ ఈక్వాలిటీ కాదుసబ్‌స్టాంటివ్ ఈక్విటీ( సమన్యాయం-సమధర్మం) కావాలి!25 లోపు రోస్టర్ విధానంలో గాజ +తీశీబజూ-3 కేటగిరీకి జరుగుతున్న అన్యాయాన్ని మీ ముందుకు తీసుకువచ్చే పయత్నం చేస్తున్నాను. ఒక్కసారి ఈరోస్టర్. పాయింట్లను గమనించండి :ఓసికేటగిరిరోస్ట ర్పాయింట్లు1, 3, 5, 11, 12, 13, 21ఈ డబ్ల్యూ ఎస్ కేటగిరి రోస్టర్ పాయింట్లు9,17ఎస్టీ కేటగిరిరోస్టర్. పాయింట్లు8 ,15బీసీఏకేటగిరిరోస్టర్పాయింట్లు4, 20బిసిబి కేటగిరిరోస్టర్ పాయింట్: 10బిసిసి ఽటగిరిరోస్టర్. పాయింట్:14 బి సి డి క్యాటగిరిరోస్టర్. పాయింట్: 18బిసి ఈకేటగిరిరోస్టర్పాయింట్: 19.ఎస్సీగ్రూప్వన్ .కేటగిరిరోస్టర్ పాయింట్: 7ఎస్సీ గ్రూపు 2 కేటగిరిరోస్టర్ పాయింట్లు: 2, 16ఎస్సీ గ్రూప్ త్రీ కేటగిరి.రోస్టర్ పాయింట్:22విటి గురించిఒక్కసారి ఆలోచించండి.మిగతా కేటగిరీలకు 22లోపలేరోస్టర్. పాయింట్లుకే టాయించబడినప్పుడు, ఎస్సీ గ్రూపు త్రీ కేటగిరీకి మాత్రం 22వ రోస్టర్ పాయింట్ మాత్రమే ఎందుకుఇది ఎస్సీ గ్రూప్3కేటగిరీకిసమానఅవకాశాలు కల్పించే విధానమా?లేదా అవకాశాల పరంగా నష్టం కలిగించే విధానమా?ఇది ఎవరి మీద వ్యతిరేకత కాదు. ఎవరి హక్కులను లాక్కోవాలనే ఉద్దేశం కాదు. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలనే ఉద్దేశంతో ఈ విషయాన్ని ప్రశ్నిస్తున్నాం.ఈ రోస్టర్ విధానం ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో ఎస్సీ గ్రూపు3 విద్యార్థులువిద్యా సంస్థల్లో అడ్మిషన్ల విషయంలో, ఉద్యోగాల్లో, ప్రమోషన్లలో, అలాగే స్థానిక సంస్థలైన వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ. జడ్పిటిసి.వంటి రాజకీయ ప్రాతినిధ్య అవకాశాల్లో కూడా నష్టపోయేపరిస్థితి ఏర్పడుతుందా ?అనే ప్రశ్న ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది.ఒక్క రోస్టర్ పాయింట్ విషయం అనిపించవచ్చు. కానీ దాని ప్రభావం తరతరాలపై పడే అవకాశం ఉంది. మనగ్రామాల్లో, మనకుటుంబాల్లో, మనయువతలోచాలామందికిరోస్టర్‌పాయింట్ విధానం వల్ల కలిగే ప్రభావంగురించిపూర్తిఅవగాహన లేక పోవచ్చు. అందుకే ఇది మన అందరి బాధ్యత.ఈ సమాచా రాన్నిమీ గ్రామానికి సంబంధించిన గ్రూపుల్లో, కుటుంబ సభ్యుల గ్రూపుల్లో, విద్యార్థుల గ్రూపుల్లో, యువజన గ్రూపుల్లో షేర్ చేయాలనిఆయన కోరారు. వారికి విషయం తెలియజేయండి.వారితో చర్చించండి. నిజానిజాలను తెలుసుకోండి.అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించండి. మనహక్కుల గురించిమనమే తెలుసు కోవాలి. మన అవకాశాల గురించిమనమే మాట్లాడాలి. మనభవిష్యత్తు కోసం మనమే ముందుకు రావాలి. ఎస్సీ గ్రూప్ 3 కేటగిరీకి 22వరోస్టర్. పాయింట్ .మాత్రమే ఎందుకుఇదిన్యాయమా అన్యాయ మాసమాన అవకాశమా? అందరూ ఆలోచించాలని కోరారు .ఆలోచించండి చర్చిం చండిప్రశ్నించండి మనహక్కుల ఽమన బాధ్యతమన భవిష్యత్తు మన చేతుల్లోనే. పల్లా రాజశేఖర్ హైకోర్టు అడ్వకేట్

# గ్రామీణ ప్రతిభకు దక్కిన గౌరవం

**రిసిస్ట్ పూర్ణాచారికి ప్రతిష్ఠాత్మక 'సైమా' అవార్డు**

**తండ్రి కలలను సాకారం చేస్తూ.. అంతర్జాతీయ వేదికపై మెరిసిన పల్లెటూరి ప్రతిభ..**

**స్వశక్తితో 'సైమా' శిఖరానికి..: సినీ గేయ రచయిత...**



**ములుగు జిల్లా బండారుపల్లి**
**సెప్టెంబర్13(మీడియా టుడే)**

కృషి, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిగమించవచ్చని నిరూపించారు ప్రముఖ సినీ గేయ రచయిత పూర్ణాచారి.దక్షిణ భారత సినీ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్' (గా××హీూ) లో ఆయన ఉత్తమ గేయ రచయితగా అవార్డును అందుకున్నారు సాధారణ గ్రామీణ నేపథ్యం నుండి వచ్చిన పూర్ణాచారి, చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేస్తూ అంచెలంచెలుగా ఎదిగారు.ఇటీవల ఆయన అందించిన అద్భుతమైన సాహిత్యం ప్రేక్షకులను, విమర్శకులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ క్రమంలోనే ప్రజా ఆధరణ, నిపుణుల ప్రశంసలతో ఆయనను ఈ అవార్డు వరించింది. గ్రామంలో మిన్నంటిన సంబరాలు: పూర్ణాచారి ప్రతిష్ఠాత్మక అవార్డు సాధించారనే వార్త తెలియగానే ఆయన సొంత గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. తమ ప్రాంతానికి చెందిన సోదరుడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న వేదికపై అవార్డు అందుకోవడంపై గ్రామస్థులు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆయన విజయంపై స్థానికులు స్పందిస్తూ... "సాధారణ స్థాయి నుంచి ప్రారంభించి, తన స్వశక్తితో జీవితంలో ఎన్నో మైలురాళ్లను అధిగమిస్తూ ఈ స్థాయికి చేరుకోవడం మా అందరికీ ఎంతో గర్వకా రణం.మీ నాన్నగారి ఆశయాలను, కలలను సాకారం చేస్తూ ఆయనకు నిలువెత్తు ప్రతిరూ పంగా నిలిచారు. భవిష్యత్తులో పూర్ణాచారి గారు మరెన్నో ఉన్నత పురస్కారాలు అందుకొని మన గ్రామానికి మరింత మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాము" అని అభినందనలు తెలియజేశారు. ఈ విజయ ప్రస్థానం ఇలాగే కొనసాగాలని, రాబోయే రోజుల్లో ఆయన కలం నుంచి మరిన్ని అద్భుతమైన పాటలు జాలువారాలని చిత్ర పరిశ్రమ ప్రముఖులు, గ్రామ ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు అందజేశారు.

# శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు

భక్తుల సౌకర్యార్థం కొరకు కొండపైకి ప్రత్యేక బస్సులు.

ఎక్కడ కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా పూర్తిగా ఆన్లైన్ సర్వీస్.

నల్లమల దేవాలయ పర్యాటక ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకరించాలి.

ఆలయ పాలకమండలి సభ్యులు.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 13):** శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని భక్తుల సౌకర్యం కొరకు కొండపైకి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని ఎక్కడా కూడా అవినీతి అక్రమాలకు తావు లేకుండా పూర్తిగా ఆన్లైన్ సర్వీసులు నిర్వహిస్తున్నామని శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన పాలకమండలి సభ్యులు అన్నారు.నల్లమల దేవాలయ పర్యాటక ప్రాంతం అభివృద్ధికి అందరూ సహకరించాలనిఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఉమామహేశ్వర దేవాలయం మరింతగా అభివృద్ధి చెందుతుందని,దేవాలయాలపై అనవసర అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ధి చెప్తార నీ భక్తులు అన్నారు. ఆదివారం భోగమ హేశ్వరరావు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆలయ పాలకమండలి దాశరథి పవన్,గండికోట దశరథం, మంత్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల రాజగోపాల్,ఎల్లికంటి శ్రీనివాసులు, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాధికార పార్టీ పేరుతో కొంతమంది వ్యక్తులు నాయకులుగా చలామణి అవుతూ, శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అనవసరమైన, అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో, దేవస్థానం చైర్మన్ బిరం మాధవరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానం అభివృద్ధికి సుమారు రూ.4 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నవిపేర్కొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ముఖ్యంగా కొండపై ఉన్న దేవాలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిపై కూడా కొంతమంది కావాలనే అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు.భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వద్ద ఆన్లైన్ సేవలు, దేవాదాయ శాఖకు సంబంధించిన సేవలు, ఇతర మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారుదేవస్థానం చైర్మన్ బిరం మాధవరెడ్డి ఆలయ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా చేసుకుని అనునిత్యం పనిచేస్తున్నారని, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో పాటు ఎంపీ, మంత్రులు, ప్రభుత్వ శాఖల సహకారంతో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి, ఉమామహేశ్వరాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.బస్సుల ఏర్పాటు, టికెట్ల విషయంలో కొంతమంది కావాలనే ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. భక్తులు నుంచి వచ్చినటువంటి విరాళాలను ఆన్లైన్ నమోదు చేసి వారికి రసీదు ఇవ్వడం జరుగుతుందనిఅంతా పక్కా పారదర్శకంగా ఉంటుంది అని ప్రజలకు వాస్తవాలను వివరించి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో, శివ, వినోద్, వెంకటేష్, అంజి పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

మట్టి వినాయకుల పంపిణీకి


ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 13):** అచ్చంపేట పట్టణంలో బి బి సి వారి కళాంజలి ఫ్యాషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు ఉ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మరియు వారి సతీమణి సి.బి.ఎం ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ అనురాధ మేడం పాల్గొని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలకు బదులుగా పర్యావరణహితమైన మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించడం ద్వారా ప్రకృతిని కాపాడుకోవచ్చని సూచించారు. భక్తి, సంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ మట్టి వినాయకుల పంపిణీ చేపట్టిన నిర్వాహకులను ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు అభినందించారు. భక్తితో పూజిద్దాం.. బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం" అనే సందేశంతో ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం కలిగించిందని తెలిపారు.

# ప్రసిద్ధ దర్శకుడు సుకుమార్‌ను కలిసిన గీతం అధ్యాపకుడు

**పరిశోధనా ప్రతుల సమర్పణ - సుకుమార్ పుస్తకానికి ముందుమాట**



పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 13 : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమా నిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ జె.డి. ప్రభాకర్, ప్రఖ్యాత భారతీయ చిత్ర నిర్మాత, దర్శకుడు, కథా సంభాషణల రచయిత సుకుమార్ ను ఇటీవల కలిశారు. దేశీయ భాషల సామాజిక-ఆర్థిక ప్రాముఖ్యతను, సుస్థిర జాతీయాభివృద్ధిలో వాటి పాత్రను వివరిస్తూ తాను చేసిన పరిశోధనను ఆయనకు అందజేశారు. డాక్టర్ ప్రభాకర్ తన మూడు రచనలైన 'సోషియో-ఎకనామిక్ ప్రొఫైలింగ్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్', 'ఇండిజినస్ లాంగ్వేజెస్ యాజ్ ఇంజిన్స్ ఆఫ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్', 'లాంగ్వేజ్ (ఆర్థిక వ్యవస్థ -- భాష)'లను సుకుమార్ కు ఇచ్చారు. ఉపాధి, ఆర్థిక సమ్మిళతం, జాతీయాభివృద్ధికి దోహదపడగల వాటి సామర్థ్యాన్ని ప్రదర్శించడం ద్వారా, మాతృభాషా ఆధారిత విద్యతో సహా దేశీయ భాషలను బలోపేతం చేయాలని ఆయన పరిశోధన వాదిస్తుంది. డాక్టర్ ప్రభాకర్ కృషి హైడెల్ బర్గ్ విశ్వవిద్యాలయం, లండన్ విశ్వవిద్యాలయం, హంబోల్ట్ విశ్వవిద్యాలయంతో సహా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ విద్యా సేకరణలలో నమోదు కావడం ద్వారా గుర్తింపు పొందింది. దృశ్య కథనం, కథన నిర్మాణం, కథా సంభాషణలలో (స్క్రీన్ రైటింగ్) సుకుమార్ విలక్షణమైన విధానాన్ని పరిశీలించే ఒక పాండిత్య గ్రంథమైన, డాక్టర్ ప్రవీణ్ యజ్జల రచించిన 'స్క్రీన్ ప్లే రైటర్ మాస్టర్ సుకుమార్' పుస్తకానికి డాక్టర్ ప్రభాకర్ ముందు మాటను కూడా రాశారు. సాంస్కృతిక పురోగతి, ఆర్థిక సాధికారత, జాతీయ అభివృద్ధికి కీలకమైన ఆస్తులుగా ఉన్న భారతీయ భాషలను పరిరక్షించడం, ప్రోత్సహించడంపై విద్యావేత్తలకు, సినిమా రంగానికి ఈ సమావేశం ఒక ఉమ్మడి చర్చకు వేదికగా నిలిచింది.

# పుచ్చకాయపై వినాయకుడి చిత్రం



కోదాడ, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)-: కోదాడ పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు వినాయక చవితి సందర్భంగా పుచ్చకాయపై 4 అంగుళాల వెడల్పు,4 అంగుళాల పొడవు వినాయకుడు చిత్రము చెక్కడం జరిగింది గతంలో చింత గింజల పై వినాయకుడు, బియ్యపు గింజ, పై వినాయకుడి చిత్రం చేయడం జరిగింది. ఇలాగునా ఎన్నో సూక్ష్మ కళారూపాలు తయారుచేసి జాతీయ అంతర్జాతీయ రికార్డులను కైవసం చేసుకోవడం జరిగింది.

# తేజ టాలెంట్ పాఠశాల విద్యార్థుల వినూత్న ప్రదర్శన



కోదాడ, సెప్టెంబర్ 12 (మీడియా టుడే)-: ప్రతి సంవత్సరము భాద్ర పద శుద్ధ చవితి రోజు నిర్వహించుకునే వినాయకుని పూజ మహోత్సవం పురస్కరించుకొని స్థానిక తేజ టాలెంట్ స్కూలు విద్యార్థులు వినాయకుని ఆకారంలో కూర్చొని వినూత్న ప్రదర్శన చేశారు. విద్యార్థులు జీవితంలో ప్రశాంతత, ఆధ్యాత్మిక శ్రద్ధ, తల్లిదండ్రుల ఆజ్ఞను ఎలా పాటించాలి అనే విషయాలు తెలుసుకోవాలని ప్రిన్సిపల్ వి రామ్మూర్తి,వైస్ ప్రిన్సిపల్ సోమనాయక్ సెక్రెటరీ సంతోష్ కుమార్ ఇన్చార్జి రేణుక, నవ్య పిఈటి రాంబాబు, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



**నడిగూడెం, సెప్టెంబర్ 13(మీడియా టుడే)-:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలకు స్వయం ప్రతిపత్తి కల్పించే విధంగా శాసనసభలో బిల్లు ఆమోదించడం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో బిల్లును ఆమోదింపజేసి గ్రామపంచాయతీలకు ఆర్థిక స్వేచ్ఛను కల్పించేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని బిల్లును ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు సీతక్కకు,బిల్లు ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి మండలి సభ్యులకు,శాసనసభ్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.గ్రామ స్వరాజ్యమే ధ్యేయంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.బిల్లు ఆమోదం పొందటం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా జరిగేందుకు దోహదపడు తుంద న్నారు. మంత్రి వర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకా రంతో గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు..

# ఆపదలో అండగా మేమున్నాము

**తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం**



**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 13** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలం అహ్మద్ గూడ గ్రామానికి చెందిన పల్లె ఆనంద్ గౌడ్ గత నెల ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషయం తెలుసుకున్న చిన్న నాటి మిత్రులు జిల్లా పరిషత్ చీర్యాల లో విద్యను అభ్యసించిన 1995-96 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు తమ వంతు సాయంగా 63 వేల రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజ నరసింహ గౌడ్,బాల్ రెడ్డి,హనుమంత్ రెడ్డి,శ్రీశైలం, రాజేష్,కరుణాకర్ గౌడ్,బుచ్చి రెడ్డి,కృష్ణ గౌడ్,మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల పంపిణీతో పర్యావరణ పరిరక్షణకు డిస్ట్రిక్ట్ 137 A కృషి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 13 :** అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 137ఏ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కరీంనగర్ లో సుమారు 70 మందికి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీరు, నేల మరియు పర్యావరణానికి కాలుష్యం ఏర్పడుతుందని వివరించారు. పర్యావరణహితమైన మట్టి వినాయకులను ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని, పూజ అనంతరం మట్టి తిరిగి మట్టిలో కలిసిపోయే విధంగా ఉండటం మట్టి వినాయకుల ప్రత్యేకత అని తెలిపారు.డిస్ట్రిక్ట్ 137ఏ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో గ్రీన్ పోస్టర్ డ్రాయింగ్ పోటీలు, 1,200 మొక్కల నాటడం వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి ఉందని తెలిపారు. మట్టి వినాయకుల పంపిణీ కూడా పర్యావరణహిత పండుగల నిర్వహణకు ప్రజల్లో అవగాహన కల్పించే మరో ముఖ్యమైన కార్యక్రమమని పేర్కొన్నారు. అలాగే, స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే ఉద్దేశంతో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ 1893లో మహారాష్ట్రలో సార్వజనిక గణపతి ఉత్సవాలను ప్రాముఖ్యంలోకి తీసుకువచ్చారని వివరించారు. అనంతరం ఈ సంప్రదాయం దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిందని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, డాక్టర్ జి.ఎం. కిరణ్, డాక్టర్ పురుషోత్తం, డాక్టర్ అశోక్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య, డాక్టర్ సాయి మేఘన, డాక్టర్ సాయి ప్రీతం తదితరులకు మట్టి వినాయక విగ్రహాలను అందజేసి, పర్యావరణ పరిరక్షణలో వాటి ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. శ్రీనివాస్, ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, జిల్లా గవర్నర్ కొంజర్ల మహేశ్, టి.వి. రావు, బండిపల్లి వెంకట రమణ, హుజూరాబాద్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ శ్రీ మనోజ్, ప్రసాద్, సాగర్ రెడ్డి, పులాల శామ్, అల్లాడి ఆనంద్ కుమార్, నాగేశ్వర్, కుమారస్వామి, వెంకన్న మరియు వాసుదేవ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి**

**గజ్వేల్ సెప్టెంబర్ 13మీడియా టూ డే** సిద్ధిపేట జిల్లా మార్కూక్ మండల కేంద్రానికి చెందిన శివగళ్ల రవి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మార్కూక్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి, సర్పంచ్ రాణి మల్లేశం ఆదివారం రోజు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. మృతుని కుటుంబానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. రవి మృతి కుటుంబానికి తీరని లోటని ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయిని మహేష్,శంకర్ రెడ్డి, మాధవ్ రెడ్డి,పాపోల్ల రాజు,ప్రశాంత్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,శ్రీను గౌడ్,గద్దల రాజు,రవి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితి సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలి -పురోహితులు కార్తీక్ శర్మ



గజ్వేల్ సెప్టెంబర్ 13మీడియా టూ డే

వినాయక చవితి వేడుకలను మన పూర్వీకులు అందించిన సాంప్రదాయ పద్ధతిలోనే నిర్వహించు కోవాలని ప్రముఖ పురోహితులు కార్తీక్ శర్మ సూచించారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాల వేళ భక్తులందరు ఆధ్యాత్మిక భావనతో,పూర్తి భక్తిశ్రద్ధలతో గడపాలని కోరారు. నవరాత్రులలో ఎలాంటి ఆడంబరాలకు పోకుండా,కేవలం భజన కీర్తనలు,భక్తి పాటలతో మాత్రమేపూజా కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించా లన్నారు. నవరాత్రుల ముగింపులో నిర్వహించే వినాయక నిమజ్జన వేడుకలను సైతంఎంతో పవిత్రమైన వాతావరణంలో, సాంప్రదాయ పద్ధతుల కులోబడి మాత్రమే జరపాలన్నారు. ఈ పావన పర్వదినాల్లో భక్తులంతా ఐక్యతతో ఆధ్యాత్మిక చింతనతో గణనాథుని సేవలో తరించాలని ఆకాంక్షించారు.

# వర్షాలకు దెబ్బతిన్న గొల్లపల్లి బైపాస్ క్రాస్‌రోడ్డు

**రానున్న గణపతి ఉత్సవాల నేపథ్యంలో మొరంతో తాత్కాలిక మరమ్మత్తులు**

**గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు- బురదమయంగా మారిన రహదారి**

**వాహనదారులకు తప్పని తిప్పలు - గణేష్ విగ్రహాల తరలింపులో కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు**



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 13**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి బైపాస్ క్రాస్‌రోడ్డు వద్ద రహదారి పరిస్థితి అధ్వానంగా మారింది. భవాని బార్ సమీపంలోని రోడ్డుపై గత కొన్ని నెలలుగా గుంతలు ఏర్పడి వాహనదారులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. అధికారులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టినప్పటికీ, ఇటీవల కురుస్తున్న వర్షాలకు రహదారి పూర్తిగా దెబ్బతింది. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వేలాది వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గొల్లపల్లి, పెద్దపల్లి వైపు వెళ్లే వాహనాలతో పాటు ధర్మపురి, మంచిర్యాల వైపు వెళ్లేవారు, జగిత్యాల పట్టణంలోకి వచ్చే వాహనాలు కూడా ఇదే ప్రధాన చౌరస్తాను వినియోగిస్తుంటాయి.అదేవిధంగా ఈ రహదారి వెంట పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్లు ఉండటంతో రోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు.ఎర్రమట్టితో గుంతలు పూడ్చినా.. మళ్లీ బురదమయంఈ నెల 14వ తేదీ నుంచి గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు జగిత్యాల మున్సిపల్ అధికారులు ఎర్రమట్టి పోశారు. అయితే ఆ తర్వాత మళ్లీ వర్షం కురవడంతో ఎర్రమట్టి పూర్తిగా బురదగా మారి రహదారి మరింత ప్రమాదకరంగా తయారైంది.బురద కారణంగా వాహనాలు పట్టు తప్పే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గణపతి విగ్రహాలను తీసుకువచ్చే వాహనాలు, భారీ వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.గుంతలతో ఇబ్బంది ఉన్నప్పటికీ కనీసం వాహనాలు రహదారిపై నియంత్రణలో నడిచే అవకాశం ఉండేదని, ప్రస్తుతం ఎర్రమట్టి బురదగా మారడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారిందని పట్టణ ప్రజలు చర్చించుకుం టున్నారు. గణపతి ఉత్సవాల సందర్భంగా ఈ మార్గంలో వాహనాల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి గుంతలను శాశ్వతంగా పూడ్చి, రహదారిని పూర్తిస్థాయిలో మరమ్మతు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ఉత్సవాలు ప్రారంభమ య్యేలోపు రహదారిపై బురద సమస్యను తొలగించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోరుతూ వినాయక మట్టి విగ్రహాలు పంపిణీ

## బాశెట్టి శ్రీధర్ శ్రీదేవిల కుమారులు



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ :13**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో వినాయక చవితి పండుగ సందర్భంగా వలిగొండ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని జయ కృష్ణ జనరల్ స్టోర్ యజమాని బాశెట్టి శ్రీధర్ శ్రీదేవి ల కుమారులు బాశెట్టి ప్రణవనాథ్, మంజునాథ్ ల సహకారంతో గత ఆరు సంవత్సరాలుగా వినాయక పండుగ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోరుతూ మట్టి విగ్రహాన్ని పంపిణీ చేస్తున్నారు. వలిగొండ మండల ప్రజలు వినాయక చవితి సందర్భంగా వినాయక ఉత్సవ విగ్రహాలను మట్టి విగ్రహాలను వాడి పర్యావరణ పరిరక్షణ కోరుతూ పర్యావరణ పరిరక్షణ కాపాడవలసిందిగా బాశెట్టి ప్రణవనాథ్ మంజునాథ్ లు మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బాశెట్టి కృష్ణమూర్తి, మనోహర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె నాగేశ్వర్, అప్పిశెట్టి సంతోష్ కుమార్, గౌరీశెట్టి రంజిత్ కుమార్, నువ్వుల శ్రీనివాస్, బెలిదె లవ కుమార్, పోకల రమేష్, కొండూరు భాస్కర్, కొండూరు వెంకటేశం, గజ్జల శ్రీధర్, చీకటిమల్ల హరిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ గణేశుని దర్శనానికి మంత్రులకు ఆహ్వానం

**స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌లను కలిసిన బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి )**
**సెప్టెంబర్ 13 న్యూస్**

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే బాలాపూర్ శ్రీ గణేశ్ ఉత్సవాలకు సంబంధించి ఉత్సవ కమిటీ సభ్యులు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాలు అందజేశారు.ఈ సందర్భంగా బంజారాహిల్స్‌లోని మంత్రుల సముదాయంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిని, తెలంగాణ రాష్ట్ర మంత్రులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారిని, శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా బాలాపూర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శ్రీ బాలాపూర్ గణేశుని ఉత్సవాలు, లడ్డూ వేలం కార్యక్రమానికి హాజరై స్వామివారి దర్శనం చేసుకోవాలని స్పీకర్ మరియు మంత్రులను ఆహ్వానించారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ఉన్న ప్రత్యేకత, ప్రజల విశ్వాసం, ప్రతి సంవత్సరం నిర్వహించే ఉత్సవాల విశిష్టత గురించి వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్ళెం నిరంజన్ రెడ్డి, చిగిరింత దయాసాగర్ రెడ్డి, వంగేటి ప్రణయ్





రెడ్డి, నిరుడు శ్రీరాములు, గిరికటి కృష్ణంరాజు గౌడ్, నరహరి గౌడ్, మహిపాల్ రెడ్డి, సుధాకర్‌తదితరులు పాల్గొన్నారు. బాలాపూర్ గణేష్ ఉత్సవాలను విజయవం తంగా నిర్వహిం చేందుకు కమిటీ సభ్యులు ఇప్పటికే ఏర్పాట్లపై దృష్టి సారిం చారని, ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు.

# జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ జిల్లా (మీడియా టుడే)సెప్టెంబర్ 13, 2026**

వినా యక చవితి పర్వది నాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని కృపతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సౌభాగ్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, పరస్పర సహకారం, ఐకమత్యంతో ప్రశాంత వాతావరణంలో నిర్వహిం చాలని కలెక్టర్ కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు, నిర్వాహకులు ప్రభుత్వ మార్గద ర్శకాలను పాటిస్తూ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి, పర్యావరణహిత నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. విద్యుత్, అగ్నిప్రమాదాలు, ఇతర అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జన కార్యక్రమాలను అధికారుల సూచనల మేరకు నిర్దేశిత ప్రదేశాల్లోనే సురక్షితంగా నిర్వహించాలని, ప్రజలు సంయమనం పాటిస్తూ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

### విత్తన గణపతులను యాదాద్రి ఆలయ ఈఓ జైభవాని శంకర్ కి అందచేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆలేరు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముక్కెర్ల సతీష్ యాదవ్



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు13(మీడియా టుడే):**

మాజీ రాజ్యసభ సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినపల్లి సంతోష్ కుమార్ ఆశయంతో తీసుకొచ్చిన విత్తన గణపతులను యాదాద్రి ఆలయ ఈఓ జై భవానీ శంకర్ ఐఏఎస్ కి అందజేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ఆలేర్ నియోజికవర్గ కోర్డినేటర్ ముక్కెర్ల సతీష్ యాదవ్.సంప్రదాయం ం పర్యావరణ పరిరక్షణ -- ఇదే గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సందేశం. విత్తన గణపతిని పూజించి, నేలలో నాటితే దేవుడే మొక్కగా మారి ఆశీర్వదిస్తాడు.ఈ కార్యక్రమంలో యాదాద్రి హరిత సేన కోర్దినేటర్ ఆకుల గణేష్ మరియు దేవస్థానం స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు13(మీడియా టుడే):**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి కార్యాలయంలో ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కందడి అనంత రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ యాస లక్ష్మారెడ్డి,మాజీ సర్పంచ్ఃడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జన్నాయికోడె నగేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు దొంతరబోయిన భాస్కర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్,ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు గుండెగాని ఐలయ్య,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, ఎన్ఎస్యూఐ మండల నాయకులు లోడి మహేష్, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు పైళ్ల మహేశ్,తదితరులు పాల్గొన్నారు.

## టివి జి సేన వారి ఆధ్వర్యంలో తుల్లా వీరేందర్ గౌడ్ గారు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు



టి.వి. జి సేన వారి ఆధ్వర్యంలో తుల్లా వీరేందర్ గౌడ్ గారు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు గతంలో దేవేంద్ర ఫౌండేషన్ ద్వారా ప్రజలకు సేవ చేసినట్టు విషయాలు గుర్తు చేస్తూ 2015లో నేపాల్ లో భూకంపం మారిన వద్ద వారికి భోజన వసతి కల్పించిన టీ.వీ.జీ సేన వారి బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపిన హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి గిరిబాబు, టీ వీ జి అసైనా భవిష్యత్తులో మరిన్ని ప్రజలకు మరియు సంఘానికి సేవ చేయాలని కోరుకుంటూ వీరేందర్ గౌడ్ గారికి సాలువాతో అభినందించారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

**టిప్పర్‌ను ఢీకొట్టిన ఎక్స్ యు వి 700 కారు**

**సంఘటన స్థలంలో మృతి చెందిన కార్ డ్రైవర్**



**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సెప్టెంబర్ 13**

ఔటర్ రింగ్ రోడ్ పై శామీర్‌పేట నుండి కీసర మార్గంలో యాద్గార్‌పల్లి సమీపంలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.శామీర్‌పేట నుంచి కీసర వైపు వెళ్తున్న టిప్పర్‌ను వెనుక నుంచి వేగంగా వచ్చిన ఎక్స్ యు వి 700 కారు ఢీకొట్టడంతో ప్రమాదంలో కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందినట్లుగా పోలీసులు తెలిపారు.ప్రమాదం తీవ్రతకు కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. మృతుడు ఆలేటి సురేష్ కుమార్ సీసీటీవీ కెమెరా డిస్ట్రిబ్యూటర్ గా పనిచేస్తూ వనస్థలిపురంలో నివాసం ఉంటాడని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు వారు తెలిపారు.

## భక్తరామదాసుసొసైటీఆధ్వర్యంలో ఉచితంగామట్టిగణపతివిగ్రహపంపిణీ

**500 వందల విగ్రహాల పంపిణీ**




**నేలకొండపల్లి సెప్టెంబర్ 13 మీడియా టుడే ప్రతినిధి**

పర్యావరణ పరిరక్షణలో భాగంగా.నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం500 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా భక్తులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భక్త రామదాసుసొసైటీఅధ్యక్షుడు పచ్చ తిరుపతయ్య. కోశాధికారి దండారవీంద్రబాబు.ఉపాధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి. కమిటీ అధ్యక్షుడు ఏల్లంపల్లి శ్రీనివాసరావు. కో చైర్మన్ షేక్ ఖాసిం సాహెబ్.కోదూరి వెంకటాచారి. మాజీ అధ్యక్షుడు గేల్లా జగన్మోహన్రావు. ఏటుకూరి వెంకట్రామారావు. పొన్నగాని శ్రీనివాస్.పాలడుగు పూర్ణ చంద్ర ప్రసాద్.ఎల్లమద్ది లెనిన్. కనపర్తి కోటేశ్వరావు. ఈసీ సభ్యులు నంచర్ల దేవి ప్రసాద్.కొత్త వేణు. కొత్త రమేష్.ఎర్ర సైదయ్య.దేవర్శెట్టి లక్ష్మణరావు. బండారుపల్లి నాగేశ్వరావు. వెంకటేశ్వర్లు. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కీ.శే. అరే ధర్మారెడ్డి దశదినకర్మ లో పాల్గొన్న వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 13**

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మామగారైన కీర్తిశేషులు ఆరే ధర్మారెడ్డి స్వగ్రామమైన సూర్యాపేట జిల్లాఆత్మకూరు (ఎస్) మండలం కందగట్ల గ్రామంలో ఆదివారం రోజు జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కీర్తిశేషులు ఆరే ధర్మారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిసే రవి పట్టణ అధ్యక్షులు పోలేపాక జానకి రాములు సింగిల్ విండో వైస్ చైర్మన్ జక్క జంగారెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మామిడి నరేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ వనగంటి జహంగీర్ యాదవ్ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి, దాసిరెడ్డి గూడెం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోద అచ్చయ్య గౌడ్, రెడ్ల రేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, బొక్క మంగా రెడ్డి, నారగోని ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## నవధాన్యాల గణపతి రామకోటి రామరాజు వినూత్న ఆలోచన

**భక్తికి సృజనాత్మకత జోడించి నవధాన్యాలతో గణపయ్య**

**30ఏళ్ల నుండి ఎన్నో చిత్రాలను చిత్రించిన రామకోటి సంస్థ**



**గజ్వేల్ సెప్టెంబర్ 13మీడియా టూ డే**

వినాయక చవితి సందర్భంగా నవధాన్యాలను కళాత్మకంగా ఉపయోగించి భక్తి సృజనాత్మకతను మేళవిస్తూ అద్భుతమైన వినాయక చిత్రాన్ని రూపొందించి అందరినీ ఆకట్టుకున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. వివిధ రంగులు, ఆకృతులతో అలరించే వినాయక చిత్రాలకు భిన్నంగా మన సాంప్రదాయానికి ప్రతీకలైన నవధాన్యాలతో విఘ్నేశ్వరుడి రూపాన్ని తీర్చిదిద్దడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వివిధ రకాల భగవంతుని చిత్రాలను వినూత్న పద్ధతుల్లో రూపొందిస్తూ ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించే సందేశాలను అందిస్తున్నానన్నారు. సకల విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి చిత్రాన్ని మూడు రోజులపాటు ఎంతో శ్రమించి, భక్తిశ్రద్ధలతో నవధాన్యాలతో రూపొందించానని తెలిపారు. ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో, కొత్త తరహాలో భగవంతుని చిత్రాలను రూపొందించి తద్వారా ఆధ్యాత్మిక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తున్నానని రామకోటి రామరాజు పేర్కొన్నారు.


## తెలంగాణ గౌడ సంక్షేమం రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలుగా బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు13(మీడియా టుడే):**
హైదరాబాదులో బంజారాహిల్స్ ఫిలింనగర్ లో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆఫీసులో జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ చేతుల మీదుగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం మరియు గ్రామ పంచాయతీ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ని మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలుగా, కూరెళ్ల గ్రామానికి చెందిన ఎరుకల ఉదయ్ భాస్కర్ గౌడ్ ని యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా,ఆత్మకూర్(ఎం) మండల మహిళా విభాగం అధ్యక్షురాలుగా పొనగాని జయశ్రీని ప్రకటించడం జరిగింది.ఎరుకల ఉదయ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ నా నియమానికి సహకరించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొలకపురి శ్రీకాంత్ గౌడ్ తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు పాల్గొన్నారు.00

## కొలనుపాక బొల్లబోని తోట ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా చాడ సత్యనారాయణ ఏకగ్రీవం ఎన్నిక

**ముదిరాజ్ సంఘం కుల పెద్దమనిషి పారుపల్లి వెంకటేష్**

**గౌరవ అధ్యక్షులు చాడ నాగరాజు**



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు13(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక ముదిరాజ్ సంఘం బొల్లబోని తోట నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చాడ సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా దాసరి ఆంజనేయులు,యాట ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా గుర్రాల బాలరాజు, సహాయ కార్యదర్శిగా నెరల శంకర్,అంకిరెడ్డి శ్రీను,తోడేటి నరేందర్, కోశాధికారి దేగల శ్రీకాంత్,ఉప కోశాధికారి గుర్రాల మహేందర్,ముఖ్య సలహాదారులు మాటూరి నరసింహులు,గడ్డం శంకర్,చాడ రాజు,మామిళ్ళ ఉప్పలయ్య,గుర్రాల బాలకృష్ణ,నేరల సోమరాజు,నేరెళ్ల రాజు,కార్యవర్గ సభ్యులు గుర్రాల రమేష్, యాట వెంకటేష్,గుర్రాల శీను, కర్రే సునీల్,చింతల రామచంద్రం,దాసరి శ్రీకాంత్,పారుపల్లి శ్రీను,యాట ఉపేందర్, చొప్పరి శేఖర్,దేగల కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆలేరు మండల మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు కాశెట్టి అంజయ్య గుప్తా జ్ఞాపకార్థం మట్టి వినాయకుల పంపిణీ

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు13 (మీడియా టుడే):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఇంటర్నేషనల్ ఆర్య వైశ్య ఫెడరేషన్‌రాష్ట్ర అధ్యక్షులుఉప్పల శ్రీనివాస్, డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి ఆదేశాల మేరకు ఆర్యవైశ్య సంఘం ఆలేరు మండల మాజీ అధ్యక్షులు కీర్తిశేషులు కాశెట్టి అంజయ్య గుప్తా జ్ఞాపకార్థం, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకులను ఉచితంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు. రమేష్ గుప్తా, కాశెట్టి శ్రవణ్ కుమార్ గుప్తాలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి వినాయకులను అందజేశామని వారు అన్నారు. రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ జరిగినది.ఈ కార్యక్రమంలో శంకర్,ఉపాధ్యక్షుడు దిడిగం అంజయ్య గుప్తా,కోశాధికారి నంగనూరి కృష్ణమూర్తి గుప్తా,ఆర్యవైశ్య నాయకులు కస్తూరి అంజనేయులు,కస్తూరి వెంకటేశం,దిడిగం సంతోష్, నంగనూరి అంజనేయులు, చింతకింది లక్ష్మణ్, అంకం పురుషోత్తం, కొండ్రాజు వెంకటేశ్వరరాజు, చెన్నె వీరయ్య,సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన దేప భాస్కర్ రెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 13 న్యూస్**
మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ గారు ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా నియమితులైన సందర్భంగా టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి గారు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి గారు మధుయాష్కి గౌడ్ గారికి జ్ఞాపికను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుక ఉపేందర్ రెడ్డి, ఆర్‌కే పురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, డాక్టర్స్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లెంకి ధనరాజ్ గౌడ్, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, శ్రీ ఖిల్లా మైసమ్మ దేవాలయ మాజీ చైర్మన్ సురేష్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దపూర సైదులు, షేక్ అక్బర్, ఇమ్రాన్ అలీ, జంగా రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# 78వ తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారోత్సవాలు



**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు13(మీడియా టుడే):**
78వ తెలంగాణ సాయుధ పోరాట యోధుల వారోత్సవాలు సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాల బాటలో నడవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం ఆదివారం రోజు మండల కేంద్రంలోని చాకలి అయిలమ్మ,ధర్మ బిక్షం,గుర్రం యాదగిరి రెడ్డిల విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వంలో పనిచేసిన నేతలను స్మరించుకున్నారు. ఆయన మాట్లా డుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వామ్య, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకుంటూ 78వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను 11 నుండి 17 వరకు మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన నిర్వహించాలని అని అన్నారు. తెలంగాణ ప్రజలకు భూమి, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటంలో యోధుల పాత్రను వక్తలు గుర్తుచేయనున్నామన్నారు. సాయుధ పోరాట యోధుల త్యాగాలు భవిష్యత్ తరాలకు అందిచాలని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మీ చందర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు కీలక పాత్ర పోషించారనీ అన్నారు. దేశానికి రాష్ట్రానికి కమ్యూనిస్టులు అవసరమని, తెలంగాణ రైతంగా పోరాట అమర వీరుల త్యాగాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జెల్ది రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జక్క దయాకర్ రెడ్డి, మహిళా సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి అల్లంశెట్టి వెంకటేష్, మండల కార్యవర్గ సభ్యులు యాస బుచ్చిరెడ్డి, కసరబోయిన సత్తయ్య , బొబ్బల లాల్ రెడ్డి, మారుపాక అంజయ్య, కల్వల నర్సయ్య,పట్టణ కార్యదర్శి మజ్జిగ నరసయ్య, ఎలిమినేటి దామోదర్ రెడ్డి,ఆత్మకూరు (ఎం) రజక సంఘం నాయకులు ఎనిమినేటి బుచ్చయ్య,అధ్యక్షుడు పైళ్ల ప్రశాంత్,గౌడ సంఘం నాయకులు పంజాల చిన్న పెంటయ్య, లోడి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల తయారీలో సిద్ధహస్తుడు - గోకా రామస్వామి

**.20 ఏళ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ**

**వరంగల్ / నర్సంపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**
వినాయక చవితి అంటేనే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, రసాయన రంగుల హోరు. అటువంటి తరుణంలో పర్యావరణాన్ని కాపాడాలనే తపనతో గత 20 ఏళ్లుగా తానే స్వయంగా మట్టి గణపతులను తయారు చేసి ఉచితంగా ప్రజలకు పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు నర్సంపేట పట్టణానికి చెందిన గోకా రామస్వామి. ఆయన ఒక రిటైర్డ్ ప్రైవేటు ఉపాధ్యాయుడు. ఉపాధ్యాయ వృత్తిలోనే కాకుండా సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేశారు. నర్సంపేటలో 'శాంతివనం' ను స్థాపించి అరుదైన, ఔషధ మొక్కలను నాటి వాటిని కంటికి రెప్పలా కాపాడుతున్నారు. ప్రకృతి పట్ల ఆయనకున్న ప్రేమకు గుర్తింపుగా అధికారుల నుండి 'వన ప్రేమి' అవార్డును సైతం అందుకున్నారు.

**.....మట్టి గణపతి.. మన సంస్కృతి**
ప్రతి ఏటా వినాయక చవితికి ముందే నెల రోజుల పాటు శ్రమించి వందలాది మట్టి వినాయకులను తయారు చేస్తారు రామస్వామి. ఈ విగ్రహాలకు ఎలాంటి రసాయన రంగులు వాడరు. సహజ సిద్ధమైన మట్టితోనే తయారు చేయడం వల్ల నీటిలో సులభంగా కరిగిపోయి, చెరువులు, కుంటలు కలుషితం కాకుండా ఉంటాయి."మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించడం వల్లనే నిజమైన పర్యావరణ పరిరక్షణ సాధ్యమ వుతుంది. మన పూర్వీకులు చూపిన మార్గమే ఇది. ప్రతి ఒక్కరూ పర్యావరణ హితమైన మట్టి గణపతులనే పూజించాలని ప్రజలను చైతన్యపరుస్తున్నాను" అని గోకా రామస్వామి తెలిపారు. ఈ ఏడాది మట్టి గణపతులతో పాటు



పూజకు ఉపయోగపడే మారేడు, ఉసిరి, నేరేడు, సీతాఫలంను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. గోకా రామస్వామి చేస్తున్న ఈ నిరంతర పర్యావరణ కృషిని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ ఆయనను అభినందించి, ఆయన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# రైల్వే వెంట్ నిర్మాణంతో తీరనున్న ట్రాఫిక్ కష్టాలు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 13 :**
దశాబ్ద కాలంగా తెల్లాపూర్ కాలనీవాసులు, బిహెచ్ఎల్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలు అతి త్వరలో తీరానున్నాయని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. శుక్రవారం పటాన్చెరు నియోజకవర్గంలోని బిహెచ్ఇఎల్‌లో రైల్వే అధికారులు, జిహెచ్ఎంసి మున్సిపల్ కమిషనర్ అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుంచి తెల్లాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు బీహెచ్ఈఎల్ సంబంధించిన ఉద్యోగులు సాయిబాబా గుడి పక్కన ఉన్నటువంటి రోడ్డు బీహెచ్ఈఎల్ ఆర్ యు బి రైలు పట్టాల కింద నుంచి వెళ్తున్న బ్రిడ్జి ప్రస్తుతం ఉన్న బ్రిడ్జి నాలుగు మీటర్లు ఉండడం వల్ల, రోజు పాఠశాలకు వెళ్లి విద్యార్థులు ఉద్యోగాలకిల ఉద్యోగస్తులు అనేకమంది అవస్థలు పడుతున్నారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు పక్కనున్న యజమానులు, ఫ్లాట్ల యాజమాన్లతో మాట్లాడి కాలనీ వాసులతో చర్చించిన తర్వాత 7.5 మీటర్లతోటి కొత్త వెంట్ నిర్మాణానికి సౌత్ సెంట్రల్ రైల్వే ద్వారా టెండర్లు క్వాలిఫై చేయడానికి నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. సుమారు రూ 21 కోట్లతో రైల్వే వెంట్ 7.5 మీటర్ల వెంట్ వేసిన తర్వాత ఈ రోడ్డుని టూ వే రోడ్డు వేసి మధ్యలో డివైడర్లు పెట్టి ట్రాఫిక్ ఎలాంటి అంతరాయాలు కలగకుండా చేసి అందర్నీ కన్వీనెంట్ చేసి, రెండు మూడు రోజుల్లో టెండర్ కార్యక్రమాలు పూర్తికానున్నాయి. దశబ్ద కాలం నుంచి తెల్లాపూర్ వాసులు, బిహెచ్ఈఎల్ అసలు ట్రాఫిక్ కండిషన్ వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే, సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్, బెల్ ఎస్టేట్ ఆఫీసర్స్, బిహెచ్ఈఎల్, తెల్లాపూర్ వాసులతో చర్చించి ఈ సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. త్వరలో ఈ వెంట్ నిర్మాణానికి భూమి పూజ చేస్తామన్నారు. తెల్లాపూర్ దగ్గర మంజూరైన ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి స్థలం ఇచ్చేందుకు మాజీ జవాన్ కుటుంబం ముందుకు వచ్చిందని ఆ కుటుంబానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొల్లూరు ఎగ్జిట్ టు సంబంధించిన ఒక సైడు పూర్తిగా సర్వీస్ రోడ్డు పూర్తి చేశామన్నారు. రెండో సైడ్ కూడా 2.3 ఎకరాల భూమి సమస్య ఉంటే కలెక్టరు, రైతులతో మాట్లాడి అక్కడ కూడా పనులు మొదలుపెట్టామన్నారు. డిసెంబర్ 31 వ తేదీ కట్ ఆఫ్ తో పనులు చేస్తున్నామన్నారు. ఎగ్జిట్ త్రీ పటాన్ చెరు దగ్గర దిగితే, ఎగ్జిట్ ఫోర్ ఐడిఏబొల్లారం దగ్గర వరకు సర్వీస్ రోడ్డు లేదు, పటేల్ గూడ, కిష్టారెడ్డిపేట, ఐడియా బొల్లారం దీనికి సంబంధించిన కనెక్టివిటీ లేదు, సుల్తాన్పూర్ మెడికల్ డివైస్ పార్కు వెళ్లే వారికి అవస్థలు పడుతున్నారన్నారు. హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ఇంజనీరింగ్ సిబ్బంది అందరూ వచ్చి ఎగ్జిట్ 3 నుంచి ఎగ్జిట్ ఫోర్ ఐడియా బొల్లారం వరకు పూర్తి సర్వే చేసి, రైల్వే అధికారులు చేసినట్టు సర్వే చేశారు. నక్క వాగు కనెక్ట్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దసరా పండుగ ఈ సర్వీస్ రోడ్లు కూడా ప్రారంభోత్సవం చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# నర్సంపేటలో రాత్రుళ్ళు రోడ్లపై పశువుల బెడద.. ప్రమాదాలకు ఆహ్వానం!

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, బాటసారులు**

**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**
నర్సంపేట పట్టణంలో రాత్రి వేళల్లో రోడ్లపై పశువులు స్వేచ్ఛగా సంచరించడం వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. రాత్రి వేళ ప్రధాన రహదారులు, కూడళ్లలో ఆవులు గుంపులుగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ముఖ్యంగా రాత్రి 8 గంటల తర్వాత పట్టణంలోని ప్రధాన రహదారి, బస్టాండ్ ఏరియా, అంగడి సెంటర్, పాకాల రోడ్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. చీకటిలో రోడ్డుపై ఉన్న ఆవులు సరిగా కనిపించకపోవడంతో వాహనదారులు హఠాత్తుగా బ్రేకులు వేయాల్సి వస్తోంది. దీంతో అదుపుతప్పి పడిపోతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి. "రాత్రిపూట వాహనాలు వేగంగా వస్తుంటాయి. ఒక్కసారిగా ఆవుల మంద అడ్డు వస్తే తప్పించుకోవడం కష్టం. పెద్ద ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా?" అని స్థానిక వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగటిపూట యజమానులు వదిలేయడం, రాత్రిపూట రోడ్లపై ఆహారం కోసం తిరగడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడుతోందని ప్రజలు చెబుతున్నారు. రోడ్డుపై వేసిన చెత్త, హోటళ్ల వ్యర్థాల కోసం ఆవులు గుంపులుగా రావడం కూడా ఒక కారణం. ఇప్పటికైనా



మున్సిపాలిటీ అధికారులు స్పందించి, రోడ్లపై సంచరించే వీధి పశువులను గోశాలకు తరలించాలని, యజమానులకు జరిమానాలు విధించి కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసిన మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 13 న్యూస్ :**



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని హైదరాబాద్ మాజీ మేయర్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి గారు గుంటూరు జిల్లా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గారితో తీగల కృష్ణారెడ్డి గారు ఆత్మీయంగా సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరూ కలిసి పనిచేసిన సుదీర్ఘ రాజకీయ ప్రయాణాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేసుకున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కలిసి పనిచేసిన సమయంలోని మధుర జ్ఞాపకాలను, అప్పటి రాజకీయ పరిస్థితులను, తమ రాజకీయ అనుభవాలను ఇరువురు నాయకులు నెమరువేసుకున్నారు. గతంలో తమ మధ్య ఉన్న సన్నిహిత రాజకీయ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆత్మీయంగా మాట్లాడుకున్నారు.ఈ మర్యాదపూర్వక భేటీ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలకు సంబంధించిన పలు అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. చాలా కాలం తర్వాత ఇద్దరు సీనియర్ రాజకీయ నాయకులు ఆత్మీయంగా కలుసుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగించింది.

## కీ.శే.లు ఆరే ధర్మారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించిన రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి



**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 13**
భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మామగారైన కీ.శే. ఆరే ధర్మారెడ్డి దశదినకర్మ సూర్యా పేట జిల్లా తుర్కపల్లి (ఎస్) కందగట్ల గ్రామంలో జరిగిన ధశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని కీ.శే. అరే ధర్మారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి. ఈ దశదిన కార్యక్రమంలో మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా జడ్పి చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్ వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అనుచరులు తదితరులు పాల్గొని ఆరే ధర్మారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.

## వటపత్రంపై సూక్ష్మ గణపతి

**వరంగల్ /నర్సంపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**



నర్సంపేటకు చెందిన జాతీయ అవార్డు గ్రహీత, మైక్రో ఆర్టిస్ట్, పర్యావరణ ప్రేమికుడు శ్రీరామోజు జయకుమార్ వటపత్రంపై 2 సెంటీమీటర్ల బాల గణపతిని మట్టితో రూపొందించడం అందరిని ఆకర్షించింది. ఇందులో ఉండ్రాళ్లతో గణపతికి లాలి పాడుతున్నట్లుగా తీర్చిదిద్దారు. జయ కుమార్ 18 ఏళ్లుగా మట్టి గణపతులను ప్రోత్సహిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని జయకుమార్ అన్నారు. కరువుకాటకాలను తొలగించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వటపత్ర వక్రతుండుడిని వేడుకున్నట్లు తెలిపారు.

## పేద మధ్య తరగతి కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిక్షపతి



**మర్కూక్ సెప్టెంబర్ 13మీడియా టూ డే**
అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న పెద మధ్య తరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థికంగా ఎంతో అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బిక్షపతి అన్నారు.మర్కూక్ మండలం ఆదివారం ఎర్రవల్లి గ్రామానికి చెందిన తొందూరు రేణుక ఉసిగారి పోచమ్మ సైదు బాలమణి తుమ్మ రాములులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. చికిత్స కోసం అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చిన కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరెడ్డి,గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిస్టిక్.వి106ఏరీజన్6నేలకొండపల్లిఆల్.వాస విక్లబ్స్ఆధ్వర్యంలోమట్టివినాయకులపంపిణీ




**నేలకొండపల్లి సెప్టెంబర్ 13 మీడియా టుడే ప్రతినిధి**
ప్లాస్టిక్ మరియుకలర్స్ వాడకంతో మానవాళికి ముప్పుఏర్పడుతుండటంతో కాలుష్యనివారణకోసంగణపతి నవరాత్రుల్లో భాగంగా ఆదివారంమట్టి గణపతి విగ్రహాలను స్థానికనేలకొండపల్లి పొట్టిశ్రీరాములుసెంటర్లోపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కార్పొరేటు అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్.ే ంగూరిహనుమం తరావు,ఉమ్మడి ఖమ్మం జిల్లావైస్ గవర్నర్ కొత్త రమేష్,డిస్టిక్ ఆఫీసర్స్ దోసపాటి చంద్రశేఖర్, గల్లా కృష్ణారావు,గోళ్ళ నరసింహారావు, బోనగిరిరామసేసయ్య,నాగుబండిశ్రీనివాసరావు,గళ్ళశ్రీనివాసరావు అధ్యక్షకార్యదర్శులుకోశాధికారులుపాల్గొన్నారు.

# గుంతల రహదారిపై ప్రాణభయం.. మరో ప్రాణం పోయేలోపు మేల్కొనరా

**నర్సంపేట--అశోక్‌నగర్ మార్గంలో అడుగడుగునా భారీ గుంతలు..**

**వర్షాలకు నీటితో నిండుతున్న రోడ్డు- వారం క్రితం గుంతను తప్పించబోయి వాహనదారుడి మృతి**





**నర్సంపేట పట్టణం సెప్టెంబర్ 13,మీడియా టుడే.**
నర్సంపేట నుంచి అశోక్‌నగర్ మీదుగా పాకాల, కొత్తగూడ, భద్రాద్రి కొత్తగూడెం, ఇల్లందు వైపు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. అడుగడుగునా ఏర్పడిన భారీ గుంతలు.. వర్షాలకు వాటిలో నిలిచే నీరు.. మరోవైపు నిత్యం భారీ వాహనాలు, టిప్పర్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలతో ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు, ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.వర్షం కురిసిన ప్రతిసారీ గుంతల్లో నీరు చేరడంతో వాటి లోతు కనిపించకపోవడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతోంది. కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు గుంతలు ఏర్పడటంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎదురుగా భారీ వాహనాలు వచ్చినప్పుడు గుంతలను తప్పించు కునేందుకు వాహనదారులు ఒక్కసారిగా పక్కకు వెళ్లాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది.

**గుంతను తప్పించబోయి నిండు ప్రాణం బలి**
వారం రోజుల క్రితం ఇదే రహదారిపై గుంతను తప్పించుకునే క్రమంలో జరిగిన ప్రమాదంలో సుమారు 60 ఏళ్ల ద్విచక్ర వాహనదారుడు మృతి చెందడం స్థానికులను కలచివేసింది. మరో ద్విచక్ర వాహనాన్ని తప్పించుకునే ప్రయత్నంలో గుంతలోకి వెళ్లి ఎదురుగా వచ్చిన వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో రహదారి పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో స్పష్టమవుతోందని వారు పేర్కొంటున్నారు.

**నిమిషానికో భారీ వాహనం.. భయంభయంగా ప్రయాణం**
ఈ రహదారిపై నిత్యం పెద్ద సంఖ్యలో భారీ వాహనాలు, టిప్పర్లు రాకపోకలు సాగిస్తుంటాయి. వాటితోపాటు ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తుంటాయి. ఇరువైపులా వాహనాల రాకపోకల మధ్య గుంతలను తప్పించుకునే క్రమంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది.

**మరో ప్రమాదం జరిగేలోపు స్పందించాలి**
ఇప్పటికే రహదారిపై ప్రాణనష్టం జరిగినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకపోవడంపై వాహనదారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను దృష్టిలో పెట్టుకుని స్థానిక అధికారులు, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు వెంటనే రహదారిని పరిశీలించి ప్రమాదకరమైన గుంతలను పూడ్చాలని కోరుతున్నారు. తాత్కాలికంగా గుంతలను పూడ్చడమే కాకుండా రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పాకాల, కొత్తగూడ తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ఈ రహదారి కీలకమైన మార్గం కావడంతో సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి రహదారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరో ప్రాణం పోయేలోపు అధికారులు స్పందించి రహదారి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

# 391 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: బీర్ల అయిలయ్య

**ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు(మీడియా టుడే):**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గం లోని ఎనిమిది మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 391 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను బీర్ల అయిలయ్య అందజేశారు.ఈ సందర్భంగా మండలాల వారీగా చెక్కుల వివరాలు ఇలా ఉన్నాయి:- బొమ్మలరామారం మండలం - 60 చెక్కులు- తుర్కపల్లి మండలం - 30 చెక్కులు- రాజాపేట మండలం - 33 చెక్కులు- యాదగిరిగుట్ట మండలం82 చెక్కులు- మోటకొం డూరు మండలం -- 33 చెక్కులు- ఆలేరు మండలం - 39 చెక్కులు- ఆత్మకూరు(ఎం)మండలం - 44 చెక్కులు- గుండాల మండలం - 33 చెక్కులు- హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన లబ్ధిదారుల - 37 చెక్కులుఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ వారి కష్టాల్లో తోడుగా ఉంటోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలుగుతోం దన్నారు. ఆలేరు నియోజకవర్గంలో కూడా సంక్షేమ




ంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని, నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని బీర్ల అయిలయ్య హామీ ఇచ్చారు.సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి కృతజ్ఞతలు తెలిపారు.తమ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించడం వల్ల ఎంతో ఊరట లభించిందని పేర్కొన్నారు.

# భక్తికి భంగం కలగొద్దు.. శాంతిని కాపాడాలి

### - ప్రజలంతా పోలీసు సూచనలు పాటించాలి -- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల

**నిర్మల్, సెప్టెంబరు 13**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతో షాలు, ఆయురా రోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.వినాయక చవితి ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో సోదరభావంతో నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు పోలీసుశాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిం చాలని తెలిపారు.యువత ఉత్సవాల్లో క్రమశిక్షణ పాటిస్తూ ఇతరులకు అసౌకర్యం కలిగించే విధంగా వ్యవహరించరాదని ఎస్పీ సూచించారు. శాంతిభద్ర తలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ఉత్సవాల సందర్భంగా పరస్పర గౌరవం, సోదరభావంతో ముందుకు సాగాలని కోరారు.వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా నిర్మల్ పోలీసుశాఖ నిరంతరం అందుబాటులో ఉంటుందని ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ అన్ని విధాలా కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రజల సహకారంతో వినాయక ఉత్సవాలను ఆనందోత్సాహాలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# యర్రవరం గ్రామంలో ఘనంగా ముస్లిం సోదరుల వనభోజనాలు

### ఆత్మీయంగా కలుసుకున్న కుటుంబాలు.. వెల్లివిరిసిన సోదరభావం

**కోదాడ సెప్టెంబర్ 13 (మీడియా టుడే-:)**
కోదాడ మండలం యర్రవరం గ్రామంలో ముస్లిం సోదరులు నిర్వహించిన వనభోజనాల కార్యక్రమం సందడిగా, ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. రోజువారీ జీవితంలో బిజీగా ఉండే వారంతా ఒకచోట చేరి ఆత్మీయంగా ముచ్చటించుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలను ఆస్వాదిస్తూ పరస్పరం ఆత్మీయ పలకరి ంపులు చేసుకున్నారు. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం మరింత సందడిగా మారింది. ఒకరినొకరు పలకరించుకుంటూ స్నేహభావాన్ని పంచుకున్నారు.గ్రామంలో మత సామరస్యం, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిం చేందుకు ఇటువంటి ఆత్మీయ కార్యక్రమాలు దోహదపడ ్తాయని పలువురు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండటం ద్వారా గ్రామంలో ప్రశాం తమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు. వనభోజనాల సందర్భంగా రుచికరమైన వంటకాలను సిద్ధం చేసి అందరూ కలిసి భోజనం చేశారు. అనంతరం సరదాగా గడుపుతూ కార్యక్ర మాన్ని విజయవంతంగా ముగించారు. ఈ వనభోజన కార్యక్రమం గ్రామంలోని ముస్లిం సోదరుల మధ్య పరస్పర అనుబంధాన్ని మరింత బలోపేతం చేసిందని నిర్వాహకులు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఉపస ర్పంచ్ ఎస్ డి.మస్తాన్ షాబ్బి, సర్దార్ , ఖాసీం,ఎస్ డి.లతీఫ్,లాల్మియా ,ఎస్ కె. మౌలాలి సిహో , షేక్ నాగులు మీరా, మస్తాన్,మున్నా,సైదా, మొహిన్, నాగుల్ మీరా రఫీ,లషావలి ,జానీపాషా, అఫ్జల్, మీరాసా,రహీమతుల్లామహిళలు, పిల్లలు పాల్గొన్నారు.





మీడియా టుడే

సోమవారం, సెప్టెంబర్ 14, 2026

# త్రిపురారంలో తొలిసారిగా మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటు



త్రిపురారం సెప్టెంబర్ 13
మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో )

త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన పిలుపుతో త్రిపురారం మండలంలో మట్టి వినాయక విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పిలుపు మేరకు త్రిపురారం మండలం 1వ వార్డుకు చెందిన చింతకాయల యాదయ్య, 10వ వార్డుకు చెందిన నలకంటి శివ మట్టి వినాయక విగ్రహాలను తీసుకొచ్చి ఏర్పాటు చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే మంచివని, ప్రజలు ఇకపై మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసుకునేలా ఆలోచన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.త్రిపురారంలో తొలిసారిగా మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని వారు కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పంపిణీ

గజ్వేల్ సెప్టెంబర్ 13
మీడియా టూ డే



పర్యావరణ పరిరక్షణలో భాగంగా గజ్వేల్ పట్టణంలోని 14 వ వార్డు కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ప్రజలకుఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, పర్యావరణానికి హాని కలగకుండా ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజించాలని కోరారు. మట్టి గణపతుల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 9 వ వార్డు కౌన్సిలర్ ఉపెంధర్ రెడ్డి, నాచారం డైరెక్టర్ ఉషశ్రీ పంతులమ్మ కొమురవెళ్ళి డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ,బాస్కర్ చారి చల్లా శ్రీనివాస్ రెడ్డి ,తోటబిక్షపతి,సామ ప్రశాంతి శ్రీధర్,యోగ అనిత మేడం,కాపర్థి లక్ష్మీ యాదయ్య ,మహిపాల్ రెడ్డి,మల్లారెడ్డి, కోల రేఖ,బెల్దె సతిష్ ,తొడుపునూరి బాలేష్,జక్క శ్రీనివాస్,కొమురవెళ్ళి వెంకటేషం అయిత వెంకటేష్ ,నరెందర్ రెడ్డి స్థానిక ప్రజలుయువత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వందనకు కదిలిన బౌద్ధ సమాజం

**- పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చి ప్రత్యేక బుద్ధ వందనలు చేసిన బౌద్ధ ప్రజలు**



భైంసా సెప్టెంబర్ 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి

భైంసా పట్టణంలోని బుద్ధ విహార్‌లో విహార్ టీం ఆధ్వర్యంలో ఆదివారం బుద్ధ వందన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భైంసా పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.గోపాల్ నగర్‌కు చెందిన మహేష్ వాగ్మరే చేతుల మీదుగా బుద్ధ మూర్తికి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, రమాబాయి అంబేద్కర్ చిత్రపటాలకు కొవ్వొత్తులు వెలిగించి, పుష్పాలు సమర్పించారు. అనంతరం బౌద్ధాచార్య పాండురంగ్ జాదవ్ తో పాటు బౌద్ధ ప్రజలు సమష్టిగా ప్రత్యేక బుద్ధ వందనలు నిర్వహించారు.ఈ సందర్భంగా బుద్ధుని బోధనలు, అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ శాంతి, సమానత్వం, సోదరభావం కోసం కృషి చేయాలని బౌద్ధ ప్రజలు ఆకాంక్షించారు. బుద్ధ విహార్‌లో నిర్వహించిన వందన కార్యక్రమంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.కార్యక్రమానికి హాజరైన బౌద్ధ ప్రజలకు గోపాల్ నగర్‌కు చెందిన మహేష్ వాగ్మరే ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజలకు అన్నప్రసాదాన్ని అందించారు. బుద్ధ వందనతో పాటు అన్నదానం నిర్వహించడం పట్ల బౌద్ధ ప్రజలు మహేష్ వాగ్మరేను అభినందించారు.



# జగ్గారెడ్డిని కలిస్తే సమస్య తీరుతుందనే నమ్మకంతో.. పది రోజులు శ్రమించి చిత్రపటం

**భూమి సమస్య పరిష్కారమైతే చదువు కొనసాగిస్తానని వెల్లడి**

**కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న జగ్గారెడ్డి**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో సెప్టెంబర్ 13.**

చదువు కోవాలనే తపనకు ఆర్థిక ఇబ్బందులు అడ్డొచ్చాయి.. కుటుంబానికి ఆధారంగా ఉన్న భూమి వివాదంలో చిక్కుకుంది.. చదువును కొనసాగించేందుకు మార్గం కనిపించని పరిస్థితి ఎదురైంది. అయినా తన లక్ష్యాన్ని వదులుకోకూడదని నిర్ణయించుకున్న ఓ విద్యార్థిని వినూత్నంగా ముందడుగు వేసింది. తన సమస్యను జగ్గారెడ్డి పరిష్కరించగలరనే నమ్మకంతో ఆయనను కలిసేందుకు ఏకంగా పది రోజుల పాటు శ్రమించి థ్రెడ్ ఆర్ట్‌తో జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది భవాని. తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసి ఆ చిత్రపటాన్ని బహూకరించడంతో పాటు తన కుటుంబ పరిస్థితిని వివరించింది. శివాని సమస్యను తెలుసుకున్న జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**చదువు కొనసాగించాలనే తపన,**

రాయికోడ్ మండలం కప్పాడ్ గ్రామానికి చెందిన శివాని మోడల్ స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసింది. ప్రస్తుతం అసోసియేటెడ్ చార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్ (ూాజజూ) కోర్సు చదువుతోంది. ఇప్పటికే మొదటి స్థాయి పూర్తి చేసింది. అయితే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో గత ఆరు నెలలుగా చదువుకు దూరంగా స్వగ్రామంలోనే ఉంటోంది. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తన చదువును పూర్తి చేసి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలన్నదే భవాని లక్ష్యం.

**12 ఏళ్లుగా భూమి సమస్య,**

భవాని కుటుంబానికి రెండున్నర ఎకరాల భూమి ఉంది. ముగ్గురు ఆడపిల్లలున్న కుటుంబానికి ఆ భూమే ప్రధాన ఆధారం. ఒకవైపు బీటెక్ పూర్తి చేసిన అక్క భవాని వివాహం, మరోవైపు శివాని చదువు.. కుటుంబ అవసరాలకు ఆ భూమిని వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఉంది. అయితే ఆ భూమి గత 12 సంవత్సరాలుగా వివాదంలో ఉండటంతో కుటుంబానికి ఆర్థికంగా ఉపయో గపడటం లేదు. భూమికి సంబంధించిన సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండటంతో దానిని విక్రయించలేని పరిస్థితి ఏర్పడింది.

**చదువు మానేయ్ అన్న తండ్రి.. అయినా వెనక్కి తగ్గని భవాని**

కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇక చదువు మానేయాలని తండ్రి సూచించారు. కానీ భవాని మాత్రం చదువును మధ్యలోనే ఆపేయడానికి సిద్ధపడలేదు. భూమి సమస్య పరిష్కారమై, దాని ద్వారా వచ్చే డబ్బుతో తనూాజజూ చదువును తిరిగి కొనసాగించాలని భావించింది. తన కుటుంబ సమస్యకు పరిష్కారం చూపించగలరనే నమ్మకంతో జగ్గారెడ్డిని కలవాలని నిర్ణయించుకుంది.

**బహుమతిగా ఇవ్వాలనుకుని.. పది రోజుల శ్రమ**

జగ్గారెడ్డిని కలిసినప్పుడు తనవంతుగా ఏదైనా ప్రత్యేకమైన బహుమతి ఇవ్వాలని భవాని భావించింది. చిన్నప్పటి నుంచే ఆర్ట్‌పై ఆసక్తి ఉన్న ఆమె, స్వయంగా ఏదైనా కళాకృతిని తయారు చేయాలని నిర్ణయించుకుంది. ఇంటర్నెట్ ద్వారా ఫీజు చెల్లించి థ్రెడ్ ఆర్ట్ తయారీని నేర్చుకుంది. అనంతరం జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించేందుకు పది రోజుల పాటు నిరంతరం శ్రమించింది.ధారలను ఉపయోగించి ఎంతో ఓపికగా జగ్గారెడ్డి చిత్రపటాన్ని రూపొందించింది. ప్రతి దారం వెనుక తన ఆశను, ప్రతి ముడిలో తన భవిష్యత్తుపై ఉన్న నమ్మకాన్ని ఉంచినట్లుగా ఆ చిత్రాన్ని తీర్చిదిద్దింది.

**పరిచయస్తుల సహకారంతో జగ్గారెడ్డిని కలిసిన శివాని**

చిత్రపటం సిద్ధమైన తర్వాత దాన్ని జగ్గారెడ్డికి ఎలా అందించాలన్నది భవానికి ప్రశ్నగా మారింది. చివరకు తన గ్రామానికి చెందిన పరిచయస్తుల ద్వారా సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చేర్యాల ఆంజనేయులు, చిమ్నాపూర్ ప్రకాష్, పాస్టర్ మోజెస్లను సంప్రదించింది. వారి సహకారంతో శనివారం తల్లిదండ్రులతో కలిసి జగ్గారెడ్డిని కలిసే అవకాశం లభించింది.

తాను పది రోజుల పాటు శ్రమించి తయారు చేసిన థ్రెడ్ ఆర్ట్ చిత్రపటాన్ని జగ్గారెడ్డికి అందించింది.

**చిత్రం వెనుక ఉన్న కథ విన్న జగ్గారెడ్డి**

భవాని ఇచ్చిన చిత్రపటాన్ని జగ్గారెడ్డి ఆప్యాయంగా స్వీకరించారు. అనంతరం ఆమెతో మాట్లాడి ఆర్ట్ ఎలా నేర్చుకుంది? ప్రస్తుతం ఏం చదువుతోంది? చదువు ఎందుకు ఆగిపోయింది? తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భవాని తన కుటుంబ పరిస్థితిని వివరించింది.తల్లిదండ్రులకు ఉన్న రెండున్నర ఎకరాల భూమి 12 సంవత్సరాలుగా వివాదంలో ఉందని, సమస్య రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపింది. భూమి సమస్య పరిష్కారమైతే తాను తిరిగి ూాజజూ చదువును కొనసాగించి తన లక్ష్యాన్ని చేరుకుంటానని వివరించింది.భవాని పరిస్థితిని తెలుసుకున్న జగ్గారెడ్డి స్పందిస్తూ.. భూమి సమస్యపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చదువును మధ్యలో ఆపేయకుండా తన లక్ష్యాన్ని చేరుకునే వరకు పట్టుదలతో ముందుకు సాగాలని భవానిని ప్రోత్సహించారు.

**బహుమతిగా ఇచ్చింది చిత్రం.. తీసుకెళ్లింది భరోసా**

జగ్గారెడ్డికి ఓ చిత్రపటం బహూకరించేందుకు వచ్చిన భవాని.. తన సమస్యకు పరిష్కారం లభిస్తుందనే భరోసాతో తిరిగి వెళ్లింది. ఆమె చేతిలోని థ్రెడ్ ఆర్ట్ ఒక బహుమతి మాత్రమే.. కానీ ఆ చిత్రపటం వెనుక దాగి ఉన్నది మాత్రం ఓ విద్యార్థిని భవిష్యత్తుపై ఉన్న ఆశ.చదువును కొనసాగించాలనే తపన.. కుటుంబాన్ని ఆదుకోవాలనే బాధ్యత.. ఎన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూమి సమస్యను పరిష్కరించుకోవాలనే పట్టుదల.. తనకు ఎదురైన పరిస్థితులను అధిగమించి లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పం శివాని కథను ప్రత్యేకంగా నిలిపాయి.ఒకవైపు పది రోజుల శ్రమతో రూపొందించిన చిత్రపటం.. మరోవైపు తన జీవితాన్ని మళ్లీ పట్టాలెక్కించాలనే ఆశ.. జగ్గారెడ్డి ఇచ్చిన భరోసాతో భవాని తన చదువు కొనసాగుతుందనే ఆశతో ముందడుగు వేసింది.

# వినాయకచవితిని-భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**ప్రజలుపోలీసులకుసహకరించాలి - అవాంఛనీయసంఘటనలకు పాల్పడితేకఠినచర్యలుతప్పవు**

**నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి**



**నేలకొండపల్లిసెప్టెంబరు13 మీడియా టుడే ప్రతినిధి** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి మండల ప్రజలకు శుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ.విఘ్నేశ్వరుడిశీస్సుల తోప్రతికుటుంబంలోసుఖసంతోషాలు,యురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, శాంతియుతవాతావరణంలో సోదరభావంతో జరుపుకోవాలనిసూచించారు. నిర్వహించాలని.గ్రామాలలోఉత్సవ కమిటీల, నిర్వాహకులు పోలీసుశాఖ సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. విగ్రహ ప్రతిష్ఠాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని చెప్పారు.యువత ఉత్సవాల్లో క్రమశిక్షణ పాటిస్తూ ఇతరులకు అసౌకర్యంకలిగించే విధంగా వ్యవహరించ వద్దని. శ్రీనివాసరెడ్డిసూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని, ఉత్సవాలసందర్భంగా పరస్పం౯గౌరవం,సోదరభావంతోముందుకు సాగాలని కోరారు. వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీసులునిరంతరం మీకు అందుబాటులో ఉంటుందని ఆయన చెప్పారు.ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ అన్ని విధాలా కట్టుబడిఉంటుందని చెప్పారు. ప్రజల సహకారంతో వినాయక ఉత్సవాలను ఆనందో త్సాహాలతో ప్రశాంతంగా నిర్వహించు కోవాలని కోరారు. వినాయక చవితి ఉత్సవాల పేరుతో ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

# కాంగ్రెస్‌ను వీడేది లేదు

**పదవులు వస్తాయి.. పోతాయి.. ప్రజల్లోనే ఉంటాం-కార్యకర్తలే కొండా దంపతుల బలం**

**వరంగల్ తూర్పులో 24 మంది కార్పొరేటర్లను గెలిపిస్తాం: కొండా మురళి, కొండా సురేఖ**





**వరంగల్, సెప్టెంబరు 13 (మీడియా టుడే):** కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే కొండా దంపతుల లక్ష్యమని తెలిపారు. పదవులు వస్తుంటాయని, పోతుంటాయని.. తమ కుటుంబానికి కృతజ్ఞత, విలువలు ముఖ్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తామని చెప్పారు.వరంగల్‌లోని ఎం.కె. నాయుడు హోటల్‌లో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, వరంగల్ జిల్లా తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. తనను నమ్ముకుని అనేకమంది నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని అన్నారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకే వచ్చే ఎన్నికల్లో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగుతామని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 24 మంది కార్పొరేటర్లను గెలిపించడమే లక్ష్యంగా పనిచేస్తామని మురళి పేర్కొన్నారు. తన శరీరంలో ఇప్పటికీ నాలుగు బుల్లెట్లు ఉన్నాయని, ప్రజలు, కార్యకర్తల ఆశీస్సులే తనను బతికిస్తున్నాయని అన్నారు.

**'పదవి కేవలం అలంకారం'**

మాజీ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని వీడే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. విలువలకు కట్టుబడి రాజకీయాలు చేయడమే తమ విధానమని తెలిపారు. గత పది రోజులుగా తమను నమ్ముకున్న కార్యకర్తలు మనోవేదనకు గురయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు ఇచ్చిన మంత్రి పదవికి ఎలాంటి మచ్చ తీసుకురాలేదని, పదవి ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజాసేవలోనే ఉంటానని చెప్పారు.మంత్రి పదవి కోల్పోయినందుకు బాధ లేదని, అయితే ఎలాంటి కారణం లేకుండా పదవి నుంచి తొలగించారనే వేదన మాత్రం ఉందన్నారు. పదవి అనేది కేవలం అలంకారం మాత్రమేనని.. పదవి లేకపోయినా ప్రజల్లోనే ఉంటామని స్పష్టం చేశారు. రాజకీయాల్లో మంచి రోజులు మళ్లీ వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుత రాజకీయాల్లో అవకాశవాదం పెరిగిపోయిందని సురేఖ విమర్శించారు. ఉదయం ఒక పార్టీలో ఉండి.. సాయంత్రానికి మరో పార్టీలోకి మారే సంస్కృతి పెరిగిందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం రాజకీయ పరిణామాల్లో కేసీఆర్ పిలిచి వరంగల్ తూర్పు నుంచి టికెట్ ఇచ్చారని, నాడు అధికారంలో ఉన్న మంత్రిని ఓడించి విజయం సాధించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తిరిగి మంత్రి బాధ్యతలు చేపట్టానని వివరించారు.

**మాపై మాట్లాడేవారు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలి**

కొండా దంపతులు విలువలకు కట్టుబడి రాజకీయాలు చేస్తున్నారని సురేఖ అన్నారు. తమపై మాట్లాడే నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. పార్టీ అధిష్ఠానం నుంచి ఫోన్లు వస్తున్నాయని, అయితే కాంగ్రెస్ పార్టీని వీడే ప్రసక్తి లేదని స్పష్టం చేశామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచే పోటీ చేస్తామని వెల్లడించారు.త్వరలోనే కొండా మురళికి చైర్మన్ పదవి దక్కుతుందనే ఆశాభావాన్ని సురేఖ వ్యక్తం చేశారు. వరంగల్ తూర్పులో 24 మంది కార్పొరేటర్లను గెలిపించుకునే దిశగా కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు.

## అంతర్ జిల్లా కబడ్డీ జట్టుకు షర్మిల ఎంపిక



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎర్రుపాలెం మండలం రాజుపాలెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని దేవరాల షర్మిల జిల్లా కబడ్డీ జట్టుకు ఎంపికైంది. ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం గ్రౌండ్‌లో నిర్వహించిన జూనియర్ బాలురు, సబ్‌జూనియర్ బాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో షర్మిల ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జట్టు తరపున ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 26 నుంచి29 వరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో ఖమ్మం జిల్లా తరపున షర్మిల పాల్గొననుంది. జిల్లా జట్టుకు ఎంపికైన షర్మిలను,విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తూ తీర్చిదిద్దుతున్న పీఈటీ గోపిరెడ్డిని, విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్తున్న ప్రధానోపాధ్యాయురాలు రత్నమ్మను, గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు అభినందించారు. జిల్లా స్థాయి పోటీల్లో షర్మిల మరింత ప్రతిభ కనబరచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ సెప్టెంబర్ 13**
శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి స్నేహ సాయి ప్రదర్శన లో ఆనంద నర్తన గణపతిమ్,దీనకరుణాకరిని, శారదా భుజంగం, బ్రహ్మంమొకటే, పరబ్రహ్మ సహచరిని అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీమతి నళినిమయి శిష్య బృందం కూచిపూడి ప్రదర్శనలో ఓం నమశ్శివాయ, అలమేలుమంగా, ముద్దుగారే యశోద, చిదంబేశ్వర, తాండవ నృత్యకారి, రామచంద్రయ్య, తిల్లాన, మహేశ్వరి, శివాష్టకం, సరస్వతి స్తుతి, శంకర శ్రీగిరి అంశాలను కళాకారులూ నిత్య, వైష్ణవి, అన్విత, యశస్వి, దియా, వేద్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## పీర్లపల్లి కాంగ్రెస్ పగ్గాలు కృష్ణారెడ్డికి ఏకగ్రీవంగా గ్రామ అధ్యక్షుడిగా ఎన్నిక



**జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**
జగదేవ్‌పూర్ మండలం పీర్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కేసిరెడ్డి కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన గ్రామ కమిటీని ఏర్పాటు చేశారు.

**కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యం**
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కేసిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు.

**నూతన కమిటీ**
ఉపాధ్యక్షుడిగా మాడమైన కనకయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీపతి కొండల్, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర సాయిలు, కార్యదర్శిగా కుందన వెంకటరాజు, కోశాధికారిగా నూనె కనకయ్య ఎన్నికయ్యారు. సభ్యులుగా పి. రామరాజు, కే. కొండల్ రెడ్డి, అక్బర్, చింతకుంట వీరమల్లు, రొయ్యల కనకయ్య ఎన్నికయ్యారు.

**నూతన కమిటీకి అభినందనలు**
మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఓం ప్రకాశ్, ఉపసర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేందర్ రెడ్డి తదితరులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ మల్లారెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, పాపిరెడ్డి, రొయ్యల శీను, గ్రామ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జేతవన బుద్ధ విహార్‌లో ఘనంగా వర్షావాస ముగింపు

**- నాగార్జున నగర్‌లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక బుద్ధ వందనలు. - పెద్ద సంఖ్యలో పాల్గొన్న బౌద్ధులు.**



**ముధోల్ సెప్టెంబర్ 13**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
పట్టణంలోని నాగార్జున నగర్ జేతవన బుద్ధ విహార్‌లో నిర్వహించిన వర్షావాస కార్యక్రమం ఘనంగా ముగిసింది. వర్షావాస ముగింపు సందర్భంగా బుద్ధ విహార్‌లో ప్రత్యేక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్‌తో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన బౌద్ధ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా బుద్ధుని విగ్రహానికి పుష్పాలు సమర్పించి ప్రత్యేక బుద్ధ వందనలు నిర్వహించారు. అనంతరం బౌద్ధ సంప్రదాయ పద్ధతిలో త్రిశరణం, పంచశీల స్వీకరణతో పాటు ధమ్మ ప్రార్థనలు నిర్వహించారు. బుద్ధుని బోధనలు, ధమ్మ మార్గం, మానవతా విలువలను స్మరించుకుంటూ భక్తులు వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షావాస కాలంలో బౌద్ధ భిక్షువులు, ఉపాసకులు ధమ్మ బోధనలు, ధ్యానం, వందనలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తారు. ఈ సందర్భంగా బుద్ధుని బోధించిన కరుణ, అహింస, సమానత్వం, సోదరభావం, మానవతా విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. వర్షావాసం ముగింపు సందర్భంగా బౌద్ధ సమాజంలో ధమ్మంపై మరింత అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు నిర్వహిం చాల్సిన అవసరాన్ని నిర్వాహకులు వివరించారు. యువత బుద్ధుని బోధనలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను తెలుసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బౌద్ధ ప్రజలు సామూహికంగా బుద్ధ వందనలు చేసి, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వారికి ప్రసాదం/అన్నదానం నిర్వహించినట్లు సమాచారం. జేతవన బుద్ధ విహార్‌లో వర్షావాస ముగింపు కార్యక్రమం సందర్భంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఘనంగా ఆర్. కృష్ణయ్య 73వ జన్మదినోత్సవ వేడుకలు

**మిర్యాలగూడ: సెప్టెంబర్ 13**
**మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో )**
బీసీ హక్కుల సాధన కోసం జీవితాంతం పోరాడిన బీసీ సంక్షేమ ఉద్యమ నాయకుడు ఆర్. కృష్ణయ్య 73వ జన్మదినోత్సవ కార్యక్రమాన్ని మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. బీసీల హక్కుల కోసం కృష్ణయ్య చేసిన పోరాటం అభినందనీయమని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు సాధించడంతో పాటు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ఆయన చేసిన పోరాటం వల్ల ఎంతోమంది బీసీ విద్యార్థులకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. బీసీల హక్కులు, సంక్షేమం కోసం తన జీవితాంతం పోరాడిన కృష్ణయ్య సేవలను వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చేగోని యాదగిరి గౌడ్, బీసీ జిల్లా నాయకులు మహేష్ గౌడ్, బీసీ నాయకులు అంజయ్య చారి, గోపి, నక్క




కిరణ్, రాజు, సుమన్, ఈశ్వర్, శరత్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్విన్ కాలనీలో మట్టి గణపతుల పంపిణీ

**మట్టి గణపతుల పంపిణీకి విశేష స్పందన -పర్యావరణ పరిరక్షణకు టీమ్ పిఆర్ పిలుపు**

**మట్టి గణపతుల పూజతో పర్యావరణానికి మేలు -యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి..**




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే,**

**సెప్టెంబర్ 13 :**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా.. టీమ్ పి ఆర్ ఆధ్వర్యంలో ఆదివారం జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని అల్విన్ కాలనీలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అల్విన్ కాలనీలోని మల్లన్న ఆలయం వద్ద కార్యక్రమానికి తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, మట్టి వినాయక విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆదిత్యరెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగించే రసాయన విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను పూజించాలని, ప్రకృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూలులో వివాహేతర సంబంధానికి భర్త బలి

**భార్య ప్రియుడు అరెస్ట్ కేసు చేదించిన పోలీసులు**

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా పతినిధి (సెప్టెంబర్ 13):**
నాగర్ కర్నూల్ పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఈనెల 10వ తేదీన హోటల్ వ్యాపారి మహమ్మద్ కరీం 43 హత్య కేసును పోలీసులు ఛేదించారు. వివాహేతర సంబంధం హత్యకు కారణమని తేలడంతో ఉండుతది భార్య సలీమా బేగం (36) ఆమె ప్రియుడు ఎంపీ గౌస్ పాషా (29) అని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మరియు సిఐ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు సలీమా బేగం కు రేవల్లి మండలం నాగపూర్ కు చెందిన టైర్ పంచర్ షాప్ నిర్వాహకుడు వరసకు మరిది గౌస్ పాషాతో గత రెండేళ్లుగా అక్రమ సంబంధం కొనసాగుతుంది. ఈ విషయం భర్త కరీం కు తెలిసి మందలించడంతో భార్య భర్తల మధ్య గొడవలు పెరిగాయి. పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టిన గౌస్ను తిట్టడంతో కరీంను చంపేస్తానని బెదిరించాడు మృతునిపై ఉన్న ఆస్తిని కొంతకాలం క్రితం భార్య తన పేరున వ్రాయించుకుంది. చంపేతే ఆస్తి కూడా మనకే వస్తుందని ఇద్దరు కలిసి పథకం ప్రకారం ఈనెల 7న సలీమా నెల్లూరుకు వెళ్ళింది. వాట్సాప్ కాల్ చేసి ఈరోజు తన భర్తను చంపాలని గౌస్ కు చెప్పింది. రాత్రి 2.30 గంటలకు బ్లౌజ్ వేసుకుని కత్తి వచ్చిన గౌస్ కరీం ను పదునైన కత్తితో గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. హత్యకు ఉపయోగించిన కత్తి బట్టలు చెప్పులను దారిలో పొదల్లో పడేశాడు. మృతుని తమ్ముడు హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. మొదట మృతుని భార్యను అదుపులోకి తీసుకొని విచారించగా




అసలు విషయం బయటపడింది మృతుని భార్యను ఆమె ప్రియుడు గౌస్ ను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి బట్టలు చెప్పులను స్వాధీనం చేసుకున్నారు. కేసును చేయించిన సిఐ అశోక్ రెడ్డి ఎస్సై వెంకట్ రెడ్డి వారి సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# ఉపాధ్యాయుల క్రికెట్ సమరం.. హుజూర్‌నగర్‌దే పైచేయి

**పిఆర్సీ అమలు, జూనా సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఏ ల సాధన కోసం ఉపాధ్యాయుల స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్**



**కోదాడ, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**
పిఆర్సీ అమలు, సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఏ లను వెంటనే మంజూరు చేయాలనే డిమాండ్ల సాధనకు ఉపాధ్యాయుల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు క్రీడాస్ఫూర్తిని చాటేందుకు కోదాడలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల ఉపాధ్యాయుల మధ్య స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. కోదాడ క్రికెట్ అకాడమీ గ్రౌండ్‌లో జరిగిన ఈ పోటీలో హుజూర్‌నగర్ టీచర్స్ జట్టు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల విద్యాధికారి మహమ్మద్ సలీం షరీఫ్, పిఆర్టియు టిఎస్ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు ఉపాధ్యాయుల్లో స్నేహభావం, ఐక్యత, క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయనిపేర్కొన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీనునాయక్, టిఎస్ సిపిఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు లక్కపాక ప్రవీణ్, పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పిన్ని మధు, కోదాడ నియోజకవర్గ కెప్టెన్ షేక్ జబ్బార్, హుజూర్‌నగర్ నియోజకవర్గ కెప్టెన్ నూక కుతోటి శ్రీను,పిఆర్టియు టిఎస్ మేళ్లచెరువు అధ్యక్షులు నాగల నరసింహారెడ్డి, కోదాడ మండల అధ్యక్షులు సాదె లక్ష్మీనారాయణ, చింతలపాలెం అధ్యక్షులు దొంగరి లక్ష్మీనారాయణ, కోదాడ మండల ప్రధాన కార్యదర్శి పిడమర్తి అంకులయ్య, మునగాల ప్రధాన కార్యదర్శి సుల్తాని శంకర్, కోచ్ సిద్ధిక్‌తో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బాధ్యులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ జట్ల మధ్య ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లో హుజూర్‌నగర్ టీచర్స్ జట్టు విజయం సాధించింది. విజేత జట్టును నిర్వాహకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందించారు.

## తెలంగాణ మున్నూరు కాపు జేపీసీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా యర్రా అప్పారావు నియామకం

**ఖమ్మం మీడియా టుడే:**



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా యర్రా అప్పారావు ఏకగ్రీవంగా నియమితుల య్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ నియామక ఉత్తర్వులు ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా యర్రా అప్పారావును ఏకగ్రీవ ఎంపిక పట్ల మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో ఖమ్మం జిల్లాలో మున్నూరు కాపు జేఏసీ మరింత బలోపేతం చేసేందుకు కృషి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యర్రా అప్పారావుకు పలువురు నాయకులు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ దిగుమతి శాఖ సభ్యులు మరియు మున్నూరు కాపు ప్రతినిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమించిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్ కు యర్రా అప్పారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.. కాపు సామాజిక అభివృద్ధి కోసం అదేవిధంగా ఐక్యత, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## గుంతల మయంగా మారిన రహదారి

### నత్తనడకన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు

**కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 13 :**



స్థానిక 16 వార్డులో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగా సాగుతుండటంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి కొంద్రు చైతన్య అంజి గారు పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ కోసం తవ్విన గుంతలను సరిగ్గా పూడ్చకపోవడంతో రహదారి మొత్తం గుంతల మయంగా మారింది.ఇప్పటికే ఈ దారిలో ప్రయాణిస్తున్న పలు ద్విచక్ర వాహనాలు గుంతల్లో పడి ప్రమాదాలకు గురయ్యాయి. రానున్న రోజుల్లో హిందువుల పెద్ద పండుగ అయిన వినాయక చవితి వేడుకలు ఉన్నాయి. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపనకు, అనంతరం జరిగే నిమజ్జన ఊరేగింపులకు ఈ దారి అత్యంత కీలకం. రోడ్డు పరిస్థితి ఇలాగే ఉంటే నిమజ్జన సమయంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్పందించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, పండుగ లోపు రహదారిని తాత్కాలికంగానైనా బాగు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## టీ.వీ.జీ సేన సేవలు అభినందనీయం

**ప్రజాసేవలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలి హైకోర్టు న్యాయవాది గిరిబాబు**

**2015 నేపాల్ భూకంప బాధితులకు భోజనం, వసతి కల్పించిన సేవలను గుర్తుచేసిన నేతలు**

**ఉప్పల్, సెప్టెంబర్ 13(మీడియా టుడే)**



:టీ.వీ.జీ సేన ఆధ్వర్యంలో తుల్లా వీరేందర్ గౌడ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో దేవేంద్ర ఫౌండేషన్ ద్వారా చేపట్టిన ప్రజాసేవా కార్యక్రమాలను గుర్తుచేశారు. ముఖ్యంగా 2015లో నేపాల్‌లో సంభవించిన భూకంపం సమయంలో బాధితులకు భోజనం, వసతి కల్పించిన టీ.వీ.జీ సేన బృందం సేవలను హైకోర్టు న్యాయవాది కొంద్రోన్పల్లి గిరిబాబు ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో టీ.వీ.జీ సేన మరిన్ని ప్రజా, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మరింత సేవ చేయాలని గిరిబాబు ఆకాంక్షించారు. అనంతరం తుల్లా వీరేందర్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు.

## చిగురుమామిడి నూతన PACS చైర్మన్, సభ్యులకు మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు



**చిగురుమామిడి మండల రిపోర్టర్: మీడియా టుడే , సెప్టెంబర్ 13**

హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలంలో ఇటీవల పాక్స్ చైర్మన్‌గా నియమితులైన చిట్టుమల్ల రవీందర్ తో పాటు నూతనంగా నియమితులైన సభ్యులు హైదరాబాద్‌లోని మంత్రి క్వార్టర్స్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన పాక్స్ చైర్మన్, సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి తమను బాధ్యతల్లోకి తీసుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన పాక్స్ చైర్మన్ చిట్టుమల్ల రవీందర్ తో పాటు సభ్యులను అభినందించారు. రైతుల సంక్షేమం, సహకార రంగం బలోపేతం కోసం సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. పాక్స్ ద్వారా రైతులకు అవసరమైన సేవలు మరింత మెరుగ్గా అందేలా కృషి చేయాలని, రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపాలని మంత్రి ఆకాంక్షించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రైతుల అభివృద్ధి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సహకార సంఘాలు కీలక పాత్ర పోషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# 1000 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీల అమలు

**సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు.. తెలంగాణ భవిష్యత్తుపై రేవంత్ సర్కార్ ఫోకస్**

**సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నాం: ప్రశాంత్ కుమార్ రెడ్డి.**




నారాయణపేట, సెప్టెంబర్ 13 మీడియా టుడే, ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకుందని, ఈ కాలంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట సీవీఆర్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, రైతు భరోసా కింద సుమారు రూ.36 వేల కోట్లు, సన్నధాన్యానికి రూ.500 బోనస్ అందించామని తెలిపారు. గత యాసంగిలో 81.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, వ్యవసాయ రంగానికి భారీగా నిధులు కేటాయించామని చెప్పారు.నారాయణపేట--మక్తల్--కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సుమారు రూ.4,800 కోట్లతో చర్యలు చేపట్టామని, దీనివల్ల లక్ష హెక్టారాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోయే వారికి ఎకరాకు రూ.20 లక్షల వరకు పరిహారం అందిస్తున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేసిందని, ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పారు. కొత్త పెన్షన్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని, ఇందిరమ్మ ఇళ్లకు ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో పాటు ఆర్టీసీకి ప్రభుత్వం సుమారు రూ.11 వేల కోట్లను అందించిందన్నారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి వారిని స్వయం ఉపాధి దిశగా తీసుకెళ్తున్నామని తెలిపారు.యువతకు 72 వేలకుపైగా ఉద్యోగ నియామకాలు చేపట్టామని, మెగా డీఎస్సీ ద్వారా సుమారు 10 వేల మంది ఉపాధ్యాయులను నియమించామని చెప్పారు. మరో 10 వేల ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ కొనసాగుతోందన్నారు ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని, రూ.2,700 కోట్లతో 2,000 పడకల కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద రోగులకు పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. తెలంగాణలో 53 అంశాలతో సమగ్ర కుల, సామాజిక, ఆర్థిక సర్వే నిర్వహించి సామాజిక న్యాయానికి బాటలు వేశామని ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.విద్యారంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు డైట్ ఛార్జీలు పెంచామని చెప్పారు. డ్రగ్స్, ఆహార కల్తీపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు.ఫ్యూచర్ సిటీ ద్వారా భారీ పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు 350కి పైగా కంపెనీలతో ఎంవోయూలు కుదిరాయని తెలిపారు. నారాయణపేట జిల్లాలో రహదారులు,వైద్య సదుపాయాలు, స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా కోసం అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని రాబోయే రెండున్నరేళ్లలో పూర్తి చేస్తామని, ప్రజల సహకారంతో తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు.సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షులు శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. సలీం, అధికార ప్రతినిధి సంతోష్, జిల్లా కోశాధికారి మనోహర్ ప్రసాద్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులుఎండి. గౌస్, మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప,మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్, పళ్ళ అనిల్, యూసుఫ్ తాజ్, శ్యామ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తాం

**- చైర్‌పర్సన్ సమత వెంకట్‌రెడ్డి - పామేన వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**



**చేవెళ్ల, సెప్టెంబర్ 13(మీడియా టుడే):**

స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి అన్నారు. పామేన వార్డులో కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సమత వెంకట్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సమత వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులకు రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. వార్డులో 481 స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానన్నారు. వార్డు అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు ఫరిన్ ఖదీర్ పాషా, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ టెక్కులపల్లి శ్రీనివాస్ యాదవ్, విజయ్, ధవల్గారి నరేందర్ రెడ్డి, యాదయ్య గౌడ్, ప్రశాంత్, సాయి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజ లందరూ ఆరోగ్యాలు సుఖసంతోషాలుఐశ్వర్యాలతోతులతూగుతుండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్13**



విఘ్నేశ్వరుని ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావ రణంలో, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతని స్తూనిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పర్యావరణానికి హాని కలిగించని మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి పూజించాలని సూచించారు.వినాయక మండపాల నిర్వాహకులు నిబంధనల ప్రకారం నిర్వహిం చాలని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, మత సామరస్యాన్ని కాపాడుతూ ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు. నవ రాత్రులు,నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.పోలీస్, అగ్నిమాపక,మున్సిపల్, పంచాయతీ రాజ్, దేవాదాయ, ఇరిగేషన్,విద్యుత్తు తదితర శాఖలు సమన్వ యంతో ఉత్సవాలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.జిల్లా ప్రజలందరూ జిల్లాయంత్రాంగం మార్గదర్శకాలను పాటిస్తూ భక్తి, భద్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ వినాయక చవితి ఉత్సవాలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ ఆకాంక్షించారు.

## చిట్యాల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**భూపాలపల్లి/ చిట్యాల మీడియా టుడే సెప్టెంబర్ 13**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవలే బదిలి పై చిట్యాల సర్కిల్ బాధ్యతలు తీసుకున్న వై సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల,జిల్లా నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ మండల యూత్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్ టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచ్ కొడారి అశోక్ మాజీ సర్పంచ్ చిలుకల రాయకోమురు కొక్కుల సదానందం మాజీ పాక్స్ వైస్ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఉప సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు ముద్దన నాగరాజు నర్రా శివరామ కృష్ణ అల్లం రాజు బుర్ర మల్లేష్ గాజే శంకరయ్య ఏకు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఎంఈఓ ఆరే ధర్మారెడ్డికి ప్రముఖుల నివాళులు




**సూర్యాపేట,సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**

ఆత్మకూర్ (ఎస్) మండల పరిధిలోని కందగట్ల గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈఓ ఆరే ధర్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ సందర్భంగా ఆదివారం కందగట్లలో నిర్వహి ంచిన సంతాప కార్యక్ర మంలో పలువురు ప్రముఖులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, ఏఐసీసీ సభ్యులు రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, చవిటి వెంకన్న, నంద్యాల దయాకర్‌రెడ్డి తదితరులు ధర్మారెడ్డి సేవలను స్మరించుకున్నారు.ఉపాధ్యాయ వృత్తిలో ధర్మారెడ్డి అందించిన సేవలను వారు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మీడియా టుడే

సోమవారం, సెప్టెంబర్ 14, 2026

## తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి రాష్ట్రం మాజీ మంత్రి సుద్దాల దేవయ్య



**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , సెప్టెంబర్ 13**

కంది కట్కూర్ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దోమ్మటి నర్సయ్య 2 రోజులు క్రిందట మరణించగా అదే గ్రామానికి చెందిన తూటి శ్రీహరి మరణించగా వారి కుటుంబాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీమంత్రి సుద్దాల దేవయ్య ఆదివారం పరామర్శించారు ఈ కార్యక్రమంలో సుద్దాల గౌతం దామెర సత్యం అన్నాడి నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ అమర్ ఎర్రోజు కిషన్ గజ బీంకర్ ఎల్లోజి తూటి పరుశురాం తదితరులు పాల్గొన్నారు

## కోమటికుంటలో మంచినీటి సమస్యకు చెక్

**కొత్త బోరు మోటార్ ప్రారంభం ఏఐసీసీ సభ్యులు సర్వోత్తం రెడ్డి..**




**సూర్యాపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే)**

ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.ఆదివారం పట్టణంలోని 2వ వార్డు కోమటికుంటలో మంచినీటి సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన కొత్త బోరు మోటార్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే మూడు బోర్లు ఉన్నప్పటికీ తక్కువ నీరు రావడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త బోరును 60 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్‌కు అనుసంధానం చేసి నిత్యం తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా మరో 700 మీటర్ల పైప్‌లైన్ ఏర్పాటు చేసి మరింత మందికి నీటిని అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.మంచినీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నామని సర్వోత్తమ్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తన్వీర్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్‌రెడ్డి, చిలుముల సునీల్‌రెడ్డి, బానోత్ సైదులు, ఆత్మకూర్(ఎస్) మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు రామచంద్రారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, తంగేళ్ల కరుణాకర్‌రెడ్డి, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, జమండ్ల సత్యనారాయణరెడ్డి, మొగదాల లక్ష్మణ్‌గౌడ్, నాగు నాయక్, భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మృతి.. భర్తపై కేసు

**భర్త వేధింపులే కారణమని మృతురాలి బంధువు ఫిర్యాదు**





**వరంగల్/గీసుగొండ, సెప్టెంబరు 13, (మీడియా టుడే):**

వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ధర్మారం గ్రామంలో ఓ వివాహిత మృతి చెందింది. భర్త వేధింపులే ఘటనకు కారణమని ఆరోపిస్తూ మృతురాలి బంధువు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు భర్తపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిశా రాష్ట్రం పూరీ జిల్లా అస్తరంగ మండలం రిసోల్ గ్రామానికి చెందిన దిలీప్ మహంతి (43) తన మేనకోడలు మిల్లీ బిస్వాల్ (21)ను గుప్తేశ్వర్ బిస్వాల్‌కు ఈ ఏడాది జూన్ 14న పూరీ శ్రీ జగన్నాథ దేవాలయంలో వివాహం జరిపించారు. వివాహం అనంతరం దంపతులు వరంగల్‌కు వచ్చి గీసుగొండ మండలం ధర్మారం గ్రామంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. గుప్తేశ్వర్ తన భార్యపై అనుమానం వ్యక్తం చేస్తూ తరచూ వేధించేవాడని, మానసికంగా ఇబ్బందులకు గురిచేసేవాడని దిలీప్ మహంతి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నెల 8న మిల్లీ తన తల్లికి ఫోన్ చేసి భర్త తనను వేధిస్తున్నాడని, తనకు భార్య అవసరం లేదని, ఇంటి నుంచి వెళ్లిపోవాలని లేదా చనిపోవాలని చెబుతున్నాడంటూ ఏడుస్తూ తెలిపినట్లు పేర్కొన్నారు.ఈ నెల 12న తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గుప్తేశ్వర్ మిల్లీ తల్లికి ఫోన్ చేసి ఆమె మృతి చెందినట్లు సమాచారం ఇచ్చినట్లు ఫిర్యాదులో తెలిపారు. అనంతరం 13న మృతురాలి కుటుంబ సభ్యులు ధర్మారం గ్రామానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. భర్త అనుమానం, వేధింపులే కారణంగానే మిల్లీ మృతి చెందినట్లు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు గీసుగొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీల హక్కుల సాధనకు కృష్ణయ్య పోరాటమే స్ఫూర్తి

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి**



**సూర్యాపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**

బీసీల హక్కుల సాధన కోసం ఆర్. కృష్ణయ్య చేస్తున్న పోరాటం స్ఫూర్తిదాయకమని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేష్ చారి మాట్లాడుతూ, బీసీల హక్కులు, పేద విద్యార్థుల సంక్షేమం కోసం కృష్ణయ్య నాలుగు దశాబ్దాలుగా నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కోసం ఆయన చేసిన పోరాటం ఫలితంగా అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.ఈ పథకం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి డాక్టర్లు, ఇంజినీర్లుగా ఎదిగారని అన్నారు.బీసీ గురుకులాలు, హాస్టళ్ల ఏర్పాటు, ఉద్యోగాలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృష్ణయ్య చేసిన పోరాటం అభినందనీయమన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేస్తున్న కృషి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు.కృష్ణయ్య ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించి బీసీల హక్కుల కోసం మరింతకాలం పోరాడాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు మొదల విజయ్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా నాయకులు ఉమేష్, రేవంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో శరత్ నాయక్

**స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమైన ఓయూ విద్యార్థి నాయకుడు.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**

ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సూర్యాపేట జిల్లాకు చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు, తెలంగాణ గిరిజన శక్తి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర శరత్ నాయక్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించారు.గత 13 సంవత్సరాలుగా విద్యార్థి నాయకుడిగా విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై పలు ఉద్యమాల్లో కీలకంగా పాల్గొన్నట్లు శరత్ నాయక్ తెలిపారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు, గిరిజన రిజర్వేషన్ల పెంపు, ఉద్యోగ నోటిఫికేషన్లు, నిరుద్యోగుల హక్కులు, ఆర్టీసీ కార్మికుల సమస్యలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల రాజ్యాంగ హక్కుల కోసం పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నో కేసులు ఎదురైనా ప్రజా సమస్యలపై పోరాటాన్ని కొనసాగించానని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరుతూ ఉద్యమాలు చేస్తున్నట్లు చెప్పారు.శరత్ నాయక్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్సీ (ఆర్గానిక్



కెమిస్ట్రీ), ఎంఎస్సీ (ఫోరెన్సిక్ కెమిస్ట్రీ), ఎంలిబ్, ఎంఏ (లింగ్విస్టిక్స్) పూర్తి చేసి, ప్రస్తుతం ఎల్‌ఎల్‌బీ చదువుతున్నట్లు తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను శాసనమండలిలో నిరంతరం ప్రశ్నిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని శరత్ నాయక్ పేర్కొన్నారు.

# నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని సింగరేణి అధికారులు

**నిరసన వ్యక్తం చేసిన కాంట్రాక్టు కార్మికులు -రోడ్డుకు మరమత్తులు చేపట్టాలని డిమాండ్**

**ఓసి త్రీ ప్రధాన రహదారి బురద మాయం**

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 13**

మండలంలోని పరశురాంపల్లి గ్రామ పరిధిలోని ఓసీత్రీ ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారింది. దీంతో ఓసి లో పనిచేసే కార్మికులు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కార్మికులు వాల్వో డ్రైవర్స్ షేవల్ ఆపరేటర్స్ హెల్పర్స్ బ్లాస్టింగ్ కార్మికులు నిత్యం ఉద్యోగ రీత్యా సింగరేణి కంపెనీ నిర్వహిస్తున్న ఓసిత్రీ లోకి పనికి వెళ్లి వస్తున్నప్పుడు రోడ్డు వెంట తరచూ ప్రమాదాలు జరుగుతున్న సింగరేణి అధికారులు పట్టించుకోవడంలేదని కార్మికులు ఆరోపించారు. ఈ



సందర్భంగా ఓసిత్రీ ప్రైవేట్ యూనియన్ అధ్యక్షులు మాచర్ల కనకయ్య మాట్లాడుతూ ఎన్ని సార్లు సింగరేణి అధికారులకు మొరపెట్టుకున్నా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులకు మా బాధలు పట్టడం లేదని సింగరేణి అధికారులకు బొగ్గు ఉత్పత్తి పైనే దృష్టి సారిస్తున్నారని మా పరిస్థితిని అర్థం చేసుకోవడం లేదని ఆయన అన్నారు. ప్రైవేట్ కార్మికుల సంక్షేమం గాలికి వదిలేశారని అన్నారు. ఓసి త్రీ ప్రధాన రహదారికి మరమ్మతులు చేయకపోతే ఓసిత్రీ లో వాహనాలను అక్కడికక్కడే నిలిపివేస్తామని ఆయన హెచ్చరించారు.

# మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం

**వినాయక మండపాల వద్ద పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**

**మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

**సూర్యాపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందస్తు చర్యలు తీసుకుంటేనే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్‌ను అందించగలమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.వినాయక చవితిని పురస్కరించుకొని ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో మట్టి వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీఓపీ విగ్రహాలు, రసాయన రంగుల వినియోగంతో నీరు కలుషితమయ్యే అవకాశముందని, ప్రజల ఆరోగ్యంపైనా ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి ఒక్కరూ పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి వినాయక చవితిని జరుపుకోవాలని సూచించారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రతి వార్డుకు రెండు చొప్పున ఐదు అడుగుల మట్టి విగ్రహాలతో పాటు కాలుష్య నియంత్రణ మండలి అందించిన చిన్న మట్టి విగ్రహాలను కలిపి మొత్తం 1,000 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.వినాయక మండపాల వద్ద పారిశుద్ధ్య నిర్వహణపై నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.మండపాల పరిసరాల్లో చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయాలని, చెత్త సేకరణకు వచ్చే మున్సిపల్ ట్రాక్టర్ సిబ్బందికి అందజేసి వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు.భక్తిశ్రద్ధలతో పాటు పరిశుభ్రమైన వాతావరణంలో పండుగను నిర్వహించాలని కోరుతూ ప్రజలకు వినాయక చవితి



శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ ప్రణయ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలపై పోలీసుల పటిష్ఠ నిఘా

**- లాడ్జీలు, ధాబాల్లో ఆకస్మిక తనిఖీలు**

**- నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై పలు కేసులు నమోదు చేసిన ఏ ఎస్పీ.**



**భైంసా సెప్టెంబర్ 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు అధికారులు ప్రత్యేక ముందస్తు చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భైంసా ప్రాంతంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా లాడ్జీలు, ధాబాలను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భైంసా ఏఎస్పీ ఆకస్మికంగా ధాబాలను సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. లాడ్జీలు, ధాబాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, అసాధారణ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలపై నిర్లక్ష్యం వహించరాదని సూచించారు.గణేష్ ఉత్సవాల నేపథ్యంలో ఉదయం నిర్వహించిన ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా పోలీసులు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వాహనాలపై తనిఖీలు చేపట్టారు. మైనర్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, ట్రిపుల్ రైడింగ్‌తో పాటు ఇతర ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారు.నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. గణేష్ ఉత్సవాల సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్, పోలీసు నిబంధనలు పాటించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని పోలీసులు సూచించారు.

# సేవా సంకల్ప్ అభియాన్ చిన్నంబావి మండల కార్యా శాల

### సేవా సంకల్ప అభియాన్లో నెలరోజుల పాటు వివిధ సేవా కార్యక్రమాలు

**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 13**



చిన్నంబావి మండల పరిధిలో సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం చిన్నంబావి మండల అధ్యక్షుడు బొగ్గు కుర్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీజన్మదిన పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీఆధ్వర్యం లో”సేవా సంకల్ప అభియాన్” కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సేవా సంకల్ప అభియాన్ కన్వీనర్ నాగేందర్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ముఖ్య అతిథి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ చేపట్టిన సంకల్ప అభియాన్ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలనిపిలుపునిచ్చారు. ఈనెల 17 వ తేదీ నుండి అక్టోబర్ 17వ తేదీ వరకు నెల రోజులపాటు ప్రజాసేవ, సామాజిక సేవ, సంక్షేమం తదితర అంశాల కు సంబంధించిన వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు కార్యచరణ రూపొందించునున్నాయి ప్రధానమంత్రినరేంద్ర మోడీ నాయకత్వం లో దేశం సాధిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకి మరింత చెరువు కావడమేఈ అభియాన్ అని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుబొగ్గకురుమయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారి శ్రీధర్ రెడ్డి సంపత్ సేవా సంకల్ప అభియాన్ కో కన్వీనర్ గోపాల్ నాయుడు నాయకులు వెంకటయ్య. గోపాల్. నారాయణ. భగవంతు. ఆంజనేయులు లింగస్వామి. టైలర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ హక్కుకు మంగళం పంచాయతీ సెక్రటరీ దౌర్జన్యం!

### బానోజీపేట130 రోజులు దాటినా దక్కని సమాచారం

### తప్పుడు పత్రాలతో దాటవేత... -గుండాలతో బాధితుడికి బెదిరింపులు

### కలెక్టర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి స్పందించి తక్షణమే టెర్మినేట్ చేయాలని గ్రామస్తుల డిమాండ్



**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి సెప్టెంబర్ 13(మీడియా టుడే న్యూస్ )**

”సమాచార హక్కు చట్టం పారదర్శక పాలనకు బాటలు వేస్తుంటే... ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి దాన్ని తుంగలో తొక్కడం” నర్సంపేట మండలం బానోజీపేట గ్రామంలో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ?వివరాల్లోకి వెళ్తే:?బానోజీపేట గ్రామానికి చెందిన భూషబోయిన ప్రవీణ్ అనే పౌరుడు గ్రామపంచాయతీ పరిధిలోని నిధులు, పనుల వివరాలపై సమాచార హక్కు చట్టం (ఞ× 2005) కింద 30/04/2026న దరఖాస్తు చేసుకున్నారు. చట్ట ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సి ఉండగా, 130 రోజులు గడిచినా సమాధానం ఇవ్వకపోవడంపై పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం స్పష్టమవుతోంది.?గతంలో ఈ విషయమై ఎంపీడీవో (వీణా) సదరు సెక్రటరీకి షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ, ఆమె వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో బాధితుడు సమాచార హక్కు కమిషన్‌ను ఆశ్రయించగా, సెప్టెంబర్ 15న విచారణకు హాజరుకావాలని కమిషన్ నుంచి ఆదేశాలు వచ్చాయి.?అవినీతిని దాచేందుకే తప్పుడు సమాచారం??కమిషన్ నోటీసుల నేపథ్యంలో సెక్రటరీ పంపిన సమాచారంలో అడిగిన దానికి కాకుండా, అసలు సంబంధం లేని వివరాలు పంపి దరఖాస్తుదారుడిని తీవ్రంగా తప్పుదోవ పట్టించారు. పంచాయతీ నిధుల్లో జరిగిన భారీ అవినీతి బయటపడుతుందనే భయంతోనే తప్పుడు సమాచారం ఇచ్చారని స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.?బెదిరింపులు -- ప్రజాపాలనపై ప్రశ్నలు:?సమాచారం అడిగిన బాధితుడికి న్యాయం చేయాల్సింది పోయి, కొందరు గుండాలతో బెదిరింపులకు గురిచేస్తూ బ్లాక్‌మెయిల్ రాజకీయం చేస్తున్నారని బాధితుడు మరియు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. “ప్రజాపాలనలో సామాన్యుడికి న్యాయం జరిగేనా? అవినీతికి అడ్డాగా మారిన సెక్రటరీని రక్షించేది ఎవరు?” అని బానోజీపేట ప్రజలు ప్రశ్నిస్తున్నారు.?సస్పెన్షన్ కాదు... ఉద్యోగం నుంచి టెర్మినేట్ చేయాలి!?చట్టాన్ని తీవ్రంగా ఉల్లంఘిస్తూ, ప్రజాధనాన్ని అబ్యూజ్ చేస్తున్న సదరు గ్రామ పంచాయతీ సెక్రటరీని కేవలం సస్పెండ్ చేయడం కాదని, తక్షణమే ఉద్యోగం నుంచి టెర్మినేట్ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారికి స్థానిక పౌరులు, ప్రజాసంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి బాధితునికి పూర్తి సమాచారం ఇప్పించి, అవినీతి కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా షేక్ సైదులు నియామకం

**మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 13**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన షేక్ సైదులు ను యాదాద్రి భువనగిరి జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్ర తురక కాశ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు షేక్ సైదులు ను నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకం చేసిన రాష్ట్ర తురక కాశ సంక్షేమ సంఘం నాయకులకు జిల్లా యురేకా కాశీ సంక్షేమ సంఘం నాయకులకు మండల తురక కాశ సంక్షేమ సంఘం నాయకులకు మండల నాయకులకు జిల్లా తురక కాశి సంఘం సభ్యులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ తురక కాశ సంక్షేమ సంఘం అభివృద్ధికి తురక కాశ కమ్యూనిటీ సంక్షేమానికి తన వంతు బాధ్యతగా తురక కాశ సంక్షేమ సంఘం అభివృద్ధికి పాటుపడతానని ఈ యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కకాశ కమ్యూనిటీకి ఈ సందర్భంగా తెలిపారు. షేక్ సైదులు తురక కాశ సంక్షేమ సంఘం అభివృద్ధికి తన వంతుగా గతంలో మండల, జిల్లా బాధ్యత నిర్వర్తించాలని మొగిలిపాక గ్రామ ఉప సర్పంచ్ గా పదవి బాధ్యతలు నిర్వహిస్తూ తురక కాశ సంక్షేమ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా సంక్షేమ అభివృద్ధికి తోడ్పడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# కళాకారుల సమస్యలను పరిష్కరిస్తాం

### బహుజన రాజ్యాధికారం వచ్చిన తర్వాత అండగా నిలుస్తాం”

### జిల్లా కేంద్రంలో కళాకారుల సమావేశం”-టిఆర్పి జిల్లా అధ్యక్షులు-రవి పటేల్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి మీడియా టుడే సెప్టెంబర్ 13:**

జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ జిల్లా లోని సాంస్కృతిక కళాకారులు, కోలాటం, భజన కళాకారులు పెద్ద సంఖ్యలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు ఈ సందర్భంగా కళాకారులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సాంస్కృతిక కళలను నమ్ముకొని జీవిస్తున్న కళాకారులనుగతప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల సౌకర్యం, పెన్షన్, కళాకారుల భృతి, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. జిల్లాలోని దేవాలయాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో కళా ప్రదర్శనలకు స్థానిక కళాకారులకే ప్రాధాన్యత కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కళాకారులకు ఉపాధి అవకాశాలు పెంచడంతోపాటువారియొక్కకళలనుప్రోత్సహించేందు కు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.అనంతరం కళాకారులు రవి పటేల్‌ను ఉద్దేశించిభవిష్యత్తులో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే కళాకారుల సంక్షేమం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపడతారని ప్రశ్నించారు. రవి పటేల్ సమాధానమిస్తూబహుజన రాజ్యాధికారం సాధించిన తర్వాత కళాకారుల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కళలు, కళాకారులు తెలంగాణ సమాజానికి గర్వకారణమని, వారిప్రతిభను గుర్తించి వారికి తగిన గౌరవం, అవకాశాలు,సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.కళాకారుల సమస్యలను పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న దృష్టికి తీసుకెళ్లి, వారి కోసం ప్రత్యేకకార్యాచరణ రూపొందించేందుకు కృషి చేస్తామని రవి పటేల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాకారుల రాష్ట్ర నాయకులు కుడుముల




కుమార్,జాతీయ అధ్యక్షుడు వీరభద్ర స్వామి,రాష్ట్ర ఉపాధ్యక్షుడుచంద్రయ్య,జిల్లా అధ్యక్షుడు కుంట్ల ఉప్పలయ్య, మహిళాఅధ్యక్షురాలు రజిత కీసర,జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం లక్ష్మయ్య,జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం మహేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బందెర రవి,జిల్లా మహిళా అధ్యక్షురాలు కుడుముల రామతోపాటు జిల్లా కోలాటం, భజన కళాకారులు పాల్గొన్నారు.

# బోగిరి స్వప్న--బాలకృష్ణ దంపతుల గారాల పట్టి జన్మదిన వేడుకలు ఘనంగా!

### రంగురంగుల బెలూన్లు.. కేక్ కటింగ్.. కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల చిన్నారి పుట్టినరోజు వేడుకలు



**ఏటూరునాగారం, (మీడియా టుడే):**

ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బోగిరి స్వప్న--బాలకృష్ణ దంపతుల గారాల పుత్రిక జన్మదిన వేడుకలు అత్యంత ఆనందోత్సాహాల ఘనంగా నిర్వహించారు. తమ ముద్దుల కుమార్తె పుట్టినరోజును పురస్కరించుకుని కుటుంబ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి వేడుకలను సంతోషంగా జరుపుకున్నారు. చిన్నారి పుట్టినరోజు వేడుకలతో ఇంట్లో పండుగ వాతావరణం నెలకొంది.తమ గారాల పుత్రిక పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు చిన్నారిని అందంగా అలంకరించి, రంగురంగుల బెలూన్లు, ఆకర్షణీయమైన అలంకరణల వేడుకలను నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పుట్టినరోజు కేక్‌ను చిన్నారి కట్ చేయడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్నారి కేక్ కట్ చేసిన సమయంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు చప్పట్లతో శు భాకాంక్షలు తెలియజేస్తూ వేడుకలను మరింత సందడిగా మార్చారు. చిన్నారి చిరునవ్వులు, తల్లిదండ్రుల ఆప్యాయతలు, కుటుంబ సభ్యుల సంతోషం జన్మదిన వేడుకలు ఎంతో ప్రత్యేకంగా నిలిచాయి. తమ గారాల పుత్రిక ఎదుగుదలను చూస్తూ బోగిరి స్వప్న--బాలకృష్ణ దంపతులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమ కుమార్తె జీవితంలో ఈ పుట్టినరోజు మరపురాని మధుర జ్ఞాపకంగా నిలిచిపోవాలని ఆకాంక్షించారు.పుట్టినరోజు వేడుకల్లో కుటుంబ సభ్యులు చిన్నారితో కలిసి ఆనందంగా గడిపారు. బంధుమిత్రులు చిన్నారికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేస్తూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. చిన్నారి భవిష్యత్తు బంగారుమయం కావాలని, విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.తమ కుమార్తె పుట్టినరోజు వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు. చిన్నారి జీవితంలో ప్రతి పుట్టినరోజు ఇలాగే ఆనందాన్ని నింపాలని, ఆమె అడుగడుగునా విజయాలు సాధించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా బోగిరి స్వప్న--బాలకృష్ణ దంపతుల గారాల పట్టికి జన్మదిన శు భాకాంక్షలు వెల్లువెత్తాయి. చిన్నారి చిరునవ్వులు ఎల్లప్పుడూ ఇలాగే వెలుగులు నింపాలని, జీవితాంతం ప్రేమానురాగాలు, ఆనందం, విజయాలతో వర్ధిల్లాలని మీడియా టుడే మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తోంది.హ్యాపీ బర్త్‌డే చిన్నారి! నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలి!

# సిర్పల్లి శివారులో చిరుత సంచారం

### - లేగదూడపై దాడి చేసింది చిరుతేనని సీసీ కెమెరాలతో నిర్ధారణ

**నిర్మల్ సెప్టెంబర్ 13 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

సిర్పల్లి గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం అటవీ ప్రాంతంలో వన్యప్రాణి దాడిలో లేగదూడ మృతి చెందడంతో, దాడి చేసింది ఏ వన్యప్రాణి అన్నది నిర్ధారించేందుకు అటవీ అధికారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. కెమెరాల్లో నమోదైన దృశ్యాలను పరిశీలించగా లేగదూడపై చిరుతపులి దాడి చేసినట్లు నిర్ధారణ అయినట్లు నిర్మల్ ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా అటవీ అధికారులు ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో సంచరించే వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టవద్దని, వాటిని తరిమేందుకు లేదా పట్టుకునేందుకు ప్రయత్నించవద్దని స్పష్టం చేశారు. గ్రామాల పరిసరాల్లో చిరుత లేదా ఇతర వన్యప్రాణుల సంచారం కనిపించినా వెంటనే అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.అలాగే రైతులు, పశువుల యజమానులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పశువులకు వన్యప్రాణుల వల్ల ఏదైనా నష్టం వాటిల్లితే వెంటనే అటవీశాఖకు సమాచారం అందిస్తే, నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ రామకృష్ణారావు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజలు, పశువుల భద్రతకు అటవీశాఖ చర్యలు తీసుకుంటుందని




పేర్కొన్నారు. ఈపరిశీలనలోఎఫ్ఆర్ఓరామకృష్ణారావుతో పాటు సారంగాపూర్ ఉప అటవీ క్షేత్రాధికారి మొహమ్మద్ నజీర్ ఖాన్, ఔఔఖీ ప్రతినిధి హర్షవర్ధన్, ఎఫ్ఎస్ఓలు సంధ్య, సంతోష్, సుజాత, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# “మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించండి - పర్యావరణాన్ని కాపాడండి”

### శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ - బాపట్ల పుష్పలత

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 13:**



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించి భక్తిశ్రద్దలతో పూజించాలని శ్రీనిధి మహిళా ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ బాపట్ల పుష్పలత అన్నారు. హెచఎండిఏ సహకారంతో హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం( హైదరాబాద్ జిందాబాద్)మరియు శ్రీనిధి మహిళా ఫౌండేషన్ మరియు ప్రజాసంకల్పం స్వచ్ఛంద సంస్థ / ప్రజాసంకల్పం మీడియా ఆధ్వర్యంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు గత పది సంవత్సరాలనుండి మట్టి గణపతుల ఉచిత పంపిణి చేస్తున్నాము అని అన్నారు.రామంతాపూర్ చిన్నచెరువు కట్ట కింద భరత్ నగర్ క్రాస్ రోడ్డు లో మరియు ఆర్టీసి కాలనీలో మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించే విధంగా అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నాము అని అన్నారు. హెచ్ఎండిఏ ప్రతి సంవత్సరం ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేస్తున్నదని అన్నారు హైదరాబాద్ జిందాబాద్, హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం (ఎజఖీ) సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను ప్రతిష్టించడం వలన నగరంలో హుస్సేన్ సాగర్ మరియు చెరువులు కుంటలు కాలుష్యానికి గురవుతున్నాయని, పర్యావరణానికి హానికరం కాని మట్టి గణపతి విగ్రహాలనే ప్రతిష్టించాలని పిలుపు నిచ్చారు. నగరంలో వైభవంగా నిర్వహించుకొనే “వినాయక చవితి” పండుగ సందర్భంగా అందరూ ఇండ్లలోనూ, అపార్ట్‌మెంట్స్, కాలనీ, బస్తీలలో సామూహికంగాను మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్ రాలపల్లి కుసుమ మేడం,సరిత,ప్రజావాణి సంస్థ ఫౌండర్ ఎర్రం శ్రీనివాస్, రవీందర్ రావు, పోలిశెట్టి సత్యనారాయణ,ముదిగొండ శివ ప్రసాద్, సాయి వర్ధన్, మండల శివకుమార్, వెంకటేష్,బాపట్ల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క ఎమ్మెల్యే సత్యనారాయణ రావు ల చిత్ర పటానికి పాలాభిషేకం

**భూపాలపల్లి డెస్క్ మీడియా టుడే సెప్టెంబర్ 13:**

జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుల చిత్రపటానికి ఆదివారం గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో గణపురం గ్రామపంచాయతీ ఆవరణలో



గణపురం గ్రామ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, అప్పయ్య పల్లి సర్పంచ్ అనకాపల్లి రమేష్, ధర్మ రావు పేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ లతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని 2018లో ఉండబడిన జీవోను అమలు చేయడంతో సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు నిధులు నేరుగా గ్రామపంచాయతీకి అందెందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి సీతక్క,శాసనసభ్యులు సత్యనారాయణ రావుకు ప్రత్యేక కృతజ్ఞ అభినందనలు తెలుపుతూ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

## సొంత నిధులతో నూతన కమాన్ నిర్మాణం

**మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 13 (మీడియా టుడే):**
బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ కాలనీ నుంచి వెంకటేశ్వర స్వామి గుడి గుట్టకు వెళ్లే ప్రధాన రహదారిపై నూతన కమాన్ నిర్మించారు. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ గోక అనిరుధ్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన ఈ కమాన్‌ను ఆదివారం మహిళా కమిషన్ సభ్యురాలు శశికళ యాదవ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులు, స్థానికులకు స్వాగత సూచికగా కమాన్ నిలుస్తుందని, ప్రాంత అభివృద్ధికి ఇది ప్రతీకగా ఉంటుందని తెలిపారు. సొంత నిధులతో కమాన్ నిర్మించి స్థానిక అభివృద్ధికి సహకరించిన గోక అనిరుధ్ రెడ్డిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో బీరంగూడ గుట్ట ఈఓ దేవానందం, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, ప్రజలు, యువత, పాల్గొన్నారు.

## జిల్లెలగడ్డలో అదుపుతప్పి కల్వర్టును ఢీ కొట్టిన కారు. ప్రమాదం నుండి బయటపడ్డ వ్యక్తి



**మీడియా టుడే బ్యూరో సిద్దిపేట**
సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ గ్రామ అర్బన్ ఫారెస్ట్ సమీపంలో ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి జమ్మికుంటకు వెళ్తున్న ఒక కారు కల్వర్టును ఢీకొట్టగా నుజ్జు నుజ్జు అయింది. ఎయిర్ బెలూన్స్ ఓపెన్ కావడంతో ప్రాణాపాయం నుండి బయటపడ్డ వ్యక్తి. ఎల్కతుర్తి మెదక్ స్పెషల్ హైవే పై నిత్యం ప్రమాదాలు జరుగుతున్న అటు అధికారులు ఇటు కాంట్రాక్టర్లు పట్టించుకున్న పాపం పోలేదు ఇటీవల మంగళపల్లి శివారులో కారు బోల్తా పడి ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. పందిల్లా బ్రిడ్జి మరియు పోతారం (ం) . వంగర శివారులో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలని సమీప గ్రామ ప్రజలు వాహనదారులు కోరుతున్నారు

## నేడు సెప్టెంబర్ 14 హిందీ భాషా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం




**-జనగామ, పాలకుర్తి**
ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాష "మండలిస్" తర్వాతి స్థానం హిందీదే. మనదేశంలో హిందీ భాషది మొదటి స్థానమే. దేశంలో ఎక్కువ రాష్ట్రాలలో ప్రజలు మాట్లాడే భాష హిందీనే కావడం గమనార్హం. హిందీ జాతీయ భాషతో పాటు అధికారిక భాషగా గుర్తించబడింది. రాజభాషగా గుర్తింపు పొందిన హిందీ భాషతో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉండడంతో ప్రస్తుతం యువత నేర్చుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. రాజ్యాంగం గుర్తించిన భాషలలో హిందీకి స్థానం దక్కడం ఈ భాషా ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. హిందీ జాతీయ అంతర్జాతీయ భాషగా గుర్తింపు పొందింది. ప్రపంచ దేశాలలో 180 విశ్వవిద్యాలయాలలో హిందీ భాష పై అధ్యయనం పరిశోధనలు జరుగుతున్నాయి.

**నేడు జాతీయ భాష హిందీ దినోత్సవం**

**ప్రసారమాధ్యంలో హిందీకి సుస్థిర స్థానం**

దేశంలో సంస్కృత భాష సహకారంతో హిందీలో 8 లక్షల శబ్దాలను కొత్తగా ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14న హిందీ దివస్ దేశమంతటా ఘనంగా నిర్వహిస్తుంటారు. కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగాలలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో జనరల్ స్టడీస్ లో వచ్చే ప్రశ్నలు ఇంగ్లీష్ తో పాటు హిందీ భాషలో కూడా ఉంటాయి, ఇంగ్లీషులో అవగాహన లోపం ఏర్పడితే హిందీని బట్టి అర్థం చేసుకునే వీలు ఈ భాష తెలిసిన వారికి ఉంటుంది. హిందీ కోర్సులను అధ్యయనం చేయడం ద్వారా బోధన రంగంలోనే కాకుండా ఇతర వృత్తిపరమైన రంగాల్లో ఉపాధి పొందవచ్చు. భారత్ సంచార్ నిగాం, జాతీయ బ్యాంకులు న్యాయస్థానాలు జీవిత బీమా చట్టసభల్లో అనువాదకులుగా జర్నలిజం వంటి రంగాల్లో ఉద్యోగాలకు హిందీ భాషా పరిజ్ఞానం ఉపయోగపడుతుంది.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు

# ఈ నెల 19 న కోదాడలో పెద్ద ఎత్తున జాబ్ మేళా

**యువత జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**కోదాడ, సెప్టెంబర్ 13 (మీడియా టుడే)–:**
సమాజంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువత ఉన్నత చదువులు చదువుకొని ఎలాంటి ఉద్యోగం లభించక నిరుద్యోగంతో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, అందుకే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఈనెల 19 న కోదాడ పట్టణంలోని సి సి రెడ్డి కాన్వెంట్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లురాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపేర్కొన్నారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి కోదాడ సి సి కాన్వెంట్ లో ఈ నెల 19 న నిర్వహించే మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సింగరేణి కంపెనీ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా లో ఐటి, సేవా, నిర్మాణ, వాణిజ్య, ఫార్మారంగలకు చెందిన 250 నుండి 300 పై చిలుకు కంపెనీలు హాజరుకానుండగా, సుమారు 4000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు పక్కన ఉన్న ఖమ్మం జిల్లా నుండి నిరుద్యోగ యువత ఇట్టి ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే సూర్యాపేట కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల నుండి నిరుద్యోగులు అత్యధికంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:00 వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని ఇంటర్వ్యూలలో ఉద్యోగం సంపాదించిన వారికి వెంటనే ఆర్డర్స్ ఇవ్వబడుతాయని అన్నారు. గతేడాది అక్టోబరులో హుజుర్నగర్ లో నిర్వహించిన ఉద్యోగ మేళాకు అనూహ్యంగా 45 వేల మందికి పైగా నిరుద్యోగులు తరలిరావడంతో తీవ్ర రద్దీ నెలకొందని. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. అభ్యర్థుల తాకిడిని క్రమబద్ధీకరించేందుకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మూడు వేర్వేరు సమయ స్లాట్లుగా విభజించాలన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకుని తమకు కేటాయించిన సమయానికే రావాల్సి ఉంటుందన్నారు. సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, ఉమ్మడి నల్గొండ మరియు ఖమ్మం జిల్లాల నుంచి వచ్చేవారికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాబ్ మేళా ప్రాంగణం వద్ద 5 వేల నుంచి 10 వేల వరకు వాహనాలు నిలిపేందుకు వీలుగా భారీ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అభ్యర్థులతో పాటు వారి వెంట వచ్చే తల్లిదండ్రుల కోసం ఉచిత భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. జాబ్ మేళాలో 27 వేల ఉద్యోగాలు ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఆ అంకెలను చూసి అభ్యర్థులు భ్రమపడొద్దని స్పష్టం చేశారు. కేవలం ప్రకటనల ఆధారంగా కాకుండా, అభ్యర్థుల ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాల ఆధారంగానే పారదర్శకంగా ఎంపికలు జరుగుతాయని తెలిపారు. అన్ని అర్హతలు కలిగిన దాదాపు 3,000 నుంచి 4,000 మంది నిరుద్యోగులకు పక్కాగా ఉద్యోగ నియామక పత్రాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పైరవీలకు, సిఫార్సులకు తావులేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక నిర్వహణ కమిటీని నియమించినట్లు వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం నిరంతరం సమన్వయం చేసుకుంటూ మేళా సాఫీగా సాగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల యువతీ యువకులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవితకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు పది, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించిన వారు , అలాగే 2026 లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హత ఉంటుందని తెలిపారు మంత్రి తెలిపారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జాబ్ మేళా కు హాజరగు నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనదని క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఒక అభ్యర్థి అయిదు కంపెనీల ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని, ఉద్యోగం పొందిన యువతకు వెంటనే ఆర్డర్స్ ఇవ్వబడతాయని ప్రతి అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగులు సభ్యులు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. తదుపరి మంత్రి జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించి క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అభ్యర్థులకు ముందుగానే ఏ కంపెనీకి అర్హత ఉందో తెలిపే విధంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని అన్నారు.

అంతకుముందు మంత్రి సి సి రెడ్డి కాన్వెంట్ గ్రౌండ్ ను కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి స్టాల్స్, భోజన వసతి తదితర ఏర్పాట్ల గురించి మంత్రి పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,వివిధ కంపెనీల ప్రతినిధులు కోదాడ హుజూర్నగర్ తాసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 19 న కోదాడలో పెద్ద ఎత్తున జాబ్ మేళా.**

**రాష్ట్ర నీటి పారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రినలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి.**



**సూర్యాపేట, సెప్టెంబర్ 13 (మీడియా టుడే)**
సమాజంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, యువత ఉన్నత చదువులు చదువుకొని ఎలాంటి ఉద్యోగం లభించక నిరుద్యోగంతో కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని, అందుకే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఈనెల 19 న కోదాడ పట్టణంలోని సి సి రెడ్డి కాన్వెంట్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి కోదాడ సి సి కాన్వెంట్ లో ఈ నెల 19 న నిర్వహించే మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సింగరేణి కంపెనీ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళా లో ఐటి, సేవా, నిర్మాణ, వాణిజ్య, ఫార్మారంగలకు చెందిన 250 నుండి 300 పై చిలుకు కంపెనీలు హాజరుకానుండగా, సుమారు 4000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు పక్కన ఉన్న ఖమ్మం జిల్లా నుండి నిరుద్యోగ యువత ఇట్టి ఉద్యోగాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అలాగే సూర్యాపేట కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల నుండి నిరుద్యోగులు అత్యధికంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఉదయం 9 గంటల నుండి రాత్రి 9:00 వరకు ఇంటర్వ్యూలు ఉంటాయని ఇంటర్వ్యూలలో ఉద్యోగం సంపాదించిన వారికి వెంటనే ఆర్డర్స్ ఇవ్వబడుతాయని అన్నారు. గతేడాది అక్టోబరులో హుజూర్నగర్ లో నిర్వహించిన ఉద్యోగ మేళాకు అనూహ్యంగా 45 వేల మందికి పైగా నిరుద్యోగులు తరలిరావడంతో తీవ్ర రద్దీ నెలకొందని. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు. అభ్యర్థుల తాకిడిని క్రమబద్ధీకరించేందుకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మూడు వేర్వేరు సమయ స్లాట్లుగా విభజించాలన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకుని తమకు కేటాయించిన సమయానికే రావాల్సి ఉంటుందన్నారు. సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, ఉమ్మడి నల్గొండ మరియు ఖమ్మం జిల్లాల నుంచి వచ్చేవారికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాబ్ మేళా ప్రాంగణం వద్ద 5 వేల నుంచి 10 వేల వరకు వాహనాలు నిలిపేందుకు వీలుగా భారీ పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అభ్యర్థులతో పాటు వారి వెంట వచ్చే తల్లిదండ్రుల కోసం ఉచిత భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. జాబ్ మేళాలో 27 వేల ఉద్యోగాలు ఉన్నట్లు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఆ అంకెలను చూసి అభ్యర్థులు భ్రమపడొద్దని స్పష్టం చేశారు. కేవలం ప్రకటనల ఆధారంగా కాకుండా, అభ్యర్థుల ప్రతిభ, సాంకేతిక నైపుణ్యాల ఆధారంగానే పారదర్శకంగా ఎంపికలు జరుగుతాయని తెలిపారు. అన్ని అర్హతలు కలిగిన దాదాపు 3,000 నుంచి 4,000 మంది నిరుద్యోగులకు పక్కాగా ఉద్యోగ నియామక పత్రాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో ఎలాంటి పైరవీలకు, సిఫార్సులకు తావులేదని ఆయన తేల్చిచెప్పారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన ప్రత్యేక నిర్వహణ కమిటీని నియమించినట్లు వివరించారు. జిల్లా అధికార యంత్రాంగం నిరంతరం సమన్వయం చేసుకుంటూ మేళా సాఫీగా సాగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. ఉమ్మడి జిల్లాల యువతీ యువకులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవితకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు పది, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించిన వారు , అలాగే 2026 లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఈ జాబ్ మేళాలో పాల్గొనేందుకు అర్హత ఉంటుందని తెలిపారు మంత్రి తెలిపారు. కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ జాబ్ మేళా కు హాజరగు నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనదని క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని, ఒక అభ్యర్థి అయిదు కంపెనీల ఇంటర్వ్యూకు హాజరు కావచ్చని, ఉద్యోగం పొందిన యువతకు వెంటనే ఆర్డర్స్ ఇవ్వబడతాయని ప్రతి అవకాశాన్ని ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగులు సభ్యులు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. తదుపరి మంత్రి జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించి క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువత రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అభ్యర్థులకు ముందుగానే ఏ కంపెనీకి అర్హత ఉందో తెలిపే విధంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామని అన్నారు .అంతకుముందు మంత్రి సి సి రెడ్డి కాన్వెంట్ గ్రౌండ్ ను కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ జిల్లా అధికారులతో కలిసి పరిశీలించి స్టాల్స్, భోజన వసతి తదితర ఏర్పాట్ల గురించి మంత్రి పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు,వివిధ కంపెనీల ప్రతినిధులు కోదాడ హుజూర్నగర్ తాసిల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## భారతీయులందరినీ ఏకం చేసి ఐక్యత పెంచేది హిందీ భాష



హిందీ భాష పై ఉన్న ప్రేమ, అభిమానంతో హిందీ నేర్చుకుని హిందీ పండిట్ శిక్షణ తీసుకున్నాను. హిందీ భాష నేర్చుకోవడంతో ఇంగ్లీష్ మరియు ఇతర భారతీయ భాషలు మరాఠీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ నేర్చుకోవడం సులభం అయింది. ఇతర భాషల సాహిత్యాన్ని, కథలను, కథనాలను తెలుగులోకి, తెలుగులో పురస్కారాలు సాధించిన కొన్ని పుస్తకాలను ఇతర భాషల్లోకి అనువాదం చేయగలుగుతున్నాను. హిందీ భాష వికాస సమితి ఏర్పాటు చేసి భాషా ప్రాముఖ్యత పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాను. దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఏర్పాటు చేసి విద్యార్థులకు హిందీ భాషలో ఉన్నత విద్యను అందిస్తున్నాను. పాఠశాలల్లో హిందీ పండిట్ లో కొరత వలన విద్యార్థులు హిందీ పై పట్టు సాధించలేకపోతున్నారు. గూడూరు లెనిన్ఎం.ఎ. హెచ్ పి టీ. హిందీ భాష వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పాలకుర్తి.

# హబ్సిగూడ 'యోధ' అపార్ట్‌మెంట్‌పై ప్రశ్నల వర్షం!

## - ఓసీ జారీ అయిందా? లేకుండానే ఫ్లాట్లలో నివాసం ఎలా

- దాదాపు 20 ఫ్లాట్లు.. ఒకే విద్యుత్ మీటర్‌పై రూ.20--30 వేల బిల్లు ఎలా
- నీటి కనెక్షన్‌కు ఏ పత్రాలు ఆధారం?.. లిఫ్ట్ విద్యుత్ సరఫరాపైనా సందేహాలు
- జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల రికార్డుల్లో అసలు వివరాలేమిటి





**మేడ్చల్ బ్యూరో సురేష్ ఇడపాక, హబ్సిగూడ, సెప్టెంబర్ 13(మీడియా టుడే)** : హబ్సిగూడ జేఎస్ఎన్ కాలనీలోని 'యోధ' అపార్ట్‌మెంట్ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. దాదాపు 20 ఫ్లాట్లు ఉన్న ఈ భవనానికి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) జారీ అయిందా? లేదా? అన్న అంశంపై స్పష్టత లేకుండానే కొన్ని ఫ్లాట్లలో కుటుంబాలు నివాసం ఉంటున్నట్లు స్థానికుల నుంచి సమాచారం అందుతోంది. దీంతో భవన నిర్మాణ అనుమతులు, ఓసీ, నీటి, విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన అంశాలపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఓసీ జారీ అయిందా?**

భవన నిర్మాణానికి ఏ అనుమతులు మంజూరయ్యాయి? ఆమోదిత ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరిగిందా? ఓసీ కోసం దరఖాస్తు చేశారా? చేసి ఉంటే దాని ప్రస్తుత స్థితి ఏమిటి? ఓసీ జారీ కాకముందే భవనంలో నివాసం కొనసాగుతున్నట్లయితే అందుకు సంబంధించిన నిబంధనలు ఏమిటి? అన్న విషయాలపై జీహెచ్ఎంసీ అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.భవనాన్ని అధికారులు ఎప్పుడైనా తనిఖీ చేశారా? నిర్మాణంలో ఏవైనా తేడాలు లేదా ఉల్లంఘనలు గుర్తించారా? నోటీసులు జారీ చేశారా? అన్న వివరాలను అధికారిక రికార్డుల ఆధారంగా వెల్లడించాల్సి ఉంది.

**నీటి కనెక్షన్ ఎలా వచ్చింది?**

భవనంలో కుటుంబాలు నివాసం ఉంటున్న నేపథ్యంలో నీటి కనెక్షన్ అంశం కూడా ప్రశ్నార్థకంగా మారింది. దాదాపు 20 ఫ్లాట్లకు నీటి సరఫరా కోసం కనెక్షన్ ఎప్పుడు మంజూరైంది? ఏ కేటగిరీలో ఇచ్చారు? కనెక్షన్ మంజూరు సమయంలో భవన నిర్మాణ అనుమతులు, ఓసీ లేదా ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించారా? అన్న ప్రశ్నలకు వాటర్ వర్క్స్ అధికారులు సమాధానం ఇవ్వాల్సి ఉంది.నీటి కనెక్షన్‌కు సంబంధించిన దరఖాస్తు, మంజూరు పత్రాలు, కనెక్షన్ నంబర్, కేటగిరీ తదితర వివరాలను అధికారులు పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

**దాదాపు 20 ఫ్లాట్లు.. మీటర్ ఒక్కటేనా?**

అపార్ట్‌మెంట్‌లో ప్రస్తుతం సుమారు ఐదు ఫ్లాట్లలో కుటుంబాలు నివసిస్తున్నట్లు సమాచారం. అయితే భవనానికి ఒకే విద్యుత్ మీటర్ ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఆ మీటర్‌కు నెలకు సుమారు రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు విద్యుత్ బిల్లు వస్తున్నట్లు సమాచారం. అదే విద్యుత్ సరఫరా నుంచి లిఫ్ట్ కూడా పనిచేస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.ఇది వాస్తవమైతే.. దాదాపు 20 ఫ్లాట్లకు ఎన్ని విద్యుత్ కనెక్షన్లు మంజూరయ్యాయి? ప్రస్తుతం ఉన్న మీటర్ ఏ కేటగిరీకి చెందినది? ఒకే మీటర్ ద్వారా పలు ఫ్లాట్లకు విద్యుత్ సరఫరా జరుగుతోందా? లిఫ్ట్‌కు కూడా అదే కనెక్షన్ నుంచి విద్యుత్ వినియోగిస్తున్నారా? అన్న అంశాలపై విద్యుత్ అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.నెలకు రూ.20--30 వేల వరకు బిల్లు నమోదవుతున్నట్లయితే ఆ మీటర్ వినియోగ వివరాలు, కనెక్షన్ కేటగిరీ, మీటర్ సామర్థ్యం, గత బిల్లింగ్ చరిత్ర తదితర అంశాలను అధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**లిఫ్ట్ భద్రతపై తనిఖీలు జరిగాయా?**

అపార్ట్‌మెంట్‌లో లిఫ్ట్ వినియోగంలో ఉంటే దానికి సంబంధించిన అనుమతులు, నిర్వహణ, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లిఫ్ట్‌కు విద్యుత్ సరఫరా ఏ కనెక్షన్ నుంచి జరుగుతోంది? సంబంధిత భద్రతా తనిఖీలు, అనుమతులు ఉన్నాయా? అన్న అంశాలపైనా సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

**మూడు శాఖలు.. సమాధానాలు ఎక్కడ?**

ఈ వ్యవహారంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. భవన నిర్మాణ అనుమతులు, ఆమోదిత ప్లాన్, ఓసీ విషయంలో జీహెచ్ఎంసీ.. నీటి కనెక్షన్ విషయంలో వాటర్ వర్క్స్.. విద్యుత్ మీటర్, కనెక్షన్ కేటగిరీ, బిల్లింగ్ విషయంలో విద్యుత్ శాఖ తమ రికార్డుల ఆధారంగా వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.భవన నిర్మాణం నుంచి నివాసం ప్రారంభమయ్యే వరకు ఆయా శాఖల అధికారులు ఎప్పుడు తనిఖీలు నిర్వహించారు? ఏ పత్రాలను పరిశీలించారు? ఎలాంటి అనుమతులు మంజూరు చేశారు? ఏవైనా అభ్యంతరాలు లేదా ఉల్లంఘనలు గుర్తించారా? అన్న ప్రశ్నలకు అధికారిక సమాధానాలు అవసరమవుతున్నాయి.

**ఫ్లాట్ కొనుగోలుదారులకు సమాచారం ఇచ్చారా?**

జీవితకాల పొదుపుతో ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవనానికి సంబంధించిన నిర్మాణ అనుమతులు, ఓసీ పరిస్థితి, నీటి, విద్యుత్ కనెక్షన్ల వివరాలు ముందుగానే తెలియజేశారా? ఓసీ ప్రక్రియ పెండింగ్‌లో ఉంటే ఆ విషయం కొనుగోలుదారులకు వెల్లడించారా? స్వాధీనం ఇచ్చే సమయంలో అవసరమైన పత్రాలను పరిశీలించారా? అన్న అంశాలపై కూడా స్పష్టత అవసరం.భవనానికి సంబంధించిన అనుమతులు, సర్టిఫికెట్లు, కనెక్షన్ల వివరాలపై భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు వాస్తవాలను స్పష్టం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**అధికారిక రికార్డులు వెల్లడించాలి**

భవన నిర్మాణ అనుమతి, ఆమోదిత ప్లాన్, ఓసీ దరఖాస్తు మరియు ప్రస్తుత స్థితి, జారీ చేసిన నోటీసులు, నీటి కనెక్షన్ వివరాలు, విద్యుత్ మీటర్ల సంఖ్య, కనెక్షన్ కేటగిరీ, బిల్లింగ్ వివరాలు తదితర అంశాలను సంబంధిత శాఖలు రికార్డుల ఆధారంగా వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.స్పష్టత కావాల్సిన ప్రధాన అంశాలు..ఓసీ జారీ అయిందా ?నీటి కనెక్షన్ ఏ పత్రాల ఆధారంగా మంజూరైంది ?దాదాపు 20 ఫ్లాట్లకు ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి?ఒకే మీటర్‌పై నెలకు రూ.20--30 వేల బిల్లు ఎలా నమోదవుతోంది?అదే మీటర్ నుంచి లిఫ్ట్‌కు కూడా విద్యుత్ సరఫరా జరుగుతోందా?మూడు శాఖల అధికారులు ఇప్పటివరకు ఏ తనిఖీలు నిర్వహించారు?ఫ్లాట్ కొనుగోలుదారులకు అన్ని అనుమతుల వివరాలు ముందుగానే తెలియజేశారా?ఈ అంశాలపై జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, విద్యుత్ శాఖల అధికారులు అధికారిక రికార్డుల ఆధారంగా స్పష్టత ఇవ్వడంతో పాటు వాస్తవాలను ప్రజల ముందుంచాలని స్థానికులు కోరుతున్నారు.

# నిజమైన హక్కుదారులను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

## -మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 13:** నిజమైన హక్కుదారులను వెంటనే 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించాలని మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. రాయికల్ పట్టణంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి 22ఏ నిషేధిత జాబితాలో పట్టాదారు రైతుల భూములను కూడా చేర్చారని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి 22ఏ కొత్త భూధందాకు తెర లేపారన్నారు. రాష్ట్రం మొత్తంలో కోటి ఎకరాల భూమిని... జగిత్యాల నియోజకవర్గం లో 16 వేల 5ఎకరాలు పట్టా భూములను నిషేధిత భూమి కింద చేర్చారని అన్నారు. గ్రామ గ్రామాన రైతులతో రెవెన్యూ సదస్సు నిర్వహించి ప్రభుత్వ భూముల, పట్టా భూముల అని ఎంక్వయిరీ చేసి నిజంగా హక్కుదారులను పరిశీలించి వెంటనే నిషేధిత భూమి కింద నుంచి వారిని తీసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, బర్కం మల్లేష్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, నాయకులు గోపి రాజరెడ్డి, బత్తిని నాగరాజు,



మహిపాల్ రెడ్డి, ప్రశాంత్ రావు, రామపతి రావు, చాంద్ పాషా, సంతోష్ రావు, పడిగేల గంగారెడ్డి, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంస్య పతకం సాధించిన విద్యార్థులు




**జగిత్యాల-మీడియా టుడే-సెప్టెంబర్ 13:** జగిత్యాల పట్టణంలోని శ్రీనిధి ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన గంగా భార్గవ్, రిషి వర్ధన్, రిషికేశ్ లు ఈ నెల 11 నుండి 13వరకు బెల్లంపల్లిలో జరిగిన 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో జగిత్యాల జిల్లా తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ముసిపట్ల రాజేందర్ మాట్లాడుతూ జగిత్యాల జట్టు రాష్ట్రస్థాయిలో కాంస్య పతకం సాధించడం చాలా ఆనందంగా ఉందని....అందులో మా పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉండటం గర్వకారణం అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ మేఘమాల, రాజశేఖర్, సురేందర్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



సికింద్రాబాద్ మీడియా, మాజీ మంత్రి తీగుల్ల పద్మారావు గౌడ్ ,కుమారుడు తీగుల్ల కిషోర్ కుమార్ గౌడ్ గారితో మన చీ24 న్యూస్ రిపోర్టర్ మనీషా.....మీడియాటుడే చీ24 న్యూస్ ఛానల్ కి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన తీగుల్ల కిషోర్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే మన ఛానల్ రిపోటర్స్ కూడా కిషోర్ కుమార్ గౌడ్ కి మట్టి వినాయకుని ఇచ్చి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు

# భజన సామాగ్రి అందజేత



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 13:** రాయికల్ పట్టణంలోని నాగారం ఆంజనేయ స్వామి దేవాలయానికి ఆదివారం ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ సొంత నిధులతో భజన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. భజన కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావన, భక్తి, ఐక్యత మరింత పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్ శర్మ, శ్రీ వీరాంజనేయ భజన మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్, ఆర్గనైజర్ అందె శంకర్, శ్రీరాముల లక్ష్మీనారాయణ, జోగ గంగారాజం, సదుల అశోక్, కల్లెడ ధర్మపురి, సామల్ల సతీష్, తన్నీరు వంశీ, వద్లకొండ గంగాధర్, ఎలిగేటి రమేష్, సుతారి కిషన్, రాజేందర్, కాకర లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 13:** రాజ్యాధికారం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ అన్నారు. రాయికల్ పట్టణంలో ఆదివారం యాదవ సంఘ వద్ద ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సి ఎస్టీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించినట్లుగానే యాదవులకు, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. రాజ్యాధికారం ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. దేశం ధర్మం బాగాలేనప్పుడు ఏ కులం ఎవరికి కాపాడలేవని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, కాశవేని రాజేష్, గన్నవేణి మహేష్, కాశవేని హర్షిత్, జక్కుల రాజేష్, ఎల్లంల తిరుపతి, ఆసరి బన్ని, దానవేణి మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 13:** రాయికల్ పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో ఆదివారం మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాకేష్ నాయక్, తోపారపు ప్రశాంతి సురేష్, కునారపు మానస భూమేష్, తురగ శ్రీధర్ రెడ్డి, మహేష్ గౌడ్, వెంకటి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**రామాజీపేటలో...**

మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఐలేని కృష్ణారెడ్డి మట్టి గణపతులను వితరణ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను ఉపయోగించడం వల్ల చెరువులు, కుంటలు కలుషితమవుతున్నాయని... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని ఉద్దేశ్యంతో మట్టి గణపతులను పంపిణీ చేసినట్లు కృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వాసరి రవి, ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, వార్డు సభ్యులు విష్ణు, తిరుపతి రెడ్డి, నాయకులు బీమారెడ్డి, ఐలేని రాజు, ఏనుగంటి రాజు, సుకిత్, మల్లారెడ్డి, రాజేందర్, మహేందర్, మేదాంశ్ రెడ్డి, హిమాన్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

